ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం
fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

18-7-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 169 పేజీలు: 10+4 వెల: 6.50


యేడాదికి రెండుసార్లు సిబిఎస్‌ఇ పరీక్షలు
5లో

పూరీలో నేడు తెరచుకోనున్న రహస్యగది

## మహిళలకు త్వరలోనే 'ఉచిత బస్సు'

### -మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**విజయవాడ,జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు.ప్రభుత్వ సూపర్ సిక్స్‌లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తుందన్నారు.మంత్రి మీడియాతో మాట్లాడుతూ 'ఉచిత బస్సు ప్రయాణంపై ప్రభుత్వం ఏర్పాటుచేసిన అధ్యయన కమిటీ కొన్ని సిఫార్సులు చేసింది. వాటి ఆధారంగా త్వరలోనే ఉచిత ప్రయాణాన్ని అందుబాటులోకి తెస్తాం.

తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కంటే మెరుగైన విధానంతో ఉచిత బస్సు ప్రయాణాన్ని అమల్లోకి తెస్తాం' అని స్పష్టం చేశారు. ఈ పథకాన్ని అమలు చేసే అంశానికి సంబంధించిన విధి,విధానాలను,తేదిని త్వరలోనే వెల్లడిస్తామన్నారు. విపక్షాలు ఉచిత బస్సు విషయంలో చేస్తున్న విమర్శలన్ని ఓర్వలేక చేస్తున్నవని వ్యాఖ్యానించారు. అన్న క్యాంటీన్లు వచ్చే నెలలో ప్రారంభిస్తామన్నారు.ఇందుకు సంబంధించి ఇప్పటికే అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. దగ్గరదగ్గర 250 క్యాంటీన్లు ప్రారంభించాలన్నది లక్ష్యమన్నారు.

పేదవాడి కడుపు నింపే అన్నక్యాంటీన్లల్లో 100ను ఆగస్టు 15న ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజలకు సంబంధించిన అన్ని అంశాలను ప్రభుత్వం అధ్యయనం చేసి పరిష్కరిస్తాం దన్నారు. అధికారంలోకి వస్తునే సామాజిక పెన్షన్లను రూ.4000లకు పెంచడంతో పాటుగా, ఏప్రిల్ నుంచి అమలు చేసామన్నారు.బకాయిలతో కలిపి ఈ నెల 1వ తేదిన రూ.7000లు పెన్షన్‌దారులకు చెల్లించామన్నారు.

# కేంద్రం సాయంతో ముమ్మందుకు

- ఢిల్లీలోని కొత్త నివాసంలో ఎంపీలు, కేంద్ర మంత్రులతో సిఎం చంద్రబాబు భేటీ
- విడుదల చేసిన 4 శ్వేతపత్రాల గురించి అమిత్‌షాతో మాట్లాడినట్లు చెప్పిన సిఎం
- కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు పెంచాలని అడిగా..
- కొత్త జాతీయ రహదారులు, రైలు మార్గాలు మంజూరు చేయాలని కోరా: ముఖ్యమంత్రి



బుధవారం ఢిల్లీలోని కొత్త నివాసంలో కేంద్రమంత్రులు, అధికారులతో సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం సహకారంతో రాష్ట్రప్రభుత్వాన్ని ప్రగతిపథంలో నడిపిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఢిల్లీలోని 1- జన్‌పథ్‌లోని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అధికార నివాసంలో బుధవారం చంద్రబాబు పూజలు చేసారు. ఇప్పటి వరకు ఢిల్లీ వచ్చినప్పుడు 50-అశోకారోడ్డులో బస చేసిన ఆయన ఇకపై 1-జనపథ్‌లోకి మారింది. అనంతరం ఆయన ఢిల్లీ నుంచి బయలుదేరి రాష్ట్రానికి చేరుకున్నారు.నిన్న సాయంత్రం ఢిల్లీ చేరుకున్న సిఎం చంద్రబాబు రాత్రే కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలుసుకున్నారు. ఈ ఉదయం ఆయన తన కొత్త కార్యాలయంలో ప్రవేశించిన తరువాత టిడిపి పార్లమెంటు సభ్యులు,కేంద్రమంత్రులతో కొద్దిసేపు పలు అంశాలపై మాట్లాడారు. మనపై నమ్మకం పెట్టుకున్న రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను తీరుస్తామన్నారు.వారితో కేంద్రమంత్రి అమిత్‌షాతో చర్చించిన అంశాలను వివరించారు.ఈ నెలాఖరులో కేంద్ర ఆర్థిక బడ్జెట్ పార్లమెంటులో ప్రవేశపెట్టనుండగా తాను మన రాష్ట్రానికి అవసరమైన నిధుల గురించి అమిత్‌షాకు వివరించినట్లు తెలిపారు.'గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ దెబ్బతిన్న వైనంపై సవివరంగా తెలిపానన్నారు.

రాష్ట్రంలో తలెత్తిన విధ్వంసక పరిస్థితుల గురించి తెలియజేయడానికి హోం మంత్రి అమిత్‌షాను కలిశాను. ఇప్పటి వరకు విడుదల చేసిన నాలుగు శ్వేతపత్రాల్లోని అంశాల గురించి చర్చించాం. 2019-24 మధ్య కాలంలో విపరీతంగా పెరిగిపోయిన అప్పుల భారం, దానివల్ల రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులు చేయి దాటిపోయిన విషయాన్ని వివరించా. గత ప్రభుత్వ చేతగానితనం, దుష్పరిపాలన, విపరీతమైన అవినీతి కారణంగా రాష్ట్రానికి సరిదిద్దలేనంత నష్టం జరిగింది. ఎన్డీయే కూటమికి రాష్ట్ర ప్రజలు కట్టబెట్టిన విజయాన్ని గౌరవిస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందిస్తాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను తిరిగి పట్టాలెక్కిస్తాం. కలిసి కట్టుగా రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను >>2

# ఇది ప్రజల పాలన



బుధవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి సవిత

### పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా దర్బార్‌లో పాల్గొన్న మంత్రి సవిత

### అర్జీలు పరిశీలించి తక్షణమే అధికారులకు ఆదేశాలు

### ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం: మంత్రి

**అమరావతి, జులై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబునాయుడు ఆదేశానుసారం పార్టీ కేంద్ర కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మంత్రులు అందుబాటులో ఉంటున్నారు. అందులో భాగంగా బుధవారం బిసి సంక్షేమం, జౌళి, వస్త్ర పరిశ్రమల శాఖ మంత్రి సంజీవరెడ్డి సవిత ప్రజాదర్బార్‌ను ఇక్కడి పార్టీ కేంద్ర కార్యాలయంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున అర్జీదారులు పోటెత్తి తమ సమస్యలను మంత్రి సవిత వద్ద విన్నవించారు. వారినుంచి మంత్రి స్వయంగా అర్జీలను స్వీకరించి, వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్‌చేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మంత్రి సవిత మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం బాగుండాలన్నదే సిఎం చంద్రబాబు ఆకాంక్ష అని అన్నారు. 'కూటమి' ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సంపద సృష్టించి రాష్ట్రాన్ని ఒక గాడిలో పెట్టగలరని ప్రజలు నమ్మి అఖండ విజయాన్ని అందించారని అన్నారు. ఇది ప్రజల పాలన అని, మా నాయకుడు మాకు సూచించింది ఒక్కటే .. కక్ష సాధింపువద్దు, ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, ఒక్కొక్కటిగా వాటిని పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలన్నారని చెప్పారని తెలిపారు. అందులో భాగంగా నేడు పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజాదర్బార్‌ను నిర్వహించామని మంత్రి తెలిపారు. వచ్చిన ఫిర్యాదుల్లో అధికంగా వైఎస్సార్సీ నేతల భూకబ్జాలు, గంజాయి, అమ్మాయిల మిస్సింగ్‌తోపాటు అనేకం ఉన్నాయని తెలిపారు. తన పరిధిలో ఉన్నవి తాను వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్‌చేసి పరిష్కరించానని తెలిపారు. లీగల్ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని మంత్రి వెల్లడించారు. రాజు బాగుంటే రాజ్యం బాగుంటుందని, రాజే బాగాలేకుంటే రాజ్యం ఎలా బాగుంటుందని అన్నారు.

గత ఐదేళ్ల జగన్‌రెడ్డి ఏం చేశారో, ఆయన 150 మంది ఎమ్మెల్యేలు అదే చేశారని అన్నారు. నేడు రాజుబాగున్నాడు.. ఆయన దశ,దిశ మాకు నిర్దేశిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం మేం ముందుకెళ్తున్నామని, 'కూటమి' నేతలు చెప్పిన విధంగానే, ఎన్నికల్లో >>2



## మూడు చోట్ల కొత్త ఎయిర్‌పోర్టులు

### - రాష్ట్ర బిజెపి చీఫ్ పురందేశ్వరి

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోను,రాష్ట్రంలో ఎన్డీఏ అధికారంలో ఉండటంతో ఏపిలో అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, లోక్‌సభ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఈ మేరకు ఆమె ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. చిత్తూరు జిల్లా కుప్పం, శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా దగదర్తి, శ్రీకాకుళం జిల్లా మూలపేటలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేయగలుగుతున్నామన్నారు. అభివృద్ధి, కనెక్టివిటీ పెంపుతో పాటు ఆర్థిక పురోగతికికూడా ప్రోత్సాహం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో భోగాపురం విమానాశ్రయ పనుల్లో వేగం పెరిగింది. ఎన్నికల ప్రణాళికలో కూటమి పొందుపరిచిన ప్రతి >>2

## జాగ్రత్త.. లాగౌట్ చేయండి

# నేను చేస్తున్నా..

### సైబర్ భద్రతకు ఇది ముఖ్యమని సూచించిన ప్రధాని మోడీ

### డీప్‌ఫేక్, ఎఐల విషయంలో మరిన్ని జాగ్రత్తలు అవసరమన్న పిఎం



**న్యూఢిల్లీ, జులై 17:** దేశవ్యాప్తంగా రోజురోజుకి సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. ఈ తరహా నేరాలపై ఎంత అవగాహన కల్పించాలని ప్రయత్నించినా.. మారుమూల గ్రామాల్లో చాలా మంది ఇప్పటికీ మోసపోతున్నారు. ఒటిపి చెప్పడం, లింకులు క్లిక్ చేస్తూ లక్షలు పోగొట్టుకున్న ఎంతోమంది బాధితులు ఉన్నారు. ఈ నేపథ్యంలో దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ కీలక సూచనలు చేశారు. ఎలక్ట్రానిక్ పరికరాలపై పని పూర్తయిన వెంటనే సిస్టమ్స్ లాగౌట్ చేయాలని చెప్పారు. రోజూ పని పూర్తయిన వెంటనే మీ సిస్టమ్స్ లాగౌట్ చేస్తారా, నేను చేస్తాను. సైబర్ భద్రత విషయంలో ఇది చాలా ముఖ్యం. రోజు చివర్లో అన్ని సిస్టమ్స్‌లాగౌట్ అయ్యాయా, లేదా అని చూసుకొని పనిని ప్రతి ఆఫీసులో ఒక వ్యక్తికి బాధ్యత అప్పగించాలి. ఇంటికి వెళ్లేటప్పుడు నా ఎలక్ట్రానిక్ పరికరాలను నేను లాగౌట్ చేస్తాను. వాటిని తెరిచి ఉంచితే సైబర్ దాడుల ప్రమాదం పెరిగిపోతుంది' అని మోడీ హెచ్చరించారు. సీనియర్ బ్యూరోక్రాట్లతో జరిగిన సమావేశంలో ప్రధాని ఈ హెచ్చరికలు చేశారు. ఈ మార్చిలో ప్రధాని మోడీతో మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ 'చాయ్ పే చర్చ'లో పాల్గొన్న సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా తాను బిల్‌గేట్స్‌తో >>2




నిండుకుండలా తుంగభద్ర జలాశయం

## తుంగభద్రకు పోటెత్తిన వరద

2లో

# భారీ ఎన్‌కౌంటర్

## గడ్జిరోలిలో 12 మంది మావోయిస్టులు మృతి



చికిత్సకోసం ఎస్సై, జవాన్‌ను తరలిస్తున్న దృశ్యం

### ఆటోమేటిక్ ఆయుధాలు స్వాధీనం

### ఎస్సై మరో ఇద్దరు జవాన్లకు గాయాలు

### ఘురవండి పోలీసు స్టేషన్ పరిధిలో ఘటన

**చర్ల, ప్రభాతవార్త :** మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని గడ్చిరోలి జిల్లా ఘురవండి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. 12-15మంది నక్సల్స్ క్యాంపింగ్‌లో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న బలగాలు ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దు సమీపంలో డై ఎస్పీ ఆప్స్ నేతృత్వంలో 7 సీ60 పార్టీలలు శోధన ఆపరేషన్ చేపట్టారు. మధ్యాహ్నం ప్రారంభమైన కాల్పులు, >>2

## జాతీయ ఆరోగ్య మిషన్ కింద రాష్ట్రానికి

# వెయ్యికోట్లు ఇవ్వండి

- కేంద్రాన్ని కోరిన రాష్ట్ర ఆరోగ్య మంత్రి సత్యకుమార్
- ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులతో భేటీ



**విజయవాడ,జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ ఆరోగ్యమిషన్(ఎన్‌హెచ్‌ఎం) కింద రాష్ట్రానికి ప్రత్యేకంగా రూ.1000కోట్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు ఏపీ వైద్యారోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.ఢిల్లీలో బుధవారం పలువురు కేంద్రమంత్రులను కలిసారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్య మందిర్ భవనాల నిర్మాణానికి నిధులు అందించాలని కోరినట్లు వివరించారు.

రాష్ట్రంలో వైద్యారోగ్య వ్యవస్థను క్షేత్రస్థాయి నుంచి పటిష్టంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు.నూతన వైద్యకళాశాలల ఏర్పాటు, ఆస్పత్రుల ఆధునీకరణ, ఎయిమ్స్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలు ఇతరంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించినట్లు తెలిపారు.రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ అంశాలపై కువా చర్చించామన్నారు.40రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై కేంద్రమంత్రులు తనను అడిగి తెలుసుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థికభారంఉన్నప్పటికి సామాజిక ఫించన్ల పెంపు, ఉచిత ఇసుక విధానం, అన్న క్యాంటీన్లు,స్కిల్ సెన్సస్ తదితరంశాలపై వివరించామన్నారు. అన్న క్యాంటీన్లు,స్కిల్ సెన్సస్ తదితరంశాలపై వివరించామన్నారు.గత ప్రభుత్వంలో నాడు,నేడు ,ఆరోగ్యశ్రీలో జరిగినఅక్రమాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైద్యకళాశాలలు ఏర్పాటులో అప్పటి ప్రభుత్వం నిబంధనలు పాటించలేదని ఆరోపించారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులన్ని >>2



గేట్-2 తెరిపించిన చిత్రం

## ఇది ప్రజల అసెంబ్లీ

# గేట్లు వేయకండి..

### -స్పీకర్ అయ్యన్నపాత్రుడు

### అసెంబ్లీ గేట్-2 పునరుద్ధరణ

**అమరావతి, జులై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి రైతులు తమకు జరిగిన అన్యాయానికి ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు, ఆందోళనలు చేస్తున్న సమయంలో అప్పటి సిఎం వైఎస్సార్సీ సిఎం జగన్‌రెడ్డి గేట్-2ను మూసివేయించి గోడను కట్టించారు. కాగా, ఇపుడు అసెంబ్లీ నూతన స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆ గేటును బుధవారం తిరిగి తెలిపించారు.

ప్రజలు తమ సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పించటం ప్రభుత్వ కనీస బాధ్యత అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్య నిలయమైన శాసన సభ గేట్లు తెరిచే ఉంచాలన్నారు. రాష్ట్రంలో ఇపుడున్నది ప్రజాస్వామ్య ప్రభుత్వమని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వం అని అన్నారు. ఇది ప్రజా అసెంబ్లీఅని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.



ప్రమాదంజరిగినప్రాంతంలో ఎగిసిపడుతున్న మంటలు

## కెమికల్ పరిశ్రమలో ప్రమాదం: ఒకరి మృతి

### మృతుని కుటుంబానికి రూ. 35 లక్షలు ఎక్స్‌గ్రేషియా

**ఎలమంచిలి, జులై 17, ప్రభాతవార్త:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి ఎస్ ఈ జెడ్ లోని ఓ కెమికల్ పరిశ్రమలో బుధవారం జరిగిన ప్రమాదంలో ఒక కార్మికుడు మృతిచెందాడు. పరిశ్రమలో ఉదయం 8.30గంటల సమయంలో జరిగిన ఈ ప్రమాదంలో ఒడిశా రాష్ట్రానికి చెందిన కార్మికుడు మాత్రమే మృతి చెందడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లుఅయింది. సెజ్‌లోని వసంత కెమి >>2



బుధవారం న్యూఢిల్లీలోని అధికారిక నివాసంలో సిఎం చంద్రబాబును ఆశీర్వదిస్తున్న పండితులు

## ఢిల్లీలోని సిఎం అధికారిక నివాసంలో
# చంద్రబాబు పూజలు

**అమరావతి, జులై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** న్యూఢిల్లీలోని 1 జనపథ్‌లో రాష్ట్ర సిఎం చంద్రబాబునాయుడు అధికారిక నివాసంలో బుధవారం పూజలు చేశారు.
ఈసందర్భంగా అర్చకులు వేద మంత్రోచ్చారణలతో సిఎంను ఆశీర్వదించారు. అనంతరం నివాసంలోని తన ఛాంబర్‌లో సిఎం చంద్రబాబు ఆశీనులయ్యారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, పలువురుపార్టీ నేతలు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చంద్రబాబుకు శుబాకాంక్షలు తెలిపారు.

# సాయంతో ముమ్మందుకు

>> నెరవేరుస్తాం' అని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర విభజన, గత ఐదేళ్ల వైఎస్సార్సీ పాలన కారణంగా పూర్తిగా దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్‌ను గట్టెక్కించేందుకు ఈ నెల 23న పార్లమెంటులో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో ప్రత్యేక సాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను కోరారు. ఈ అంశంపై చర్చించడానికి మంగళవారం రాత్రి ఢిల్లీ చేరుకున్న ఆయన రాత్రి 9 గంటలకు కృష్ణమీనన్‌మార్గ్‌లోని హోం మంత్రి నివాసంలో అమిత్‌షాతో సమావేశమయ్యారు. ఈ భేటీలో చంద్రబాబుతోపాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టిడిపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. సుమారు గంటకుపైగా సాగిన సమావేశంలో చంద్రబాబు ప్రస్తుత ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కడానికి రాష్ట్రానికి కేంద్రం ప్రత్యేక సాయం చేయాలని కోరారు. విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను వేగంగా పరిష్కరించడంతోపాటు, అమరావతి, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం ప్రత్యేక శ్రద్ధ చూపి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ధ్వంసమైన రహదారులను బాగు చేసేందుకు చేయూతనివ్వాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అనుసంధానించేందుకు కొత్త జాతీయ రహదారులు, రైలు మార్గాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు వెంటనే పూర్తి చేయాలని, పారిశ్రామిక కారిడార్ల వేగవంతంగా ఏర్పటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు.
దక్షిణాదిలో తలసరి ఆదాయం అత్యల్పంగా ఉన్నది ఆంధ్రప్రదేశ్‌లోనేనన్న విషయాన్ని గమనంలోకి తీసుకొని రాష్ట్రంలో ఉద్యోగ ,ఉపాధి కల్పనకు అనువైన పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు అందించాలని విన్నవించారు. ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రజలు ఎన్డీయే కూటమికి ఘన విజయం చేకూర్చినందున వారి ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్‌లో కేటాయింపులు జరపాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర లక్ష్యాలను సాధించుకోవాలన్నారు.ఢిల్లీ పర్యటన ముగించుకుని విజయవాడ(గన్నవరం) విమానాశ్రయానికి అక్కడ నుంచి ఉండవల్లిలోని తన నివాస గృహానికి చేరుకున్నారు.



బుధవారం తిరుమలకు చేరుకున్న కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీకి స్వాగతం పలుకుతున్న దృశ్యం

# తిరుమలలో కేంద్రమంత్రి గడ్కరీ

**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవారి ఆశీస్సులకోసం కేంద్రరోడ్లు,హైవేస్ శాఖమంత్రి నితిన్‌గడ్కరీ బుధవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. పద్మావతి విశ్రాంతి భవనాల సముదాయంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, జెఇఒ వీరబ్రహ్మం, వసతికల్పన ఓఎస్‌డి సత్రానాయక్ పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు. రాత్రికి బసచేసి గురువారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు.

# వెయ్యికోట్లు ఇవ్వండి

>> సరిచేస్తామన్నారు.వైద్యంలో రాష్ట్రాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతాం,క్యాన్సర్ ముందస్తుగా గుర్తించి చికిత్స, నివారణకు చర్యలు తీసుకుంటాం, వైద్యారోగ్య శాఖ సిబ్బంది సంక్షేమ,ఆసుపత్రుల్లోల సౌకర్యాల కల్పనకు కృషి చేస్తాం ఎయిమ్స్ తరహాలో ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యానికి చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేసారు.ప్రతి ఒక్కరికి వైద్యం అందించాలన్నదే తమ లక్ష్యమన్నారు.గత ప్రభుత్వం వైద్యంపై ఆర్భాటం ఆరాటం తప్ప పేదలకు చేసిందేమీ లేదన్నారు. వైద్యం కోసం కేంద్రం నుంచి వచ్చిన రూ.వేల కోట్ల నిధులను గత ప్రభుత్వం దారి మళ్ళించిందన్నారు. వైద్యరంగానికి రాష్ట్రం తన వంతు వాటా ఇవ్వకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఆస్పత్రులకు రూ.1500 కోట్లు నిధులు ఇవ్వకుండా బకాయి పెట్టారన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్యశాఖకే అనారోగ్యం తెచ్చిందన్నారు.రాష్ట్రంలో సగటున ఏడాదికి 40వేల మంది చనిపోతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రూ.600కోట్లు వ్యయం చేస్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయన్నారు.రాష్ట్రంలో 5.30కోట్ల మందికి క్యాన్సర్ స్క్రినింగ్ టెస్టులు చేయిస్తామన్నారు.విలేజీ క్లినిక్‌లు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు,సామాజిక ఆరోగ్యకేంద్రాలకు మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

## ఎపికి ఉత్తరప్రదేశ్ ఐఎఎస్ క్యాడరు
# రాజమౌళి డిప్యుటేషన్‌కు కేంద్రం ఆమోదం

**విజయవాడ,జూలై 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తరప్రదేశ్ క్యాడర్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి ఏవీ రాజమౌళిని ఇంటర్ క్యాడర్ డిప్యుటేషన్‌పై ఆంధ్రప్రదేశ్‌కు పంపించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. తొలుత మూడేళ్లపాటు ఆయన ఏపీలో డిప్యుటేషన్‌పై కొనసాగేందుకు అనుమతిచ్చింది. ఈ మేరకు కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ (డిఓపీటీ) డైరెక్టర్ సాక్షి మిత్తల్ ఈ నెల 6న జారీచేసిన ఉత్తర్వులు మంగళవారం వెలుగుచూశాయి.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజమౌళిని ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ)లోకి తీసుకోనుంది. ఆయన ఏపీలో రిపోర్టు చేయగానే ఉత్తర్వులు వెలవడనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాజమౌళి 2003 బ్యాచ్ ఉత్తర్‌ప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి. టిడిపి ప్రభుత్వంలో 2015-19 మధ్య ముఖ్యమంత్రి కార్యదర్శిగా సీఎంఓలో పనిచేశారు. ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్ హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# నేను చేస్తున్నా..

>> సైబర్ భద్రత గురించి చర్చించినట్లు చెప్పారు. మరో వైపు డీప్ ఫేక్‌ల దుర్వినియోగంపై ప్రదాని మోడీ ఆందోళన వ్యక్తం చేశారు. దాని ప్రతికూల ప్రభావాలను తగ్గించడానికి చర్యలను ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు.ఎవరూ తప్పుదోవ పట్టకుండా ఉండటానికి మనం ఎఐ కంటెంట్‌ను వాటర్ మార్కింగ్ చేస్తూ ఉపయోగించాలని ప్రధాని మోడీ వెల్లడించారు. మోడీ,బిల్ గేట్స్ భారతదేశ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ,టీకా, సాంకేతిక, మహిళాశక్తి, వాతావరణ మార్పుల గురించి మాట్లాడారు. 2023 జి20 సమ్మిట్ సందర్భంగ ఎఐ ఎలా ఉపయోగించారో ప్రధాని మోడీ చెప్పారు. కాశీ తమిళ సంగమం కార్యక్రమంలో ఎఐ తన హిందీ ప్రసంగాన్ని తమిళంలో ఎలా అనువదించిదనే విషయాలను ప్రధాని ప్రస్తావించారు.

# ఎన్‌కౌంటర్

>> సాయంత్రం 6 గంటలకు పైగా అడపాదడపా కొనసాగాయి. ఈ ప్రాంతంలో సోదాల్లో ఇప్పటి వరకు 12 మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. 3 ఏకే47, 2 ఐఎన్ఎస్ఏఎస్, 1 కార్బైన్, 1 ఎస్ఎల్ఆర్ సహా 7 ఆటోమెటిక్ ఆయుధాలు ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్నారు. చనిపోయిన మావోయిస్టుల్లో తిప్పగడ్డ దళం ఇంచార్జి డివిసిఎం లక్ష్మణ్ అత్రం అలియాస్ విశాల్ అత్రం ఒకరిగా గుర్తించారు. ఈ ఎదురుకాల్పుల్లో సీ -60 పార్టీకు చెందిన ఒక ఎస్సై, మరో ఇద్దరు జవాన్‌లకు గాయాలయ్యాయి.

# తెరచుకున్న ఆల్మట్టి గేట్లు
## సమ్మక్క బ్యారేజిలో పెరుగుతున్న గోదావరి నీటిమట్టం



**హైదరాబాద్, జూలై 17,ప్రభాతవార్త:** లాల్ బహదూర్ శాస్త్రీ ఆలమట్టి డ్యామ్ గేట్లు బుధవారం సాయంత్రం ఎత్తి 65వేల క్యూసెక్కుల నీటిని దిగువకు కృష్ణానదిలో వదులుతున్నారు. ఆలమట్టి జలాశయంలోకి గత పది గంటలల్లో సగటున 81,333క్యూసెక్‌ల నీరు వచ్చి చేరింది. ప్రస్తుతం ఆలమట్టిలో1,04,050 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నది. ఆలమట్టి నీటిమట్టం 100 టిఎంసిలకు చేరుకొంది. పశ్చిమకనుమల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో వరధ ఉధృతి బుధవారం మధ్యాహ్నం వరకు పెరిగింది. డ్యామ్ బ్యాక్‌వాటర్‌కారణంగా మహారాష్ట్రాలో ముంపు సమస్య తలేత్తే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమైనారు. ఆలమట్టిలో గరిష్టంగా 129.72 టిఎంసిల నీరు నిల్వచేసే అవకాశం ఉంది. నారాయణపూర్ రిజర్వాయర్‌కు జలకళ వచ్చింది ప్రస్తుతం అందులో 30.48టిఎంసిల నీరు ఉంది. గరిష్టంగా 33.313టిఎంసిల నీరు అందులో నిల్వచేసే సామర్థ్యం ఉంది. ప్రస్తుతం నారాయణ పూర్ జలాశయంకు 55వేల కూసెక్కుల నీరు వచ్చి చేరుతోన్నది. దిగువకు 20,040 క్యూసెక్కులు వదులు తున్నారు. పశ్చిమ కనుమల్లో వర్షాలు తగ్గడంతో నీటి ప్రవాహం కూడా తగ్గుముఖం పట్టే దారిలో ఉంది. గత ఏడాది కంటే 10రోజుల మందే ఆలమట్టి డ్యామ్ గేట్లు ఎత్తడం జరిగింది. గత ఏడాది జూలై 27న ఆలమట్టి గేట్లు ఎత్తారు. తుంగభద్రలో 24గంటలో సగటున 49522 క్యూసెక్కుల వరద వచ్చిచేరుతున్నది. ఇక్కడ గరిష్టంగా 105టిఎంసిలు నిలుపుకొనే సామర్థ్యం కలిగిన రిజర్వాయర్‌లో 39.72 టిఎంసిలనీరు వచ్చి చేరింది. గోదావరి నదిలో ప్రాణహితకు ఎగువన నీటి వరద అతి తక్కువగా ఉంది. ప్రాణహిత గోదావరిలో విలీనమైన తరువాత కాళేశ్వరం నుంచి నీటి ప్రవాహం పెరుగుతున్నది. ములుగుజిల్లా కన్నాయి గూడెం మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క బారేజ్ వద్ద గోదావరి నీటి మట్టం క్రమంగా పెరుగుతోన్నది, బుధవారం ఎగువనుంచి 86,630 క్యూసెక్కులవరద వస్తుండటంతో నీటి మట్టం 74.50మీటర్లకు పెరిగింది.

# ఎయిర్‌పోర్టులు

హమీని అమలు చేస్తోందన్నారు.ఎక్కడా అవినీతికి తావులేకుండా కేంద్రంలోను,రాష్ట్రంలోను ఎన్డీఏ ప్రభుత్వ పాలన ప్రజాసంక్షేమ దిశలో సాగుతుందన్నారు.ప్రధాని మాత్రమే దేశాన్ని ప్రపంచంలో అగ్రదేశంగా నిలపగలరన్నారు.భారత్ ఇప్పటికే అగ్రరాజ్యాలు సరసన భారత్ నిలిచిందన్నారు.

# తుంగభద్రకు పోటెత్తిన వరద

**రాయదుర్గం, జులై 17 ప్రభాతవార్త:** ఆంధ్ర, కర్ణటక రాష్ట్రాలకు వరప్రదాయిని అయిన కర్ణాటక రాష్ట్రంలోని హోస్‌పేట వద్ద ఉన్న తుంగభద్ర జలాధయానికి వరద నీరు పోటెత్తుతోంది. కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు తుంగభద్ర జలాశయానికి వరదనీరు అధిక సంఖ్యలో చేరుతోంది. బుధవారం డ్యాంలోకి 63,320క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉండగా, అవుట్‌ఫ్లో 212క్యూసెక్కులు నమోదైంది. తుంగభద్ర డ్యాం గరిష్ట నీటి నిలువ 105.788 సామర్థ్యానికి గానూ ప్రస్తుతం 39.718టిఎంసీలు నీరు నిలువ ఉందని డ్యాం సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు. దీంతో నియోజకవర్గంలోని డి.హీరేహాళ్, బొమ్మనహాళ్, కణేకల్లు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఇది ప్రజల పాలన

>> ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ వెళ్తున్నామని అన్నారు. దానికి నిదర్శనం చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే పెట్టిన ఐదు సంతకాలు, పెంచిఇచ్చిన పెన్షన్, ఉచిత ఇసుక,ధాన్యం బకాయిల చెల్లిం పులు ఈ మాదిరిగానే అన్నా క్యాంటీన్లను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. అభివృద్ధే ధ్యేయంగా పనిచేయబోతున్నామని అన్నారు.
అనంతపురం జిల్లా నుంచి కూడా భూ సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయని, వాటి పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి తెలిపారు. ఈ ఐదు సంవత్సరాల్లో ల్యాండ్, వైన్, శ్యాండ్, గంజాయితో వారు దోచుకోవటం, దాచుకోవటం తప్ప ఈ రాష్ట్రానికి వైఎస్సార్సీ నేతలు చేసిన మేలు ఒక్కటీ లేదన్నారు. ఎక్కడా చూసినా భూదందాలు, గంజాయి కన్పిస్తుందన్నారు. వచ్చిన ఫిర్యాదులు అన్నీ అవేనని తెలిపారు. రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన వైఎస్సార్సీ నేతలు మాట్లాడటానికి కూడా అనర్హులు అని వ్యాఖ్యానించారు. వారి గురించి మేం మాట్లా డాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు ఎన్డీయే కూటమిని నమ్మి సంపూర్ణమైన మెజార్టీ ఇచ్చారన్నారు. ప్రజలు ఏం ఆశిస్తున్నారో మాకు అర్థమైందని తెలిపారు. ప్రజల ఆశలను నిలబెడతామన్న నమ్మకం మాకుందని మంత్రిసవిత అన్నారు.

# కెమికల్ పరిశ్రమలో ప్రమాదం

>> కల్ ్ల పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదంపై ఆరా తీశారు. వసంత కెమికల్ ప్రొడక్షన్ బ్లాక్ సిక్స్‌లో కెమికల్స్‌లో రియాక్టర్‌కు చెందిన సేఫ్టీ రిలీఫ్ వాల్ వైఫల్యం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే పెద్ద ఎత్తున పరిశ్రమ నుంచి మంటలు వ్యాపించడంతో సమీపంలోని కార్మికులు పరుగులు తీశారు. ప్రమాదంలో గాయపడిన కార్మికుడిని హుటాహుటిన అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో ఒడిశాకు చెందిన 43ఏళ్ల ప్రదీప్ గౌడ్ తీవ్ర గాయాలపాలై అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన పరిశ్రమ ఘటన స్థలాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సందర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాద సంఘటనపై పూర్తి వివరాలు తెలియజేయాలని ఆదేశించారు. భద్రతకు ప్రాధాన్యమిచ్చి విధివిధానాలు పాటించాలని యాజమాన్యాన్ని హెచ్చరించారు పరిశ్రమలో భద్రభద్రతా చర్యలు పక్కాగా చేపటా ్టలన్నారు. మృతుని కుటుంబానికి 35 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఘటనా స్థలాన్ని టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు సందర్శించి పరిశీలించారు. పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై తమ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించడంతో ఘటనా స్థలాన్ని సందర్శించి బాధితులను ఓదార్చడం జరిగిందన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.
ప్రమాదం జరిగిన పరిశ్రమ ఆస్థలాన్ని డీఎస్పీ సత్యనారాయణ ఆర్డీవో చిన్నికృష్ణ రెవెన్యూపోలీసు అధికారుల బృందం పరిశీలన చేశారు. ప్రమాదానికి గలకారణాలపై పర్యవేక్షణచేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన బాధితుని మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో భద్రపరచడం జరిగిందని బంధువులకు సమాచారం ఇవ్వడం జరిగిందని అనంతరం పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప ్పగించడం జరుగుతుందని స్ధానిక పోలీసు అధికారులు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 18-07-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
ద్వాదశి రా. 8.45
జ్యేష్ఠ రా. 3.25
వర్జ్యం ఉ. 8.51-10.28
దు.ఉ. 10.11-11.03
2) మ. 3.24-4.16
రాహుకాలం - మ. 1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** నూతన పరిచయాలు పెరుగును. సంతానానికి కార్యజయం జరుగుతుంది.

**వృషభం :** మిత్రులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు పొందుతారు.

**మిథునం:** ఇంటా బయటా అనుకూలంగా వుండును. కొత్తకార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం :** పనులలో జాప్యం జరిగిన చివరికి పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి కొంత మెరుగుపడుతుంది.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**కన్య :** పనులు నెమ్మదిగా సాగుతాయి. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**తుల :** కుటుంబ సభ్యులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. పనులు నిదానంగా సాగుతాయి.

**వృశ్చికం:** నూతన మిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. కాంట్రాక్టులు పొందుతారు.

**ధనుస్సు:** ముఖ్యమైన వ్యవహారాలలో అవరోధాలు ఏర్పడిన అధిగమించి ముందుకు సాగుతారు.

**మకరం:** మిత్రుల నుండి శుభవార్తలు అందుకొంటారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభం:** పనులు చకచక సాగుతాయి. ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడతారు.

**మీనం :** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు నిర్ణయాలు వద్దు. ఆరోగ్యం వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 17/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 199261
2nd Prize Rs.7000/- 18684
3rd Prize Rs.3500/-
07844 15548 23410 27874 44246
69273 70635 85868 93291 96955
4th Prize Rs.200/-
0432 0579 0843 1080 1923
2071 2129 4673 8447 9213
5th Prize Rs.100/-
0777 2078 2577 3300 4731
4771 5847 6446 7044 9696
6th Prize Rs.50/-
0069 1747 3928 5546 6589 8716
0226 1774 4099 5575 6610 8745
0233 1890 4307 5745 6623 9051
0358 1945 4444 5912 6988 9085
0508 2318 4576 5954 7147 9111
0726 2360 4600 5990 7216 9309
0828 2540 4876 6052 7465 9358
0882 2799 4922 6140 7503 9362
1007 2844 4982 6188 7575 9418
1034 2975 5075 6273 7634 9774
1207 3081 5089 6358 7663 9792
1383 3186 5198 6384 7880 9808
1504 3351 5199 6402 7902 9875
1587 3589 5377 6442 8054 9929
1641 3637 5398 6475 8162 9959
1720 3839 5476 6479 8265
1735 3844 5485 6496 8512

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 622734
2nd Prize Rs.7000/- 21682
3rd Prize Rs.3500/-
09328 14525 14733 29601 33821
44313 48575 59263 60674 61673
4th Prize Rs.200/-
0277 0725 1172 1237 1740
2971 4160 4534 5132 7121
5th Prize Rs.100/-
0618 0763 2486 2807 2818
3202 5236 7315 7729 8149
6th Prize Rs.50/-
0097 2657 3588 5583 7260 8704
0120 2766 3625 5589 7276 8720
0177 2781 3630 5663 7292 8871
0181 2812 3681 5694 7515 9296
0428 2834 3691 5766 7752 9336
0872 2972 3754 5831 7785 9353
0936 3012 3758 5873 7830 9373
1372 3051 3954 6132 7895 9508
1510 3086 4068 6253 8047 9582
1565 3095 4280 6264 8106 9681
1605 3187 4542 6493 8239 9694
1668 3229 4669 6520 8240 9799
1736 3311 4843 6580 8262 9874
1768 3370 5084 6653 8358 9889
2207 3374 5165 6679 8549 9995
2385 3487 5405 6855 8574
2427 3558 5524 6893 8616

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 927748
2nd Prize Rs.7000/- 93508
3rd Prize Rs.3500/-
06437 12018 20863 21290 32299
34525 35037 42105 53644 59527
4th Prize Rs.200/-
0726 1336 2449 2512 3253
5014 8017 8494 8598 8873
5th Prize Rs.100/-
2385 3064 3206 3441 3964
5583 7350 8578 8602 9124
6th Prize Rs.50/-
0063 1632 2971 4808 6432 8182
0069 1713 3044 4917 6498 8399
0098 1815 3077 4959 6586 8478
0315 2006 3219 5068 6636 8563
0391 2053 3221 5081 6653 8570
0784 2060 3405 5183 6658 8624
0881 2181 3463 5206 6834 8693
0972 2326 3466 5412 6929 8867
0995 2391 3514 5451 7114 9244
1026 2458 3589 5567 7202 9364
1035 2549 3765 5816 7310 9677
1117 2590 3769 5984 7327 9747
1219 2592 3848 6028 7568 9821
1255 2618 4126 6033 7624 9884
1360 2705 4590 6102 7729 9893
1402 2812 4608 6216 7730
1430 2931 4794 6386 8148

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 561431
2nd Prize Rs.7000/- 50602
3rd Prize Rs.3500/-
07991 22921 24677 41082 51657
66218 82174 83501 88153 95526
4th Prize Rs.200/-
0368 0420 0553 0729 0873
2453 2627 5591 7348 9805
5th Prize Rs.100/-
0549 1001 1265 1866 2688
3423 3439 3708 5405 8501
6th Prize Rs.50/-
0085 1805 3773 4891 6745 8459
0260 1873 3835 4963 6758 8469
0296 2152 3893 4989 6826 8589
0412 2156 3924 5045 7093 8850
0627 2186 3955 5093 7140 8907
0698 2417 3974 5605 7254 9030
0705 2420 3981 5698 7291 9316
0715 2555 3984 5866 7380 9331
0858 2753 4265 5874 7433 9436
0882 2755 4469 6082 7709 9453
1228 2836 4675 6121 7914 9523
1252 3004 4722 6233 7947 9543
1382 3050 4743 6320 8000 9676
1454 3247 4748 6328 8077 9880
1676 3490 4777 6431 8113 9930
1698 3529 4792 6547 8117
1773 3544 4835 6663 8213

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 658150
2nd Prize Rs.7000/- 26749
3rd Prize Rs.3500/-
03317 19532 26364 32008 35574
37196 38679 39051 52794 91258
4th Prize Rs.200/-
0755 0762 1787 1996 3318
4813 5086 8275 9206 9917
5th Prize Rs.100/-
0514 1275 1515 2779 3162
4537 5375 7749 8574 9826
6th Prize Rs.50/-
0063 1397 3347 5221 7121 8640
0223 1566 3360 5267 7356 8701
0313 1576 3380 5281 7357 8894
0362 1820 3429 5719 7444 8936
0426 1858 3697 5827 7480 9138
0596 1953 3728 5865 7715 9299
0621 2027 3841 5896 7738 9349
0774 2077 4079 6006 7804 9430
0833 2150 4297 6092 8005 9527
0837 2438 4314 6273 8080 9531
0998 2482 4463 6548 8081 9642
1015 2677 4597 6574 8180 9780
1130 2748 4651 6610 8264 9858
1167 2774 4811 6677 8314 9878
1178 2807 4821 6782 8384 9983
1215 2854 4857 6838 8468
1220 2914 5067 6892 8522

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 875701
2nd Prize Rs.7000/- 06715
3rd Prize Rs.3500/-
03314 04233 10531 26548 30073
56103 78933 83726 93841 97413
4th Prize Rs.200/-
0254 2317 5108 5193 6800
7134 7256 7984 8351 9524
5th Prize Rs.100/-
0536 3691 3758 4032 4448
4923 5007 5170 8364 9602
6th Prize Rs.50/-
0024 1974 3425 5839 6901 8373
0070 1986 3432 5894 6920 8908
0209 2010 3438 5931 6967 8972
0472 2069 3564 6310 7211 8982
0498 2128 3746 6316 7597 9073
0553 2256 3788 6361 7661 9082
0762 2261 4013 6421 7696 9140
0881 2265 4040 6425 7782 9216
0920 2443 4196 6461 7820 9469
0960 2695 4338 6463 7862 9569
1040 2714 4391 6525 7912 9678
1414 2722 4658 6613 7940 9739
1546 2731 5187 6631 7996 9757
1793 2770 5538 6701 8029 9807
1896 2973 5647 6754 8229 9918
1940 3046 5678 6816 8327
1945 3058 5736 6893 8370

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 726322
2nd Prize Rs.7000/- 56594
3rd Prize Rs.3500/-
05465 09457 11608 24114 24347
26906 48080 50392 87192 90680
4th Prize Rs.200/-
0898 1348 1364 1394 1444
2647 4121 7025 8928 9897
5th Prize Rs.100/-
0661 1043 1725 5085 5786
6736 8394 8448 8846 8869
6th Prize Rs.50/-
0248 1765 3004 4475 6510 8231
0256 1772 3008 4521 6563 8387
0329 1928 3067 4536 6658 8524
0362 1966 3137 4663 6660 8538
0569 1973 3234 4772 6705 8574
0586 2018 3325 4853 6783 8682
0774 2062 3389 4976 6901 8786
0782 2371 3516 4979 6943 8791
0952 2396 3522 5084 6992 9212
1076 2405 3709 5312 7319 9228
1121 2544 3777 5378 7366 9651
1223 2547 3961 5408 7420 9766
1253 2594 3969 5446 7585 9882
1467 2786 4064 5845 7644 9971
1510 2817 4372 5892 7739 9996
1550 2861 4405 5910 7891
1745 2961 4416 5979 7975

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 845444
2nd Prize Rs.7000/- 75715
3rd Prize Rs.3500/-
04707 25155 41896 42436 49583
55546 67215 78312 91824 99285
4th Prize Rs.200/-
0236 0874 1136 2716 4728
4754 5043 5909 9427 9622
5th Prize Rs.100/-
0815 2118 2562 3326 4300
4399 5181 6962 7654 8658
6th Prize Rs.50/-
0103 1693 3296 4983 5925 8345
0146 1717 3370 4984 6217 8346
0278 1783 3445 5026 6362 8455
0383 1813 3682 5142 6563 8700
0384 2011 3791 5164 6571 8768
0530 2017 3953 5290 6636 8914
0594 2319 4183 5310 6747 8953
0595 2387 4269 5322 6779 9011
0749 2423 4375 5471 6950 9017
0762 2432 4384 5514 7038 9053
0882 2613 4419 5611 7094 9061
1012 2636 4480 5633 7241 9432
1150 2779 4530 5634 7315 9465
1171 2870 4563 5648 7451 9491
1264 2901 4602 5657 7465 9847
1273 2994 4669 5663 7879
1636 3131 4981 5828 8007

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 952801
2nd Prize Rs.7000/- 74315
3rd Prize Rs.3500/-
17833 39417 39987 41518 52139
63226 63537 74934 85543 96106
4th Prize Rs.200/-
0955 1129 2231 3581 4998
7090 7153 7227 9133 9268
5th Prize Rs.100/-
0051 0328 0719 0773 1160
2822 3246 5459 8015 8758
6th Prize Rs.50/-
0102 1420 2770 5004 7106 8734
0247 1476 2776 5038 7254 8751
0316 1511 2832 5099 7374 8793
0413 1567 2915 5343 7427 8806
0550 1589 3022 5399 7447 8809
0697 1632 3590 5424 7525 8841
0791 1707 3773 5506 7602 9054
0859 1912 3774 5624 7703 9094
0965 1961 3900 5941 7763 9427
0974 2003 3906 5967 7835 9584
1031 2026 3938 6380 8297 9597
1115 2188 3973 6559 8339 9748
1180 2335 4006 6642 8412 9804
1187 2361 4229 6650 8425 9823
1225 2489 4496 6691 8648 9888
1311 2636 4602 6710 8680
1404 2683 4905 6943 8700

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 449176
2nd Prize Rs.7000/- 51958
3rd Prize Rs.3500/-
16900 27715 38527 49948 51469
62297 73687 84687 95335 95845
4th Prize Rs.200/-
0274 1759 4566 5135 5211
6385 7143 7169 7361 9985
5th Prize Rs.100/-
1152 1641 2184 2298 4278
6717 7511 8312 9213 9971
6th Prize Rs.50/-
0048 1428 3376 5268 6995 8828
0161 1507 3537 5271 7104 8878
0246 1823 3539 5424 7266 8905
0332 1864 3550 5427 7306 8946
0410 2054 3565 5555 7370 9000
0413 2100 3708 5682 7490 9085
0487 2185 3753 5756 7914 9319
0500 2200 3941 5892 8025 9330
0581 2353 4019 5905 8041 9445
0601 2370 4066 6121 8090 9447
0696 2426 4185 6123 8163 9536
0771 2690 4216 6210 8297 9724
0959 2759 4279 6339 8513 9784
0972 3150 4283 6368 8562 9788
1151 3195 4626 6397 8605 9858
1153 3207 4659 6923 8760
1166 3303 4991 6931 8783

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:17/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- N 575969
2nd Prize Rs.1000000/- 754174
3rd Prize Rs.7000/- 95944
4th Prize Rs.3500/-
09337 20069 31952 38813 43399
52316 52641 66952 72294 73698
5th Prize Rs.200/-
2011 2418 2499 2778 4013
6682 6957 7332 8438 8569
6th Prize Rs.100/-
1237 2096 3040 5357 5611
5888 6289 9681 9780 9960
7th Prize Rs.50/-
020 157 236 343 486
538 619 710 857 958
8st Prize Rs.100000/- 575969
9st Prize Rs. 50000/- 75969
10st Prize Rs. 30000/- 5969
11st Prize Rs. 1000/- 969
12st Prize Rs. 100/- 69
13st Prize Rs. 10/- 9

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- F 717379
2nd Prize Rs.1000000/- 314435
3rd Prize Rs.7000/- 53097
4th Prize Rs.3500/-
16670 21395 31389 35173 40131
40993 48476 49384 66191 75277
5th Prize Rs.200/-
0378 0404 2552 5285 5442
6279 6649 6992 7142 9214
6th Prize Rs.100/-
0084 0164 3865 4742 5658
5848 6598 7384 7996 9381
7th Prize Rs.50/-
061 119 234 338 480
593 632 714 825 908
8st Prize Rs.100000/- 717379
9st Prize Rs. 50000/- 17379
10st Prize Rs. 30000/- 7379
11st Prize Rs. 1000/- 379
12st Prize Rs. 100/- 79
13st Prize Rs. 10/- 9

# రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

## కేంద్ర మంత్రికి రాష్ట్రమంత్రి మండిపల్లె రామప్రసాద్‌రెడ్డి వినతి



కేంద్రమంత్రికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

**మదనపల్లె, జులై 17 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర రోడ్లు, రవాణా శాఖామంత్రి నితిన్‌గడ్గరికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖామంత్రి మండిపల్లె రామ ప్రసాద్‌రెడ్డి విన్నవించారు. బుధవారం కేంద్ర మంత్రి అన్నమయ్య జిల్లా మదనపల్లె పర్య టనకు విచ్చేశారు. ఇందులో భాగంగా కేంద్ర మంత్రికి స్వాగతం పలికి రోడ్ల అభివృద్ధికి సంబంధించి వినతిపత్రం అందజేశారు. రాజంపేట-రాయచోటి-కదిరి రహదారి-రాష్ట్ర రహదారినుంచి జాతీయ రహదారి వరకు 135కిలోమీటర్లు అప్‌గ్రేడషన్ చేయాలని విన్నవించారు. అదే విధంగా రాజంపేట-రాయచోటి-కదిరి రాష్ట్ర హైవే ఈ రహదారి మూడు జాతీయ రహదారులతో అనుసంధానం అవుతోందని, రాజంపేట వద్ద ఎన్‌హెచ్ 716 (రేణిగుంట-కడపరోడ్డు) రాయచోటి వద్ద ఎన్‌హెచ్ 40 (కర్నూల్-చిత్తూరు- రాణిపేట రోడ్డు),

కదిరి వద్ద ఎన్‌హెచ్ 42(ఉరవ కొండ-అనంతపురం- కదిరి- మదనపల్లె-క్రిష్ణగిరిరోడ్డు), ఎన్‌హెచ్ 40కి సంబంధించి కడప-రాయచోటిరోడ్డు రెండు లైన్లు చదును చేయబడిన వైపు నుండి నాలుగు లైన్ల వరకు విస్తరించడం చేయాలన్నారు. సిఆర్ఎఫ్ పథకం కింద 72,180కిలోమీటర్లు ఆరు రోడ్ల విస్తరణ రూ.109.70కోట్లు మంజూరు చేయాలన్నారు. అన్నమయ్య జిల్లాలో మౌళిక రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్రమంత్రిని విన్నవించారు. మంత్రితో పాటు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మదనపల్లె నియోజకవర్గలోని రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. గత ప్రభుత్వం హయాంలో రోడ్లు మరమ్మత్తు పనులు చేపట్టక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె ఇన్‌చార్జ్ దాసరిపల్లె జయచంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుయువత శ్రీరామ్‌చినబాబు నాయకులు పాల్గొన్నారు.

# 15రోజుల హుండి ఆదాయం రెట్టింపు! -రూ.64.49కోట్లు రాబడి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠ వాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి జులైనెలలో 16రోజులు హుండీ ఆదాయం రోజువారీగా దాదాపు 4కోట్లు రూపాయలు పైమాటగానే చేకూరింది. గత రెండువారాలు భక్తుల రద్దీతో బాటు మొక్కుబడుల రూపంలో కానుకలు హుండీకి 64.49కోట్లు రూపాయలు వసూలైంది. ప్రతిరోజూ సరాసరి 4కోట్లురూపాయలు వరకు హుండీ ఆదాయం లభించింది. జులైలో వరుసగా 1వతేదీ సోమవారం 4.91కోట్లు రూపాయలు, 2వతేదీ 4.09కోట్లు, 4న 4.23కోట్లు, 9వతేదీ 4.51కోట్లు, 11న 4.23కోట్లు, 12న 4.69కోట్లు, 15న 4.72కోట్లు రూపాయలు అలాగే 16వతేదీ ఆణివార ఆస్థానం రోజున 4.15కోట్లు రూపాయలు వరుసగా హుండీకి రాబడి చేకూరింది. ఇక మిగిలిన రోజుల్లో సరాసరి 3.50కోట్లు రూపాయలు వరకు ఆదాయం రావడం విశేషం. స హజంగా వేసవిసెలవులు ఏప్రిల్, మే నెలలో, ఆ తరువాత సెప్టెంబర్, అక్టోబర్‌నెలల్లో హుండీ ఆదాయం 130కోట్లురూపాయలవరకు చేకూరు తుంది. జులైలో 16రోజులు ఆదాయం 64.49కోట్లు చేకూరడంతో నెలాఖరుకు 130కోట్ల రూపాయల వరకు హుండీ కానుకలు రావచ్చని టిటిడి అంచనా వేస్తోంది. ఇక భక్తుల విషయానికి వస్తే గత 16రోజులు సరాసరి 13లక్షలపైగానే భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. 14న 84,797మందికి అనూహ్యంగా పెద్దసంఖ్యలో దర్శనం చేయించారు. మిగిలిన రోజుల్లో సరాసరి 65వేలనుండి 70వేలమంది వరకు భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా, ఏటా వార్షిక ఆదాయం ఐదువేల కోట్లరూపాయలు చేకూరుతున్న ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి కోటీశ్వరుడుగానే గణాం కాలు చెబుతున్నాయి. గత ఏడాది జులైలో హుండీ ద్వారా 139.45కోట్లు రూపాయలు ఆదాయం చేకూరినట్లు రికార్డుల ద్వారా తెలుస్తోంది.

# ఉద్యోగులపై తప్పుడు కేసులు ఎత్తివేయాలి

## ఎన్జీవో అధ్యక్షుడు శివారెడ్డి

**విజయవాడ.జూలై 17,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ఎన్జీవో అధ్యక్షుడు శివారెడ్డి కోరారు. జీపీఎస్ రద్దుపై పోరాడిన 1500 మంది ఉద్యోగులపై తప్పుడు కేసులు పెట్టి అనేక ఇబ్బందులకు గురి చేసారన్నారు. ఈ కేసులన్నింటిని ఎన్డీయే ప్రభుత్వం రద్దు చేయాలన్నారు.ఆ మేరకు ఏపీఎన్జీవోస్ ఒక ప్రకటన విడుదల చేసింది. గత ప్రభుత్వం ఉద్యోగులను అనేక విధాలుగా ఇబ్బందుల పాలు చేసినట్లు అభియోగించారు. మాజీ సీఎం జగన్ పాలనలో ఉద్యోగులకు జరిగిన అన్యాయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీయే ప్రభుత్వం చక్కదిద్దాలని విజ్ఞప్తి చేశారు. వైకాంగ్రెస్ పార్టీ సర్కారు ఉద్యోగులు పొదుపు చేసుకున్న జీపీఎస్ సొమ్ములను వాడేసుకుంది. రూ.25 వేల కోట్లకకు పైగా బకాయిలి చెల్లించాల్సి ఉంది. హెల్త్‌కార్డులు పనిచేయక తీవ్ర ఇబ్బందులు పడ్డాం. మా హక్కులపై మాట్లాడనివ్వకుండా అడుగడుగునా నిర్బంధాలు విధించింది. కొందరికి అడ్డగోలుగా అధికారాలు కట్టబెట్టింది. అందుకే ఎన్నికల్లో ఉద్యోగ సంఘాలు వైకాపాకు బుద్ధి చెప్పి ఎన్డీయేకు మద్దతుగా నిలిచియా'ని పేర్కొన్నారు. ఓపీఎస్‌ను అమలు చేయాలన్న ఉద్యోగుల ఆకాంక్షను ఈ ప్రభుత్వం నెరవేరు స్తుందని శివారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వపాలనలో ఉద్యోగులకు జరిగిన అన్యాయంపై శ్వేతపత్రం విడుదల చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు.

# తిరుమల సమాచారం

## 24న తిరుమలలో పల్లవోత్సవం



**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** మైసూరు మహారాజు జన్మించిన ఉత్తరాభాద్ర నక్షత్రం పురస్కరించుకుని ఈనెల 24వతేదీ పల్లవోత్సవం తిరుమలలో జరగనుంది. ఆరోజు సాయంత్రం సహస్రదీపాలంకారసేవ అనంతరం శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామి ఊరేగింపుగా కర్నాటక సత్రానికి వేంచేపు చేస్తారు. అక్కడ కర్నాటక రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులు, మైసూరు సంస్థానం ప్రతినిధులు స్వామిఅమ్మవార్లకు ఆహ్వానం పలికి ప్రత్యేక హారతి సమర్పిస్తారు. మైసూరు మహారాజు జ్ఞాపకార్థం దాదాపు 300 సంవత్సరాల నుండి తిరుమలలో పల్లవోత్సవం జరుగుతోంది. స్వామి అమ్మవార్లలకు పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి భక్తులకు పంపిణీ చేస్తారు.

## మొగలిచెర్ల దత్తక్షేత్రంలో 21న గురుపౌర్ణమి మహోత్సవం

**తిరుపతి,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** గురు పౌర్ణమి మహోత్సవం సందర్భంగా ఈనెల 21వతేదీ ఆదివారం నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్లగ్రామం లోని అవధూత దత్తాత్రేయస్వామి మందిరంలో విశేష పూజలు జరుగుతాయి. ఆరోజు ఉదయం 5 గంటల నుండి 7గంటల వరకు దత్తాత్రేయ స్వామి విశేష సుప్రభాతసేవ, ఉదయం 7గంటల ఉండి రాత్రి 8గంటల వరకు దత్తాత్రేయస్వామి అంతరాలయ ప్రత్యక్ష దర్శనం ఉంటాయి. అంతేగాక గురుపౌర్ణమి సందర్భంగా ఆ రోజు ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 1.30గంటల వరకు దత్తహోమం ,ఉత్సవమూర్తికి అభిషేకాలు జరుగుతాయి.

ఈహోమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొనదలచిన భక్తులు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ 9908973699 ,9948742865నంబర్లకు సంప్రదించాలని కోరారు. 21వతేదీ మధ్యాహ్నం, రాత్రికి మందిరం వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతుంది.

## ప్రధాని మోడీ పాలనలో ప్రజలు సంతోషం

### - కేంద్రమంత్రి ఎస్‌పి సింగ్‌బాగల్



**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం లోని ఎన్‌డిఎ ప్రభుత్వం, ప్రధాని మోదీ పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు మరింతగాచేరువవుతున్నాయని, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగాఉన్నారని కేంద్రమంత్రి ఎస్‌పి సింగ్‌బాగల్ తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిడిపి కూటమి ప్రభుత్వంతో రాష్ట్రానికి మంచిరోజులు:మంత్రి కొల్లురవీంద్ర



**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో టిడిపి కూటమి ప్రభుత్వంలో మంచి రోజులు వచ్చాయని, రాష్ట్రం మరింత అభివృద్ధిదిశగా అడుగులు వేస్తోందని రాష్ట్రగనులు,ఎక్సైజ్‌శాఖమంత్రి కొల్లురవీంద్ర తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయని అన్నారు. బుధవారం ఉదయం తిరుమలకు చేరుకున్న మంత్రి కొల్లు రవీంద్ర ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. మంత్రి వెంట తిరుపతి ఇన్‌ఛార్జి సుగుణమ్మ ఉన్నారు.

## వెంకన్న ఆశీస్సులతో తెలుగుప్రజలకు మంచిజరగాలి



**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలంగాణా ప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో తెలంగాణా బిఆర్ఎస్ మాజీమంత్రి గంగుల ప్రభాకర్,బిసి సంఘం నాయకుడు,ఎంఎల్‌సి కృష్ణయ్య వేర్వేరుగా శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేదపండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దళారులపై ఉక్కుపాదం - భక్తుల భద్రతకు ప్రాధాన్యతనివ్వండి

### - టిటిడి విజిలెన్స్‌తో సమన్వయం: నూతన ఎస్పీ సుబ్బరాయుడు

**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తులను మోసగించే దళారులపై ఉక్కుపాదం మోపాలని, భక్తులకు దర్శనం, వసతి కల్పన పారదర్శకంగా అందుకునేలా పోలీసులు కూడా తగిన సహకారం ఇవ్వాలని తిరుపతి జిల్లా నూతన ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు సూచించారు. భక్తుల భద్రతతోబాటు నేరాలనియంత్రణ, ఆలయ రక్షణపై టిటిడి విజిలెన్స్‌తో సమన్వయం చేసుకుని పనిచేయాలని నిర్దేశించారు. దేశం నలుమూలల నుండి తిరుమలకు భక్తులు వస్తుంటారని, వారితో పోలీసులు గౌరవంగా మాట్లాడి, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. పిక్‌ప్యాకెట్ నేరగాళ్ళు, సెల్‌ఫోన్ దొంగలు,తల్లిదండ్రులను ఏమార్చి పిల్లలను అపహరించే వారిపై గట్టి నిఘా పెట్టి కట్టడి చేయాలన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎల్.సుబ్బరాయుడు ఆకస్మికంగా తిరుమలలోని పోలీసు కాంప్లెక్స్‌లో ఉన్న 1టౌన్, 2టౌన్, క్రైమ్ పోలీసుస్టేషన్‌లను, కమాండ్ కంట్రోల్ రూమ్ పనితీరును తనిఖీ చేశారు. తిరుమల ఆలయం పరిసరాల్లో దళారులు, హాకర్లు ,అనధికారికంగా ఉండకుండా చూడాలని ఆదేశించారు.

పోలీసు సిబ్బంది పనితీరును సమీక్షించి, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మరింద కట్టుదిట్టంగా విధులు నిర్వహించేలా చూడాలని సిఐలు విజయకుమార్, సత్యనారాయణకు ఎస్పీ ప్రత్యేకంగా సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో తిరుమల అదనపు ఎస్పీ విమలకుమారి, డిఎస్పీ శ్రీనివాసాచారి ఉన్నారు.



గుంతకల్లులో తనిఖీలు నిర్వహిస్తున్న డీఆర్ఎం విజయకుమార్

# గుంతకల్లులో విస్తృత తనిఖీలు నిర్వహించిన నూతన డిఆర్ఎం

**గుంతకల్లు రైల్వే, జూలై 17 ప్రభాతవార్త** ప్రయాణీకుల, వినియోగదారుల, రైల్వే సిబ్బంది అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి విభాగానికి చెందిన సిబ్బంది నిబద్ధతతో కష్టించి పనిచేయాలని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డీఆర్ఎం యం.విజయకుమార్ హితవు పలికారు. ఇటీవల డీఆర్ఎంగా గుంతకల్లుకు విచ్చేసిన ఆయన డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు, మౌళిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు, భద్రత, విద్యుదీకరణ, డబ్లింగ్ రైలు మార్గాలకు సంబంధించిన పనులపై దృష్టి సారించి సెక్షన్ల వారిగా సంబంధిత అధికారులతో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం గుంతకల్లు జంక్షన్‌లోని ప్రతి కార్యాలయంను సందర్శించి పనితీరును అడిగి తెలుసుకుంటూ పలు సలహా, సూచనలు చేశారు. కార్యక్రమంలో రైల్వే ఉన్నతాధికారులు సూదర్శన్‌రెడ్డి, వీరయ్య, ఎల్లయ్య, చంద్రశేఖర్, మనోజ్, శ్రావణ్‌కుమార్, స్టేషన్ మేనేజర్ యం.ఎల్.మీనా, చీఫ్ క్రూ కంట్రోకల్ జి.ఎన్.స్వామి, చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జాఫర్‌ఖాన్, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

## - కలెక్టర్ మోహన్ సగిలి



మైనింగ్ జరుగుతున్న ప్రాంతంలో కలెక్టర్

**తూర్పుగోదావరి గోదావరి జిల్లా బ్యూరో జూలై 17 ప్రభాతవార్త:** అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ కార్యకలాపాలను నిర్వహించేవారిపై ఖఠిన చర్యలు తీసుకోవటం జరుగుతూందని షాన్ మోహన్ సగిలి హెచ్చరించారు. బుదవారం గండేపల్లి మండలం సూరంపాలెం వద్ద ఉన్న రామేశంపేట గుండ్లమెట్ట ప్రాంతాలను జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి రెవిన్యూ, గనులు, విజిలెన్సు పోలీస్ శాఖల అదికారులతో కలిసి పరిశీలించారు. గుండ్లమెట్ట ప్రాంతంలో తవ్వకాలు జరిగిన ప్రాంతంలోనూ, జిరాయితీ భూముల వివరాలు, గతంలో ప్రభుత్వ అనుమతులు అక్రమంగా తరలిస్తూన్న మైనింగ్ అంశాలను కలెక్టర్ అదికారుల నుంచీ వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అక్రమంగా పలు క్వారీలలో అనుమతులు లేకుండా మైనింగ్ జరుగూన్నట్లు తమ ద ృష్టికి వచ్చిందని ఇందుకు సంబందించి ఇప్పటికే పలు వాహనాలు సీజ్ చేసామన్నారు.

# తన పుట్టిన రోజే చావు రోజంటూ ఎంపిడిఓ మెసేజ్

**ప్రభాతవార్త జూలై17: నరసాపురం.** నరసాపురం ఎంపిడిఓ వెంకటరమణ ఆచూకీ గత 48 గంటలగా తెలియలేదు. పైగా ఆయన తన భార్యకు పంపిన మెసేజులో తన పుట్టిన రోజే తన చావు రోజు అని పంపడం అందుకు తగ్గట్టుగా ఆయన ఫోను విజయవాడ మధురానగర్ ఏలూరు కాలువ వద్ద ఆఖరిగా సిగ్నల్ కట్ అవ్వడం పలు అనుమానాలకు తావు ఇచ్చింది. బుధవారం సాయింత్రం వరకు ఆయన ఆచూకీ తెలియలేదు. సూసైడ్ నోట్‌తో పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. నరసాపురం సఖినేటిపల్లి రేవు మధ్య గల పంటు రేవుకు సంబంధించి వైసిపికి చెందిన చక్రవధానుల చిన దవేజి రూ.55 లక్షల వరకు బకాయి పడ్డారు. ఎన్నికల ఫలితాలు వచ్చేవరకు ఇవాళ రేపు అంటూ వాయిదాలు వేసారు దీంతో పై అధికారుల నుంచి ఎంపిడిఓపై ఒత్తిడి పెరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రావడంతో ఎంపిడిఓ చుట్టూ ఉచ్చుబిగిసింది. రేవు పాటకు సంబంధించి నరసాపురం మండలం,సఖినేటిపల్లి మండలం నుండి కమిటీ కూడా వుంది. ఈ కమిటీ తాజాగా సమావేశమై రేవు బకాయిలకు సంబంధించి నిర్ణయం తీసుకొంది. పాటదారునిని తొలగించి రేవును గత కొన్ని రోజులుగా నరసాపురం మండల పరిషత్ నిర్వహిస్తోంది.ఇందులో భాగంగా రూ.55 లక్షల బకాయిల వసూలుకు సంబంధించి సరైన సాల్వెన్సీలు,మౌకిక హామీలు లేకపోవడంతో పరిస్థితి మరింత జఠిలమైంది. ఈ నేపద్యంలో ఎంపిడిఓ 10వ తేదిన విధులకు సెలవుపెట్టి 20వ తేది వరకు సెలవు మంజూరు చేయమని కోరారు. ఆయన విజయవాడ సమీపంలోని కానూరు మహదేవపురం కాలనీలో కాపురం ఉంటున్నారు.ఈ నెల 15న మచిలీపట్నంలో పని వుంది అని చెప్పి ఇంటి నుండి వెళ్ళారు.16వ తేది అర్ధరాత్రి భార్యకు మెసేజ్ పెట్టడంతో ఆమె తీవ్ర మనస్థాపానికి గురై పెనమలూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు.దీంతో పోలీసులు గాలించగా ఆయన వాహనం మచిలీపట్నం రైల్వేస్టేషన్‌లో వుంది. పాటదారు దవేజి నుండి బకాయిలు వసూలు చేసే అవకాశం కనపడకపోవడంతో తాను ఈ ఉచ్చులో బలైపోయినట్లు భావించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్‌కు లేఖ కూడా వ్రాసినట్లు వెల్లడైంది. వెంకటరమణ సహజంగా నిజాయితీపరుడని మాట పడదని చెబుతున్నారు. ఆయన కూడా తన లేఖలో తన పని చేస్తున్నంతకాలం ఎంతో నిజాయితీగా పని చేసానని రేవు వ్యవహారంలో మాత్రం చిక్కుకుపోయానని ఆవేదన వ్యక్తం చేస్తూ పెన్షన్ విషయంలో భార్యకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిసింది.

వీటన్నిటిబట్టి ఎంపిడిఓ వెంకటరమణ ఏదో ఆఘాయిత్యానికి పాల్పడి వుంటారని వ్యవహారం సూసైడ్ లెటర్ వరకు వచ్చి ఉంటుందని భావిస్తున్నారు.నరసాపురం రేవు విషయంలో గతంలో కూడా ఒక ఎంపి డిఎం ఇలాగే బలైపోయిన చరిత్ర లేకపోలేదు.

## బాధ్యులను వదలం: ఎమ్మెల్యే నాయకర్



ఆచూకీ తెలియని ఎంపిడిఓ వెంకటరమణ

# రాహుకేతుపూజలు చేసిన కేంద్ర మంత్రి



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న కేంద్ర మంత్రి సింగ్ భఘేల్

**శ్రీకాళహస్తి,జూలై 17 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన వస్తుంది. రాజకీయ నాయకులు, జ్యూడిషియల్, సినీ ప్రముఖులు పూజలు జరిపించుకుంటున్నారు.ఈ నేపధ్యంలో బుధవారం కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి ఎస్‌పి సింగ్ భఘేల్ కుటుంబసభ్యులతో వచ్చారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఆయన ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. ఆలయ ఎసి మల్లికార్జున్ ప్రసాద్ ఏర్పాట్లను చేపట్టారు.ఆలయంలోని సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులు నారాయణన్ కాలసర్ప దోష నివారణ పూజలను జరిపించారు. తరువాత వారికి ఆలయంలోని స్వామి అమ్మవార్ల గర్భాలయంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. ఆలయ నిర్మాణం గురించి ఇక్కడి పూజలకు సంబంధించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ఆలయ నిర్మాణం ఎవరి కాలంలో జరిగిందో కూడా మంత్రి తెలుసుకున్నారు. తరువాత ఆయనకు మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు ఏర్పాటు చేసారు. ఆలయం తరఫున వారికి తీర్థ ప్రసాదాలను ఎసి మల్లికార్జున్ ప్రసాద్ అందించారు.

## రేపట్నుంచి ఇంజనీరింగ్ మొదటిసంవత్సరం తరగతులు

**విజయవాడ, జులై 17, ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థినీవిద్యార్థులు రేపట్నుంచి(శు క్రవారం) తరగతులు ప్రారంభిస్తున్నట్లు సాంకేతిక విద్యాశాఖసంచాలకులు, ఇంజనీరింగ్ ప్రవేశాల కన్వినర్ డాక్టర్ నవ్య తెలిపారు. ఇంజనీరింగ్ ప్రవేలాకు నిర్వహించిన ఏపిఈఏపిసెట్-24 కౌన్సిలింగ్ ప్రక్రియలో భాగంగా బుధవారం తొలివిడతలో సీట్లకేటాయింపును పూర్తిచేసినట్లు బుధవారం ఆమె ఓప్రకటనలో తెలిపారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈనెల 24వతేదీలోపు తమకు నిర్దేశించిన కళాశాలలో అన్‌లైన్ రిపోర్టింగ్‌తోపాటు, వ్యక్తిగతంగా కళాశాలలో నమోదును పూర్తిచేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపరీక్షలో అర్హత పొందిన 1,86,031 మందిలో తొలివిడత కౌన్సిలింగ్ కోసం 1,28, 619మంది విద్యార్థులు నమోదు చేసుకోగా ధృవీ కరణ పత్రాల తనిఖీ అనంతరం 1,28, 065మంది అర్హత సాధించారని చెప్పారు.

# శ్రీకాళహస్తిలో మొహర్రం వేడుకలు, ముగిసిన నిమజ్జనం



శ్రీకాళహస్తిలో పీర్లను ప్రతిష్టించిన దృశ్యం: ఉపవాసదీక్ష ముగింపు సందర్భంగా ఇఫ్తార్ చేస్తున్న ముస్లింలు

**శ్రీకాళహస్తి,జూలై 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలో పది రోజుల పాటు జరిగిన పీర్లపండగ బుధవారం రాత్రి నిమజ్జనంతో ముగిసింది. బుధవారం పట్టణానికి చెందిన ముస్లింలు ముత్యాలమ్మగుడివీధిలోని బారాఇమాం మకాన్‌లో ఇస్తార్ విందులు జరుపుకున్నారు. గతంలో శ్రీకాళహస్తిలోని వీధి వీధిలో పీర్ల పండగను జరిపే వారు. ఇవి సంతాప దినాలు అయిన్పటికి అవగాహనా రాహిత్యంతో సంబరాలు జరుపుకునే వారు.ఏడవ రోజు ఏడు ప్రాంతాల్లోని పీర్లను ఊరేగింపులు జరిపే వారు. అన్ని ప్రాంతాలకు చెందిన పీర్ల మకాన్‌ల నిర్వాహకులు ముత్యాలమ్మగుడి వీధిలోని మకాన్ వద్దకు చేరుకొని అక్కడ నుంచి మేళ తాళాలు,మంగళవాయిద్యాలతో ఆట పాటలతో పూసల వీధి వరకు సాగించే వారు. పట్టణంలోని జయరామారావువీధిలోని పూసల వీధిలో రెండు చోట్ల,ముత్యాలమ్మగుడి వీధిలో మూడు చోట్ల,కుమారస్వామి తిప్పలో మూడు చోట్ల గాంధీవీధి, బహాదూరుపేటలో ఒక్కొక్క చోట,దర్గా మిట్టలో ఒక చోట ప్రతిష్టించి సంబరాలు జరుపుకునే వారు. ఏడవ రోజు ఊరేగింపులు, ఎనిమిది, తొమ్మిదవ రోజు అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమాలను నిర్వహించే వారు. పదవ రోజు నిమజ్జనం జరిపే వారు. ఇస్లాం మతం విధానాలకు సంబంధించి అవగాహన లేనపుడు కొన్ని కార్యక్ర మాలు నిర్వహించే వారు. చేయకూడని వ న ం ల ం , ఆ చా ం వ్యవహారాలను అచరించే వారు. అయితే ఇస్లాం మతం, ఆ మత వ్యాప్తి కోసం మహమ్మద్ ప్రవక్త ఆచరించిన విధానాలపై అవగాహన కల్పించటంతో పరిస్థితుల్లో మార్పు వస్తుంది. వాస్తవంగా మొహరం అంటే ఇస్లాం మతం కోసం ఆశువులు బాసిన హసన్, హుసేన్‌ల సంస్మర్ణార్థం జరిపే ప్రార్థనలు. అయితే దానిని అవగాహన లేని రోజుల్లో సంబరాలు జరిపే వారు. కానీ నేడు యువకుల్లో అవగాహన పెరిగింది. ఇస్లాం మతం ఏం చెబుతుంది? ఈ మత వ్యాప్తి కోసం మహమ్మద్ ప్రవక్త కృషి పట్ల అవగాహన కల్గుతుంది. మత పెద్దలు కల్పిస్తున్నారు. దాంతో మార్పు వస్తుంది. అయితే ఇంకా పాత నెల్లూరు బస్టాండు, పూజల వీధి, దర్గా మిట్ట ప్రాంతాల్లో పీర్లపండను ఘనంగా నిర్వహిస్తున్నారు.

వార్త

విశ్వవిద్యాలయాల్లో చదివినవారు, పట్టాలు పుచ్చుకున్నవారు మాత్రమే విద్యావంతులు కారు. గడ్డుకాలంలో తొణకనివారు, ఏకాంతంలో సైతం ఆనందంగా ఉండేవారు, సామాజిక వ్యవహారాల్లో తెలివిగా ఉండేవారు కూడా విద్యావంతులే.

-లావోసు

# సంక్షేమం పేరుతో సంక్షోభం వద్దు!

దొరతనంబునందు, దొంగతనంబునందు భాగ్యవంతుడికి ఏదైనా బాధ లేదు అన్నారు వెనుకటికి ఎవరో. ఏ సందర్భంలో ఎంతకాలంక్రితం చెప్పారో కానీ ఇందులో చాలా అర్థంఉంది. అంతకు పూర్వం కూడా శ్రీనాథ కవి సిరిగలవానికి ఎందరు భార్యలున్నా పర్వాలేదు కానీ బిచ్చమెత్తుకునేవాడు నీకెందుకు ఇద్దరు భార్యలని ఏకంగా పరమశివుడినే ప్రశ్నించాడు. అప్పుడే కాదు నేడు కూడా లక్ష్మీ కటాక్షం లేకపోతే జీవనం సాగించడం ఎంత దుర్భరంగా ఉంటుందో వేరే చెప్పాల్సిన పనిలేదు. వ్యక్తికానీ, కుటుంబం కానీ ప్రభుత్వం కానీ ఆదాయం లేకుండా నడపడం, నడవడం సాధ్యం కాదనేది జగమెరిగిన సత్యం.అందులోనూ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పుకుంటూ నిరుపేద బలహీన, బడుగు వర్గాల అభ్యున్నతికి వేలాది కోట్ల రూపాయలు పలు పథకాల ద్వారా వెచ్చిస్తున్న ఈ రోజుల్లో నిధులు ఎంత అవసరమో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. అందుకోసం ప్రజల మీద భారం వేయక తప్పదు. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. నిధుల సమీకరణ లేక పన్నులు తప్ప మరోమార్గం లేదని అందరికి తెలిసిందే. అధికారంలో ఎవరున్నా ఏదోఒక రూపంలో ప్రజల వద్ద నుంచి డబ్బులు వసూలు చేయాల్సిందే. అది సరిపోనప్పుడు అప్పుల బాట ఉండనే ఉన్నది. మరికొన్ని సందర్భాల్లో కేంద్రం ఇచ్చే గ్రాంట్లపై కూడా ఆధారపడవచ్చు. ఇందులో ప్రధానంగా పన్నుల రాబడే ముఖ్యమని చెప్పొచ్చు. అయితే పన్నులు వేసేందుకు ఒక పద్ధతి ఉండాలి. విధానం ఉండాలి. ఎన్ని పన్నులు వేసినా, మరే రూపంలో నిధులు సేకరించే ప్రయత్నం చేసినా ప్రజలకు అందువల్ల కష్టనష్టాలు ఉండకూడదు. మోయలేని భారం కాకూడదు. అందుకే చెప్తారు పిల్లి తన పిల్లలను తీసుకువెళ్లినట్లుగా ప్రజల పట్ల పాలకుల వ్యవహారం ఉండాలంటారు. కిందపడకుండా నోటితో పట్టుకొని ఒక చోట నుంచి మరొక చోటకు పరుగెడుతూ తన పిల్లలను తీసుకువెళుతుంది పిల్లి. ఆ పిల్లలు ఏ పరిస్థితిల్లోనూ పిల్లి నోట్లో నుంచి కిందపడవు. అలాని పిల్లల శరీరంపై గాట్లు కూడా కన్పించవు. ప్రభుత్వం ప్రజలపై వేసే భారం అలా ఉండాలి. కానీ ప్రస్తుత పరిస్థితి అలాలేదు. పన్నులు వేసేకొద్దీ ధరలు పెరుగుతాయి. జిఎస్టీ అన్నా, మరే రూపంలో ఏ వస్తువులపై పన్నులు వేసినా ఎన్ని వంకలు తిరిగినా కావడి ఇంటికి చేరుతుందన్నట్లే ఈ భారమంతా చివరకు ప్రజలపైనే పడుతుంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశ వ్యాప్తంగా పన్నులు ఏ మేరకు వేశారో, ఫలితంగా ధరలు ఏ స్థాయిలో పెరిగాయో చెప్పాల్సిన పనిలేదు. అదుపు లేకుండా పెరిగిన ఈ ధరలతో ముఖ్యంగా నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. రాబడులు ఎంత పెంచినా, ఖర్చులకు సరిపోవడం లేదు. ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా ఇష్టానుసారంగా వ్యయం చేస్తుండడంతో అప్పుల బాట పట్టక తప్పడం లేదు. ఓట్ల కోసం సీట్ల కోసం అధికారం కోసం జనాకర్షణ పథకాలు కోకొల్లలుగా ప్రకటిస్తున్నారు. అవన్నీ పూర్తి చేయాలంటే ఎన్ని లక్షల కోట్లు అవసరమవుతాయో ఆలోచించడం లేదు. ఎక్కడెక్కడ పన్నులు పెంచి ఆదాయాన్ని పెంచుకోవాలనే ఆరాటమే తప్ప ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఆలోచించడం లేదు. ఈ ఆదాయాన్ని పెంచుకునేందుకు అన్ని మార్గాలను పాలకులు నిత్యం అన్వేషిస్తున్నారు. ముఖ్యంగా ఎక్సైజ్ ఆదాయమే తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఖజానాకు ప్రధాన ఆర్థిక వనరుగా మారిపోయింది. యేడాదియేడాదికి ఈ ఆదాయాన్ని పెంచుకుంటూ పోతున్నారు. ప్రభుత్వం రూపొందించే మద్యం విధానాలతో ఆదాయం పెరుగుతుండవచ్చు. కానీ అంతిమంగా సమాజంపై పడుతున్న దుష్ప్రభావం అంతాఇంతా కాదు. తాగుడు మూలంగా రహదారి ప్రమాదాలు, మహిళలపై అఘాయిత్యాలు, గృహ హింస,లైంగిక వేధింపులు హత్యలు లాంటి నేరాలు అంతులేకుండా పెరిగిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో రోడ్డు ప్రమాదాలనే తీసుకున్నా యేడాదికి పదిహేనువేల మందికిపైగా అసువులు బాస్తున్నారు. మరో యాభైవేల మందికిపైగా క్షతగాత్రులవుతున్నారు. అందులో కొందరు వికలాంగులుగా మారుతున్నారు. మహిళలపై అత్యాచారాలు, వేధింపులు తదితర నేరాలు అదుపు లేకుండా పెరిగిపోతున్నాయి. చట్టాలు ఎన్ని తెచ్చినా, మరెంత మంది అధికారులను నియమించినా ఇవి ఆగడం లేదు. ఈ ప్రమాదాల్లో కానీ, అటు నేరాల్లో కానీ నిందితులైనవారిలో అధికశాతం మద్యం మత్తులో ఉండి చేసినవారేననేది అధికారరికార్డులే వెల్లడిస్తున్నాయి. మరొక పక్క ఎన్నో లక్షల కుటుంబాలు ఈ మద్యానికి బానిసై రోగపీడితులై మంచానికే పరిమితమై కృంగికృశించి అసువులు బాస్తున్నారు. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పాలకులు పెంచి పోషించడం ఆదాయం కోసం ప్రజలతో తాగించడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి.మద్యనిషేధం ఎన్నికల నినాదంగానే మిగిలిపోతున్నది. మరొకపక్క నాటుసారా తెలుగు రాష్ట్రాల్లో విజృంభిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగా ఈ నాటుసారాయే ప్రజారోగ్యానికి తీవ్ర హాని కల్పిస్తున్న విషయం డాక్టర్లు కూడా ధృవీకరిస్తున్నారు. ఇక ఖర్చులు తగ్గించుకునేందుకు ఏమాత్రం పొదుపు పాటించడం లేదు. ప్రభుత్వ పరంగాకూడా ఖర్చులు పెరుగుతూనే ఉన్నాయి. మరొక పక్క ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది కోట్లు అప్పులు తెచ్చారు. వడ్డీకే వేలాది కోట్ల రూపాయలు చెల్లిస్తున్నారు. అప్పులు తీర్చే ఆలోచనలో ఉన్నట్లు కన్పించదు. ఏదిఏమైనా ఒకపక్క ప్రజాసంక్షేమం అంటూ మరొక పక్క ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా సంక్షోభంలోకి నెట్టడం ఏమాత్రం సమంజసం కాదు.

బుర్రలో ఎన్నో విషయాల్ని నింపి గందరగోళం చేసేది విద్యకాదు. వ్యక్తిలో శీలాన్ని పెంపొందించి, జీవితాన్ని తీర్చిదిద్దుకునే అవగాహన కలిగించేదే నిజమైన విద్య.



సిసిరో

మనిషి పరిపూర్ణత అతని ఆస్తులలో ఉండదు. అతని స్వభావంలో ఉంటుంది.



ప్లీనీ

## ప్రజావాక్కు



### బదలీలపై పునరాలోచన చేయాలి

సాధారణ బదలీల్లోభాగంగా తెలంగాణ ప్రభుత్వం వివిధ పెద్ద, మధ్యతరగతి దేవాలయాల్లో సేవలు అందిస్తున్న పూజారులను,అర్చకులను ఎక్కువ కాలం పనిచేసిన దేవాలయం నుండి ఇతర దేవాలయాల్లోకి బదలీ చేయాలని నిర్ణయించడం అంత సమంజసం కాదు. ప్రతి దేవాలయ రోజువారీ పూజలకు ప్రత్యేకత ఉంటుంది. బాగా తెలిసి, అనుభవం ఉన్న పూజారులే పూజలు మంచిగా నిర్వహించగలరు. బదలీపై వచ్చిన వారికి దేవాలయానికి సంబంధించి అంత గొప్ప పరిజ్ఞానం ఉండకపోవచ్చు. సరైన పరిజ్ఞానం లేక పూజలు చేస్తే మూల విరాట్టుకు న్యాయం జరగదు. భక్తులు కూడా తృప్తి చెందరు. అందుచేత మిగతా సిబ్బందిని బదలీ చేసి పూజారులను, అర్చకులను బదలీల నుండి మినహాయింపు ఇవ్వాలి. తాజా వార్త ప్రకారం తెలంగాణ హైకోర్టు వారి బదలీలపై స్టే విధించింది. ప్రభుత్వం మరొక్కసారి ఆలోచించాలి.

-డాక్టర్‌జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండజిల్లా

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మాలేరియా, డేంగీ, టైఫాడ్‌వంటివ్యాధులు ప్రజలను భయపెడుతున్నాయి. వర్షపు నీరు రోడ్లపై సైడ్ కాలువలలో నిలువ ఉండడంతో ఆ మురుగు నీటిపై దోమలు గుడ్లుపెట్టి ఎక్కువపునరుత్పత్తి అయ్యేఅవకాశం ఉంది. సంబంధిత మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ డ్రైనేజీని క్లీన్ చేస్తూ బీచింగ్ పౌడర్‌చల్లుతూ దోమల మందు కొట్టాలి. అదే విధంగా మన పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ చూసుకోవాలి. ముఖ్యంగా పాతవస్తువులు, మొక్కల కుండీలలో వర్షపు నీరు నిల్వ లేకుండా ఇంటి యజమానులు చూడాలి. ప్రతి ఒక్కరూ కాచ్చివడపోసిన నీటినే తాగాలి.

-మిద్దె సురేష్,నాగర్ కర్నూల్‌జిల్లా

### ముందడుగు వేయాలి

ప్రపంచ ఆహార కార్యక్రమం అంచనా ప్రకారం78.3 కోట్ల మంది తీవ్రస్థాయి క్షుద్బాధను అనుభవిస్తున్నారు. మరో వైపు పెద్దమొత్తంలో ఆహారం వృధాఅవుతుంది. చెత్తకుండీలకు చేరిపోతుంది. మిగిలిపోతున్న ఆహారాన్ని అన్నార్తులకు చేరవేయడం ద్వారా ఆహార వృధాను అరికట్టడంతోపాటు ఆకలి బాధలను గణనీయంగా తగ్గించవచ్చు.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### రాయితీలు కల్పించాలి

మార్చి2020లో కొవిడ్-19కు ముందు,భారతీయ రైల్వే సీనియర్ సిటిజన్‌లు, ప్రభుత్వ గుర్తింపు పొందిన జర్నలిస్టులకు రైలు ఛార్జీలపై యాభై శాతం రాయితీని అందించింది. కోవిడ్ మహమ్మారి సమయంలో అన్ని రకాల రాయితీలను రైల్వేశాఖ తొలగించేసింది. కరోనా నుంచి కోలుకొని సాధారణ పరిస్థితులు నెలకొన్న ఈ రాయితీని మాత్రం కేంద్రప్రభుత్వం ఇంకా కొనసాగించలేదు. ఈరాయితీ అనేది దురంతో, శతాబ్ది, జనశతాబ్ది, రాజధాని మెయిల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు వర్తించేది. టికెట్ ఛార్జీలో పురుషులకు 60యేళ్లు దాటితే 40 శాతం డిస్కౌంట్, మహిళలకు 58 ఏళ్లు దాటితే 50 శాతం డిస్కౌంట్ లభించేది. కరోనా మహమ్మారిసమయంలో ఈడిస్కౌంట్ తొలగించినప్పటి నుంచి తిరిగి రాయితీ ఇవ్వాలనే వినతులు పెరుగుతూ వస్తున్నాయి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### రోడ్ల ఆక్రమణలను అరికట్టాలి

మున్సిపల్ పట్టణాలలో ప్రధాన రోడ్లకు ఇరుపక్కల పండ్ల వ్యాపారులు, ఇతర చిరుత వ్యాపారులు వ్యాపారాలు నిర్వహిస్తూ తీవ్రమైన ట్రాఫిక్ సమస్యకు కారమణమవుతూ ఉన్నారు. ఇది లావుంటే గృహాల యజమానులు కొందరు రోడ్ల వెంటనే తాగు నీటి నల్లా గుంటలు, సంపులు నిర్మిస్తున్నారు. మరికొందరు రోడ్ల వెంట కార్లు నిలుపుతుండడంతో రోడ్ల విస్తీర్ణం తగ్గి తీవ్రమైన ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడుతున్నాయి. రోడ్ల విస్తీర్ణం తక్కువగా ఉన్న చోట్ల రోడ్డుపక్కల కార్ల షెడ్లు నిర్మించకుండా చూడాలి. ఇంటి ముందుర రోడ్లపై నల్లా నీటి సంపులు నిర్మించకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలి.లేకపోతే తీవ్రమైన ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. కనుక రోడ్ల ఆక్రమణలను జరగకుండా చూడాలి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

### తారతమ్యాలు తొలగించాలి

ల్యాండ్‌సీలింగ్ యాక్ట్ లాగా సాలరీ సీలింగ్ యాక్ట్ ప్రభుత్వాలు చేయాలి. ఉద్యోగులకు జీతం,పనికికూలి, ఫ్యాక్టరీలో పనిచేసిన వారికి వేతనం ఉంటుంది. రాజకీయ నాయకులకి వేతనాలు, జీతాలు పెన్షన్లుఎందుకు? ప్రజాధనం దుర్వినియోగం అవుతూ ఉన్నది. డబ్బులు ఎక్కువై చాలా మంది రియల్ ఎస్టేట్ కంటే కాంక్రీట్ ఫారెస్ట్ పెంచేస్తూఉన్నారు.పేదవాళ్లకి ఇల్లులు గవర్నమెంట్ కడుతుంది.అసలీ పేదవాళ్లని, పెద్దవాళ్లని పెంచి పోషిస్తున్నది మధ్యతరగతివాళ్లే.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# అవరోధాలు దాటుకొని 'అమరావతి' వైపు..

**లక్ష్య దృష్టిని మరల్చే ఎత్తుగడలో చిక్కుకోకుండా ఉండటమే నాయకుడి లక్షణం. అధినేతకు సహకరించడం పార్టీ నాయకుల కార్యకర్తల బాధ్యత. నిజంగానే 1995 చంద్రబాబు 2024లో వేగంగా అన్నిరంగాలలోనూ పరిగెత్తుతున్నారు. ఆయన వేగానికి అవరోధాలు కల్పించకుండా అడ్డుపడకుండా ఉంటేచాలు అమరావతి, పోలవరం ప్రాజెక్టులే కాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారతదేశంలో అభివృద్ధి సాధిస్తున్న మొదటి రాష్ట్రాల వరుసలో మున్ముందు నిలపగలరు. సహకరించడం అందరివంతు. ఫలితం బంగారు పళ్లెంలో ఎపి ప్రజలకు అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబు వంతు.**



రావులపాటి సీతారాంరావు

పోలవరం ప్రాజెక్టు నిర్మాణమే గాకుండా అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా తీర్చిదిద్దే ప్రధాన బాధ్యత కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు భుజస్కంధాల మీద ఉంది. 2014 సంవత్సరంలో ముఖ్యమంత్రి కాగానే క్రిష్ణానది పక్కనే అందమైన రాజధానిని నిర్మించేందుకు దాదాపు 30వేల ఎకరాలను స్వచ్ఛందంగా రైతులు ఇవ్వడం వల్ల సమీకరించగలగటం ఒక ఎత్తయితే, సింగపూర్ ప్రభుత్వంతోపాటు కొన్ని సంస్థల సహకారంతో పర్యావరణంతోపాటు,ఆర్థిక, సంపద, సౌకర్యవంతమైన జీవన విధానాన్ని సమకూర్చాలనే దృఢసంకల్పంతో అప్పుడు పదవిలోకి రాగానే అన్ని ప్రయత్నాలు చేశారు. రాష్ట్ర శాసనసభ ఆమోదం కూడా అమరావతే రాజధాని నగరంగా పొందటమే కాకుండా దాదాపు 220 స్క్వేర్ కి.మీ.లలో ఆర్థిక నగరం, నాలెడ్జి నగరం, ఆరోగ్య నగరం, స్పోర్ట్స్ నగరం, సాంస్కృతిక నగరం, ఎలక్ట్రానిక్స్ నగరం, టూరిజం నగరం లాంటివి నిర్మించటానికి బృహత్తర ప్రణాళికలతో అన్నీసిద్ధం చేసుకొని, సెక్రటేరియట్, అసెంబ్లీ, హైకోర్టు, ఆల్‌ఇండియా సర్వీసు ఆఫీసర్ల నివాసాలు, గవర్నమెంటు ఉద్యోగుల భవనాలు, సి.ఆర్.డి.యే లాంటి వ్యవస్థలను కూడా నెలకొల్పగలిగారు. సరైన ప్రణాళికలతో విజన్ డాక్యుమెంట్‌ను కూడా సిద్ధపర్చారు. రైతుల దగ్గర తీసుకున్న భూములకు బదులుగా, వారికి కొంత ఏన్యుయిటీ పేమెంట్, నివాసాల కమర్షియల్ ప్లాట్లు, మరికొన్ని సదుపాయాలు కూడా ఇస్తామని అప్పటి చంద్రబాబు ప్రభుత్వం హామీ ఇచ్చింది. అన్ని విధాల రైతులకు భూమిని ఇచ్చిన వారికి లాభం చేకూర్చడానికి రాజధాని నిర్మాణానికి నడుం కట్టి కొంత మేరకు పనులు చేస్తున్నదశలో,2019లో అప్పటి ప్రభుత్వం ఓడిపోవడం వల్ల దిగిపోవల్సివచ్చింది. కొత్త ప్రభుత్వం అమరావతిని రాజధాని కాకుండా మూడు రాజధానుల పథకం అమలు చేయడానికి తలపెట్టడంతో అంతకు మునుపు జరిగిన నిర్మాణాలు ఆగిపోయాయి. కేంద్రవ్యవస్థలు, కార్పొరేట్ సంస్థలు అన్నీ వెనక్కిపోయాయి. రైతులు బజారున పడి అనేక రకాల ఉద్యమాలు చేపట్టారు. ప్రతిపక్షాలు అమరావతిని రాజధానిగా సపోర్టు చేసినా వైయస్‌ఆర్‌సిపి ప్రభుత్వం మూడు రాజధానులకే కట్టుబడి ఉండటమే కాకుండా కోర్టులలో ఈ సందర్భంగా వ్యాజ్యాలను కూడా ఎదుర్కోవలసి వచ్చింది. దానితో రాజధాని వ్యవహారం ముందుకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. 2024 కొత్త ప్రభుత్వం కూటమి ఆధ్వర్యంలో చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావడంతో రాజధాని అమరావతి అనే తేల్చిచెప్పి నిర్మాణాన్ని త్వరితగతిన సాగించడానికి పూనుకున్నారు. అయితే అప్పటి ప్రభుత్వం జరుగుతున్న నిర్మాణాలు ఆపేయడంతో నిర్మాణ దశలో ఉన్న పనులు ఖర్చు మరింతగా పెరిగింది. చాలావరకు డ్యామేజీ అయిన నిర్మాణాల ఖర్చు సహజంగానే ఇబ్బడిముబ్బడి అయింది. ప్రస్తుతం చంద్రబాబు ఎంత వేగంగా రాజధాని నిర్మాణం పూర్తి చేయాలనుకున్నా వనరులను తిరిగి సమకూర్చుకోవడంతోపాటు పెట్టుబడిదారుల నమ్మకాన్ని తిరిగి పొందటం అత్యవసరంగా మారింది. అయిదు సంవత్సరాలలో అతి ముఖ్యమైన నిర్మాణాలు ఛాలెంజీగా మారిపోయాయి. వివిధ మార్గాలలో పనులను చేయసాగుతేనే ఫలితాలు వస్తాయి. జరగాల్సిన పనులు ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలనే స్పష్టమైన ప్రణాళిక మొదటి అవ



సరంగా మారింది. అధికార యంత్రాంగానికి స్పష్టమైన విధుల ఆదేశంతో పాటు ఆర్థిక వనరులు కూడా సమకూర్చాలి. కేంద్రం గ్రాంట్స్ అప్పులు, ఇన్వెస్టర్స్, సహకారం అన్నిట్లోనూ స్పష్టత వచ్చి అమలు చేయగలిగినప్పుడే ప్రభుత్వం రూపకల్పన చేసే రాజధాని నిజరూపంలో,అయిదుసంవత్సరాలలోపు సాక్షాత్కరించే అవకాశం ఉంది.ప్రస్తుతం అర్జెంట్‌గా అమరావతి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఒక రూపంఇవ్వాలి. గవర్నమెంటు కట్టడాలు, నివాస గృహాలు, బిజినెస్ నిర్మాణాలు అందుబాటులోకి తేవాలి. పట్టణం అభివృద్ధిని చూపించే విధంగా త్వరితగతిన ఒక రూపు తేగలిగితే పరిశ్రమలు, వాటంతట అవే వస్తాయి. ఇన్వెస్టర్లకు విశ్వాసం కుదిరితే అమరావతిని వారు తప్పక అభివృద్ధి చేయడానికి నడుం బిగిస్తారు. అయితే కేపిటల్ సిటీ నివాస యోగ్యంగా ఉండటానికి గృహ సౌకర్యం, విద్యా సౌకర్యం, పార్కులు ఆహ్లాదకరమైన వాతావరణం ఒకటేమిటీ అన్నీ ఉండక తప్పదు. ముఖ్యంగా ఉపాధి అవకాశాలు మెండుగా రాజధాని ఇవ్వగలుగుతేనే అమరావతి ప్రయోజనకారిగా ప్రజలందరినీ ఆకర్షిస్తుంది. బహుళ సంఖ్యలో ప్రజలందరూ ఆమోదించినప్పుడు ఆర్థికంగా రాజధాని స్వయం ప్రతిపత్తిని ఏర్పరుచుకోగలుగుతుంది. అనుభవజ్ఞుడైన చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఇవ్వన్నీ రెట్టించిన ఉత్సాహంతో సాధించగలరు. కానీ అధికారుల తోడ్పాటు, ఆర్థిక వసతులు, కేంద్ర ప్రోత్సాహం, న్యాయపరంగా లిటిగేషన్లు ఉత్పన్నం కాకుండా ఉండే అదృష్టం, వేగవంతమైన నిర్మాణాలకు న్యాయనిపుణుల సలహాలు ఉండటం ఒక ఎత్తు. ప్రజలు ఇతోధికంగా ముందుకొచ్చి ఈసారి అమరావతి నిర్మాణం చేజారిపోనివ్వకూడదనే దృఢ సంకల్పంతో చంద్రబాబు ప్రభుత్వానికి అరమరికలు లేకుండా అన్ని విధాలా సహకరించడం మరో ఎత్తుగా భావించాలి. ఈసారి పార్టీ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యకర్తలకు ఆమోదయోగ్యంగా ఉండే కొన్ని ఆచరణాత్మక ఆదేశాలు పార్టీకార్యకర్తల సమావేశంలలో నిజాయితీతోపాటు క్లారిటీతో ఇవ్వగలుగుతున్నారు.కూటమి స్నేహం దృఢతరంగా ఉండేందుకు అందరికృషి అవసరం అని నొక్కి చెప్పడంతోపాటు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కూ, ఆ పార్టీ కార్యకర్తలకు తనతో, పార్టీతో మంచి అవినాభావ సంబంధం ఏర్పరచడంలో కృతకృత్యులయ్యారు. బిజెపి విషయంలో కేంద్రంలోని ముఖ్యనాయకులను తరచూ కలుస్తూ స్నేహ బంధాన్ని దృఢపరుస్తున్నారు.ప్రభుత్వం ఒక గాడిలో పడాలంటే ఏమేమీ కావాల్నో అభ్యర్థించడంతోపాటు ఆ విషయాలను మీడియాపరంగా ప్రజల దృష్టికి తెస్తున్నారు. విభిన్నమైన విషయాల మీద శ్వేతపత్రాలు గణాంకాలతో ప్రజల ముందుకు తేవటం వల్ల, కేవలం మాటలనే విమర్శలుగా మల్చుకోవటం లేదు. అప్పటి అధికార పక్షం చేతల వల్లనే పెక్కు అవరోధాలు అభివృద్ధి పరంగా ఏర్పడ్డాయని సాక్ష్యాధారాలతో ప్రజలకు విషయాలను తేటతెల్లం చేస్తున్నారు. ప్రజల్లో కొన్ని రోజుల తర్వాత సహజంగా రాబోయే ద్వైదీభావాలు ఈ ప్రయత్నాలకు అడ్డుకట్టవేయడానికిఆస్కారం ఉంది. అమరావతి నిర్మాణం పూర్తి కావడానికి కూటమిలోని పార్టీలతోపాటు ప్రతిపక్షం సహజంగానే ఏర్పరిచే అనుమానాలను ఎప్పటికప్పుడు తొలగించుకుంటూ ముందుకు వెళ్తేనే రాజధాని అనుకున్న విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తుంది.కార్యకర్తలు,అధికారంలోకి వచ్చాంగదా అని ప్రత్యర్థుల మీద దాడులు ఎట్టి పరిస్థితులలోనూ తలపెట్టకూడదని హెచ్చరించడం ఒక గొప్ప నాయకుడి లక్షణంగా ఉదహరించక తప్పదు. చట్టప్రకారమే ఏది చేసినా అన్న విధానం స్పష్టపరచటం వల్ల పథ నిర్దేశం చేసినట్లయింది. ఏదో సామెత మాదిరి అసలుపోయి కొసరు మిగలకూడదు. లక్ష్య దృష్టిని మరల్చే ఎత్తుగడలో చిక్కుకోకుండా ఉండటమే నాయకుడి లక్షణం. అధినేతకు సహ కరించడం పార్టీనాయకుల కార్యకర్తల బాధ్యత.నిజంగానే 1995 చంద్రబాబు 2024లో వేగంగా అన్నిరంగాలలోనూ పరిగెత్తుతున్నారు. ఆయన వేగానికి అవరోధాలు కల్పించకుండా అడ్డుపడకుండా ఉంటేచాలు అమరావతి, పోలవరం ప్రాజెక్టులే కాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారతదేశంలో అభివృద్ధి సాధిస్తున్న మొదటి రాష్ట్రాల వరుసలో మున్ముందు నిలపగలరు. సహకరించడం అందరివంతు.ఫలితం బంగారు పళ్లెంలోఎపి ప్రజలకు అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబు వంతు. ●

# విద్యాహక్కు పరిరక్షణ అందరి బాధ్యత

సంగన భట్ల రామ కిష్టయ్య


విద్యను పొందడం మాత్రమే హక్కు కాదు. సరైన ఉపాధ్యాయుడి వద్దవిద్యను అభ్యసించడం కూడాహక్కే. కాలం ఎంతగా మారినా మన సమాజం ఉత్తమ ఉపాధ్యాయులను అధికంగా తయారు చేయలేకపోతుందనేది సత్యం. సాధారణ ఉపాధ్యాయుడు పాఠాల్నిబోధిస్తాడు. మంచి ఉపాధ్యాయుడు వాటిని వివరిస్తాడు. ఉత్తమ ఉపాధ్యాయుడు విశదీకరిస్తాడు. గొప్ప ఉపాధ్యాయుడు స్ఫూర్తిని అందిస్తాడు. గురువులలో బోధనతోనే విద్యార్థులు ప్రపంచాన్ని తెలుసుకుంటారు. ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారు. ప్రపంచంలో సుమారు 80కోట్ల మంది నిరక్షరాస్యులు ఉండగా అందులో 23.8 కోట్ల మంది మనదేశంలోనే ఉన్నట్లు వెల్లడైంది. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ప్రసిద్ధ గురువులు ఉన్నారు. న్యూటన్, పైథాగరస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదలైన వారు ఆదర్శంగా నిలిచారు. విశ్వామిత్రుడు, సాందీపుడు, పరశురాముడు, ఆది శంకరాచార్యులు, ద్రోణాచార్యులు, పరమహంస మొదలైన వారంతా పేరొందిన గురువులు. విద్యఅనే ఆస్తిని సమానంగా పంచగలశక్తి ఒక ఉపాధ్యాయుడికే ఉంది. ప్రజాదరణ, అపారమైన గౌరవం ఉన్న కారణంగానే ఎంతో మంది ఉపాధ్యాయులు నాయకులయ్యారు. వీరిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఒక అధ్యాపకుడు భారతదేశానికి రాష్ట్రపతిగా పనిచేసిన ఘనత ఆయనకే చెల్లింది. ఆయన పుట్టిన రోజును మనదేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటాం. ప్రఖ్యాత శాస్త్రవేత్త అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా పదవీకాలం ముగియగానే చెన్నైలోని అన్నా విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా చేరారు. బోధన చేస్తూనే ఆయన తుదిశ్వాస విడిచారు. యావత్ ప్రపంచానికి ఆయన గొప్ప సందేశాన్ని అందించారు. జ్ఞానసముపార్జన గురువు బోధన వలనే సంపూర్ణంగా సిద్ధిస్తుంది. 'గు' శబ్దంధకారే స్యాత్, 'రు' శబ్దంతి నిరోధతః' అంధకార నిరోధితం గురురీత్య బిదీయతే. అనే ఆర్యుల మాటలను పరికించి చూస్తే 'అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి జ్ఞానమనే కాంతులను వెలిగించే వారినే నిజమైన గురువులుగా భావించవచ్చు. నీతివంతమైన జీవనానికి అలవాటుపడే విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దగలగాలి. సమాజాలు మారొచ్చు. సిద్ధాంతాలు మారొచ్చు. కానీ విద్యార్థి ఉపాధ్యాయుల మధ్య సంబంధం శాశ్వతమైనది.ఈవిషయాన్ని యువ ఉపాధ్యాయులు గుర్తుంచుకోవాలి. విద్యార్థుల భవిష్యత్‌పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.సమాచారం అందివ్వడంతోనే ఉపాధ్యాయుడి పాత్ర ముగియదని నిజానికి ఉపాధ్యాయుడు రకరకాల నైపుణ్యాల్ని విద్యార్థులకు అందించవలసి ఉంటుందని కొఠారి కమిషన్ పేర్కొంది. జాతి నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత కీలకపాత్ర పోషించేది గురువే అవుతాడు. అనేక మంది గురువులు విద్యార్థుల మదిలో ప్రముఖస్థానాన్ని ఏర్పరుచుకున్నారు.తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువుదే అని స్పష్టం చేశారు.ఉపాధ్యాయవృత్తిలో అడుగు పెట్టేవారు తమ వృత్తిని ప్రేమించే లక్షణం కలిగిఉండాలి. తాము భావిపౌరులను తీర్చిదిద్దుతున్నామనే భావన ఉండాలి. విద్యార్థి ఎగిరే గాలిపటమయితే దానికి ఆధారమైన దారం గురువు. ఉపాధ్యాయులు తమ మేధోసంపత్తిని పెంపొందించుకోవాలి. తమ జీవిత కాలంలో కనీసం నాలుగు తరాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. వృత్తి నైపుణ్యాల పెంపు, కంప్యూటర్ వినియోగం, డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను నిర్వహించాలి.బాలబాలికల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషిచేయాలి. ఉపాధ్యాయుడు తన బోధనా పద్ధతుల్ని పునఃసమీక్షించుకొని తదనుగుణంగా విద్యార్థులను నవసమాజానికి అందించాలి. ఒకప్పుడు గుమస్తాలను తయారు చేసే విధంగా విద్యాలక్ష్యం ఉండేది. నేడు సామాజిక ప్రాధాన్యతలు మారిపోయాయి. దేశానికి పరిశోధకులు కావాలి.వ్యక్తుల స్వభావాన్ని, సామర్థ్యాన్ని,వారి భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ప్రవచించిన అబ్దుల్‌కాలం పలుకులకు సార్థకత చేకూర్చాలి. నేటి యువ ఉపాధ్యాయులు అందుకు కంకణబద్ధులై వృత్తిని నిబద్ధతతో నిర్వర్తించాలి. ●

# ఆదాయ అసమానతలు తగ్గేదెన్నడు?



డాక్టర్ ఎనుగొండ నాగరాజనాయుడు

నూటనలభైనాలుగు కోట్ల జనాభాలో 11శాతం ప్రజలు అంటే 16 కోట్ల మంది ప్రజలు పేదరికంలో ఉన్నారని ఒక అంచనా.అయితే మన స్థూల జాతీయోత్పత్తి ప్రకారం తలసరి ఆదాయం 2400డాలర్లు. అంటే సుమారు రెండు లక్షల రూపాయలు. ఆ మేరకు అందరూ దేశంలో ఆదాయాలు పొందడం లేదు. అందుకే 80 కోట్ల మందికి ఉచితంగా ఐదు కిలోల బియ్యం ఇస్తున్నారు. పేదలు అయితేనే కదా. పేదరికం గురించి మాట్లాడే వారే లేరు. పేదరికపు లెక్కలు అసలే లేవు. దేశంలో ఉన్నత ఆదాయ వర్గాల వారికి ఒకే ఒక శాతం దగ్గర 40 శాతంపైగా దేశ సంపద ఉందని మరొక అంచనా. ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారమైతే ఉన్న ఆదాయ వర్గాల 10 శాతం జనాభా దగ్గర 77 శాతం జాతీయ సంపద ఉన్నది. ఆదాయాలు అందరికీ సమానంగా అందడం లేదు. పెరుగుతున్న ఆదాయాలను పేదలు పొందలేకపోతున్నారు. ఇలా పేదలు ఆదాయాసమానతలతో పేదరికంతో నిరుద్యోగంతో ఉన్నది ఎవరు? వెనుకబడిన కులాలే కదా. వారి ఆర్థిక పరిస్థితులు తెలుసుకోవాలంటే కులగణన అవసరమే కదా.లేకపోతే ఆదాయ అసమానతలు పేదరికాన్ని ఎలాతొలగించగలవు. అనేక గణాంక వివరాల ప్రకారం కులసంఘాల ప్రకారం దేశంలో 80శాతం జనాభా ప్రభుత్వ రాయితీలతో అభివృద్ధిలోకి రావాలని తాపత్రయపడుతున్నారు. లోపభూయిష్టమైన వృద్ధి ఫలితం ఇది. ప్రభుత్వ ఉద్యోగాలు గణనీయంగా తగ్గి పోయాయి. పేదరికం పెరిగిపోయింది. కులాల గణాంకాలు లేకపోతే పేదరికం నిరుద్యోగాన్ని అంచనా వేయలేం. చక్ర వ్యూహంలో చిక్కుకున్న అభిమన్యులాగా ప్రభుత్వం గతి ఇటు రాజ్యాంగం అటు ప్రజాస్వామ్యం వైఫల్యంతో దేశంలో 80 శాతం మంది తమను ఆదుకోవాలని అంటున్నారు. ప్రజల్లో ఈ దుస్థితి మార్చాలి. కులం వర్గం ఒకటిగా ఉన్నా మన సమాజాన్ని సమసమజంగా ఎలా మార్చేది? నిలువునా చీలిన సమాజాన్ని సమాంతర పరిచేదెవరు? కులాల సామాజిక ఆర్థికస్థితులు తెలియకుంటే ప్రభుత్వాలు చేపట్టే పథకాలు ఉపాధి అవకాశాలు ఎలా పేదలకు చేరు తాయి. కులగణన ఓబిసి రిజర్వేషన్ పెంపు 2024లోక్‌సభ ఎన్నికల్లో జాతీయ అంశాలుగా మారాయి.కులం అనేది సామాజిక వర్గం.అది వెనుకబడినదైతే ఆర్టికల్ 16(4) ప్రకా రం వెనుకబడిన కులంగా ప్రభుత్వం గుర్తించాలి.ఆర్టికల్ 15(4), 15(5) ప్రకారం సామాజికంగా విద్యాపరంగా వెనుక బడిన వారిని షెడ్యూల్ కులాల,తెగలకన్నా వేరేగా గుర్తించి వారికి ప్రభుత్వాలు సహాయ సహకారాలు అందించి అభివృద్ధి పరచాలి. వెనుకబడిన కులాలను గుర్తించడం లెక్కించడం



రాజ్యాంగ పరిధిలోనిదే అని అనుకొని అభివృద్ధి పథంలో నడిపించాలి. అందుకే కులాల సెన్సెస్ లేదా జనాభా లెక్కలు వారి విద్యాఉద్యోగ ఆదాయ రాజకీయ తదితర అంశాలు పరిశీలనను ఎప్పటికప్పుడు చేయాలి. యాభై శాతం రిజర్వేషన్లకు పరిమితి కావాలా ఎక్కువశాతం జనాభా పేదరికంలో ఉంటే యాభై శాతం రిజర్వేషన్లు పెంచాలి కదా? అందరూ నేడు రాజాజ్యాంగం గురించి మాట్లాడుతున్నారు. భారత రాజ్యాంగంలోని 39వ సూత్రం ప్రకారం పాలకులు పౌరులకు తగిన జీవనాధారం కల్పించాలి.కొందరు మాత్రమే కోటీశ్వరులుగా ఎందుకు మిగిలినారు. నిరుపేదలకు నిరుద్యోగులుగా చాలీచాలని ఆదాయాలతో బతకడమే కష్టంగా ఎందుకు ఉన్నదో తెలుస్తున్నా పాలకులు పట్టించుకోకపోవడం రాజ్యాంగ ఉల్లంఘన కదా? ఆకలి ఎక్కువగా ఉన్న దేశాలలో హంగర్ ఇండెక్స్‌లో 125 దేశాలలో 111వ స్థానం మనది. ప్రభుత్వాలు అన్నివర్గాల వారికి ప్రతినిధులుగా ఉన్నారా? లేదా ధనికులకేనా? అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని భారత రాజ్యాంగంలోని 17వ సూత్రం చెబుతుంది. 23,24 సూత్రాలలో దోపిడీ ఉండకూడదని చెబుతుంటే దేశంలో ఇంత ఆదాయ అసమానతలు ఎందుకు ఉన్నాయి.ఉన్నత ఆదాయ వర్గాలవారి ఒక శాతం జనాభా దగ్గర 40 శాతం పైగా జాతీయ సంపద ఉంటే అల్పాదాయ వర్గాల యాభై శాతం జనాభా దగ్గర 15శాతం జాతీయ ఆదాయం కూడాలేదు. సగం జనాభా పేదరికంలో ఉన్నారు. 47వ సూత్రం ప్రకారం దేశంలో పౌరులందరికీ పౌష్టికాహారం లభించే విధంగా చూసే బాధ్యత ప్రభుత్వానిదే. మనదేశంలో 70 శాతం మంది పౌష్టికాహార లోపంతో ఉన్నారు. పౌష్టిక ఆహార లోపంతో 40 శాతం పిల్లలు బాధపడుతున్నారు. భవిష్యత్తులో వీరు దేనికి ఉపయోగపడతారో తెలియనిస్థితి. దీనికి అంతా కారణం ఆదాయ అసమానతలు. సంపద కొంత మంది చేతుల్లో కేంద్రీకరణ జరగడం, ఆదాయ అసమానతల రీత్యా 146 దేశాలలో మనదేశం 123వది. ప్రజల కనీస అవసరాలని తీర్చే విధంగా పాలన చేసేదే రాజ్యం.కులమతాలకు తావులేని వాదంప్రజలు నిర్ణీత ప్రాంతం ప్రజానాయకులు ప్రభుత్వ యంత్రాంగం పరిపాలన ఇంతేకదా స్టేట్ అంటే. స్టేట్ అంటే నిర్దిష్ట సమాజ రాజకీయ వ్యవస్థ పరిపాలన విధానాలు చట్టాలద్వారా అందరికీ క్షేమం అందించేదే రాజ్యం పరిపాలన ఎలా చేయాలనేదే ముఖ్యం అంటు రాచరిక వ్యవస్థకు ఇటు కమ్యూనిస్టు వ్యవస్థకు మధ్యమార్గమే ఇప్పటిప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ. ఇదే నేడు మనుగడలో ఉంది.లాభాన్ని ఉద్దేశించి ప్రభుత్వాలు ఎప్పుడూ పెట్టుబడులుపెట్టవు. ఉద్యోగాలు కల్పించేందుకు ఆదాయాలు పెరిగేందుకు ఆర్థిక వృద్ధి సాధించేందుకు సంక్షేమ రాజ్యాన్ని సాధించేందుకు మాత్రమేనని పాలకులు గమనించాలి.ఇలా శతాబ్దాలుగా ప్రభుత్వాలు తమ దిశ దశ మార్చుకుంటూ ప్రజలను కాపాడుకుంటూ సంక్షేమ రాజ్యాంగా మారాయని మరువరాదు. పాలకులు ఎప్పుడూ ప్రజల కోసం పనిచేయాలి.బడుగు,బలహీన వర్గాలుగా ఎవరున్నారో అనేది తెలుసుకోవాలంటే కులగణన తక్షణ అవసరం. అప్పుడు పేదలేవరో తెలుస్తుంది. తద్వారా ఉత్పత్తి పద్ధతులు ఎంపిక చేయాలి. ఆ విధంగా పెట్టుబడులు పెట్టాలి. తద్వారా ఆదాయ కల్పనలు జరగాలి. అదే సంక్షేమ రాజ్యం. ●

# ప్రైవేటు రంగంలో 100% రిజర్వేషన్లు!



## వెంటనే పోస్టు కూడా డిలిట్ చేసిన కర్ణాటక సిఎం

**బెంగళూరు, జులై 17:** కర్ణాటకలో అన్ని గ్రూప్ సి, గ్రూప్ డి పోస్టుల్లో ప్రైవేటు కంపెనీలతో సహా రాష్ట్రంలో నూరుశాతం రిజర్వేషనన్లు అమలు చేస్తామని ప్రకటించి సోషల్‌మీడియా ఖాతాలో పోస్టుపెట్టిన ముఖ్యమంత్రి సిద్దరామయ్య వెను వెంటనే ఆ పోస్టును డిలిట్‌చేసారు. అయినా కూడా ఆపోస్టు భారీగా వైరల్ అయిపోయింది. ప్రైవేటు సంస్థల్లో రిజర్వేషన్లు 70శాతానికి పరిమితిచేస్తామని, మేనేజ్‌మెంట్ కాని స్థాయి పదవుల్లో 50శాతం, మేనేజ్‌మెంట్ స్థాయి ఉద్యోగులకు 50శాతం వంటివి అమలుచేస్తామని కార్మిక మంత్రి సంతోష్ లాడ్ వివరణ ఇచ్చారు. మేనేజ్‌మెంట్ స్థాయిలో రిజర్వేషన్లు 50శాతానికి అమలుచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇక ఇతర కోటాలో 70శాతం వరకూ రిజర్వేషన్లు అవసరం అవుతాయని చెపుతున్నారు.

ఈరిజర్వేషన్ పూల్‌లో అర్హులైన అభ్యర్థులు లభించనిపక్షంలో రాష్ట్రం బయటినుంచి తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కన్నడిగుల్లో నిపుణులైన వారు లభించనిపక్షంలో ఔట్‌సోర్సింగ్‌లో నియమించుకోవచ్చన్నారు. స్థానికులకే ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలన్నదే తమ అభిమతమని అన్నారు. నిపుణులైన ఉద్యోగులకోసం ప్రత్యేకచట్టం తీసుకునిరాను న్నట్లు తెలిపారు. కర్ణాటకలో నిపుణులైన ఉద్యోగులు ఉన్నారని, మంచి ప్రతిభ కలిగిన ఉద్యోగులున్నారని, అనేక ఇంజనీరింగ్‌కళాశాలలు కూడా ఉన్నాయని, వైద్యకళాశాలలు, అంతర్జాతీయ స్కూళ్లు ఎన్నో ఉన్నాయన్నారు. అందువల్లనే మేం స్థానికులకు 70శాతం రిజర్వేషన్ అమలుచేయాలనికోరుతున్నట్లు తెలిపారు. ప్రతిభ అందుబాటులో లేనిపక్షంలో వారు బయటినుంచి ఎలాగూ తీసుకుంటారని కార్మిక మంత్రి చెప్పారు. ముందురోజు సిద్దరామయ్య 100శాతం రిజర్వేషన్ ప్రకటిస్తామని ఎక్స్‌లో ప్రకటించారు.

కేబినెట్ సమావేశంలోనే కన్నడిగులకు నూరు శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని చట్టం తీసుకువచ్చేందుకు ఆమోదం లభించిందని, కేటగిరీ, సీ, డి గ్రేడ్ పోస్టుల్లో అన్ని ప్రైవేటు పరిశ్రమల్లో ఈ రిజర్వేషన్ అమలుచేయాల్సి ఉంటుందని తెలిపారు. కన్నడిగులు తమ సొంత రాష్ట్రంలో సంతోషకరమైన జీవనం సాగించాలన్నదే తమ అభిమతమని అన్నారు. కన్నడ భూమిలో ఉపాధికోసం వెంపర్లాడాల్సి పరిస్థితి రాకూడదన్నారు. అయితే బిజినెస్ లీడర్లు మాత్రం ఈ విధానంపై తీవ్ర వ్యతిరేకత చూపించారు. ఐటి రంగంపరంగా బెంగళూరు క్యాపిటల్‌గా నడుస్తోంది. అత్యంత నిపుణులైనవారికి మినహాయింపు ఉండాలని పారిశ్రామికవేత్త కిరణ్ మజుందార్‌షా అన్నారు. కిరణ్‌మజుందార్‌షా కంపెనీ రిజిస్టరు కార్యాలయంలో బెంగళూరు ఎలక్ట్రానిక్స్ నగరంలో ఉంది. 800 ఎకరాల విస్తీర్ణంలోని టెక్నాలజీ హబ్‌లో ఉంది. ఇక్కడే విప్రో,ఇన్ఫోసిస్; టెక్‌మ్‌ఈంద్ర మరికొన్ని సంస్థలున్నాయి. బయోకాన్ పరిశ్రమలో 16,500 మందికిపైగా పనిచేస్తున్నారు. కర్ణాటక అసోచామ్ కోఛైర్మన్ ఈ నిర్ణయం హ్రస్వదృష్టితో కూడుకున్నదని గేలిచేసారు.



## నా కొడుకు తప్పు చేసి ఉంటే ఉరి తీయండి

### కర్ణాటక మాజీ మంత్రి రేవణ్ణ

**బెంగళూరు, జులై 17:** 'నా కొడుకు తప్పు చేసి ఉంటే ఉరి తీయండి' అంటూ శాసనసభలో మాజీ మంత్రి, జెడిఎస్ నేత రేవణ్ణ విరుచుకు పడ్డారు. ప్రతిపక్షనేత అశోక్ వాల్మీకి కార్పొరేషన్‌కు సంబంధించిన అవినీతి కేసును విచారిస్తున్న సిట్ అధికారుల తీరుకు, ప్రజ్వల్ రేవన్న కేసులో సిట్ ప్రవర్తించిన విధానాన్ని పోల్చారు. ఇదే సందర్భంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రిజ్వాన్ అర్షద్, నారాయణస్వామి, నరేంద్రస్వామి తదితరులు అదేం చిన్న కేసా? అంటూ మండిపడ్డారు. ఒకానొక దశలో మహిళ మర్యాద వెనక్కొస్తుందా అంటూ ప్రశ్నించారు. కోట్ల రూపాయలు అవినీతి ఉంటే కట్టించవచ్చు అన్నారు. ఇదే సందర్భంలో రేవన్న జోక్యం చేసుకుని తన పేరు ప్రస్తావించారని, తాను మాట్లాడాలంటూ అభ్యంతరం తెలిపారు. తన కుమారుడు తప్పు చేసి ఉంటే ఉరి తీయనీ, డిజి ఆఫీసులో ఓ మహిళ చేత ఫిర్యాదు రాయించారని ఆరోపించారు. పోలీసు అధికారుల పట్ల అనుచితంగా మాట్లాడారంటూ అధికార పక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో మరోసారి సభ గందరగోళమైంది.

## పోలీస్ స్టేషన్‌లోనే తల్లికి నిప్పంటించిన తనయుడు



**లక్నో, జులై 17:** ఆస్తి తగాదాల నేపథ్యంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఒక వ్యక్తి అక్కడ తన తల్లికి నిప్పంటించాడు. షాకైన పోలీసులు మంటలు ఆర్పి ఆమెను కాపాడేందుకు ప్రయత్నించారు. అయితే తీవ్రంగా కాలిన గాయాలైన ఆ మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. ఉత్తరప్రదేశ్‌లోని ఆలిగఢ్‌లో ఈ సంఘటన జరిగింది. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో భూమి వివాదం నేపథ్యంలో ఒక కుటుంబం ఖైర్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుంది. ఒక మహిళ, ఆమె కొడుకు ఒక పక్కకువెళ్లారు. ఆమహిళ తన ఒంటిపై పెట్రోలు పోసుకుంది. లైటర్‌తో నిప్పంటించుకుంటానని బెదిరించింది. కాగా పోలీసులు ఆమహిళప్రయత్నాన్ని అడ్డుకునాను. ఆమె చేతిలోని లైటర్‌ను లాక్కోగా కిందపడింది.

అయితే మొబైల్ ఫోన్‌లో విడియో రికార్డుచేస్తున్న మహిళ కుమారుడు వెంటనే కిందపడిన లైటర్‌తీసుకున్నాడు. ఆ లైటర్‌తో తన తల్లికి నిప్పంటించాడు. మంటల్లో ఆమె కాలుతుండటాన్ని మొబైల్‌ఫోన్‌లో రికార్డు చేసాడు. మరోవైపు ఇది చూసి పోలీసులు షాక్ అయ్యారు. మంటల్లో కాలుతున్న ఆమహిళను కాపాడేందుకు ప్రయత్నించారు. గోనెసంచులు కప్పి, మట్టిచల్లి మంటలు ఆర్పివేసారు.

40శాతం కాలినగాయాలయిన ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆ మహిళ మరణించింది. మృతురాలిని హేమలతగా పోలీసులు గుర్తించారు. తల్లికి నిప్పంటించిన 22 ఏళ్ల కుమారుడు గౌరవ్‌ను అరెస్టుచేసారు. ఈ సంఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్‌ప్రాంగణంలోని సిసిటివిల్లో రికార్డయిన విడియో క్లిప్ సోషల్‌మీడియాలోవైరల్ అయింది.

# ఉద్యోగాలకోసం తొక్కిసలాట



**ముంబయి, జులై 17:** ఉద్యోగాలకోసం నిర్వహించిన రిక్రూట్‌మెంట్ డ్రైవ్ తొక్కిసలాటగా మారింది. 2216 ఉద్యోగాలకోసం 25వేల మంది అభ్యర్థులు హాజరుకావడంతో ముంబయిలో ఎయిర్ ఇండియా ఆవరణ మొత్తం తొక్కిసలాటగా మారింది. వీరందరిని నియంత్రించేందుకు ఎయిర్ ఇండియా ఎయిర్‌పోర్టు సర్వీసెస్ లిమిటెడ్ సిబ్బంది ఎంతో సతమతం అయ్యారు. భారత్‌లోని మేజర్ ఎయిర్‌పోర్టుల్లో గ్రౌండ్ హ్యాండ్లింగ్ సేవలు ఈ కంపెనీ అందిస్తున్నది.

అభ్యర్థులు ఒకరినొకరు తోసుకుంటూ ఫారం కౌంటర్లవద్దకు చేరుకోవడం కనిపించింది. అభ్యర్థులు నీరు ఆహారం లేకుండా గంటలకొద్దీ వేచి ఉండేపరిస్థితి ఏర్పడింది. విమానాల్లోకి లగేజి, కార్గో లోడింగ్ అన్‌లోడింగ్ సేవలు అందిస్తుంది. బ్యాగేజి బెల్ట్‌లు, ర్యాంప్ ట్రాక్టర్లను కూడా ఈ సిబ్బంది నిర్వహిస్తారు. ప్రతి విమానానికి కనీసం ఐదుగురు లోడర్లు అవసరం అవుతారు. లగేజి,కార్గో, ఆహారసరఫరాకోసం వీరిని నియమిస్తారు. ఎయిర్‌పోర్టు లోడర్లకు 20 వేలనుంచి 25 వేలు ఉంటుంది. ఓవర్‌టైమ్ అలవెన్సులు అన్నీ కలుపుకుంటే 30 వేలవరకూ ఉంటుంది. విద్యార్హతలు కేవలం బేసిక్ అర్హతలుంటే చాలు. అయితే అభ్యర్థుల మంచి శారీరక దారుఢ్యంతో ఉండాలి. అయితే ఈ పోస్టులకు డిగ్రీ హోల్డర్లు, పిజి హోల్డర్లు కూడా హాజరయ్యారు. గతవారంలోనే గుజరాత్ బారుచ్ జిల్లాలోని అంక్లేశ్వర్‌లో ఉద్యోగార్థులకోసం నిర్వహించిన ఇంటర్వ్యూలకు వందలాది మంది తోసుకుని రావడం విడియోలు వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఒకప్రైవేటు సంస్థలో పది ఉద్యోగలకు 1800 మంది అభ్యర్థులు దరఖాస్తుచేసుకున్నారు. అయితే ముంబయి తొక్కిసలాటపై ఎయిర్ ఇండియా ఇప్పటివరకూ స్పందించలేదు. ఇదే అదనుగా దేశంలో నిరుద్యోగ సమస్య ఎంతగా పెరిగిందో అర్థం అవుతోందంటూ విపక్ష ఎంపిలు, విపక్ష మంత్రులు మండిపడుతున్నారు. బిజెపి హయాంలో నిరుద్యోగం ఎంత ప్రబలిపోయిందో తెలుస్తోందని దేశవ్యాప్తంగా ఇదే తీరును మోడీ ప్రభుత్వం అమలుచేయాలని చూస్తున్నదంటూ విమర్శలతో ధ్వజమెత్తారు.

# యుపి సిఎం, డిప్యూటీ సిఎం మధ్య విభేదాలు!



**లక్నో, జులై 17:** సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం ఉత్తరప్రదేశ్‌లోని బిజెపి యూనిట్‌లో లుకలుకలు బయటపడుతున్నాయి. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, డిప్యూటీ సిఎం కేశవ్ ప్రసాద్ మౌర్యకు మధ్య బేదాభిప్రాయాలు ఉన్నాయంటూ కొంతకాలంగా వార్తలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బిజెపి జాతీయాధ్యక్షుడు జెపి నడ్డాతో కేశవ్‌ప్రసాద్ ఢిల్లీలో ఒంటరిగా భేటీ అయ్యారు. వీరి భేటీ ఈ ఊహాగానాలకు మరింత ఊతమిస్తోంది. అంచనాలకు భిన్నంగా ఇటీవల లోక్‌సభ ఫలితాలు వెలువడ్డాయి. దీంతోపాటు రాష్ట్రంలో త్వరలో ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో నడ్డాతో కేశవ్ ఒంటరిగా ఢిల్లీలో సమావేశం కావడం చర్చకు దారి తీసింది. గంటపాటు జరిగిన ఈ భేటీలో 10 అసెంబ్లీ స్థానాల్లో జరగనున్న ఉప ఎన్నికలపై నేతలు చర్చించినట్లు తెలుస్తోంది. ఈ భేటీలో సిఎం పదవిలో మార్పు గురించి ఎలాంటి చర్చ జరగలేదని సమాచారం. అయితే ఉప ఎన్నికల అనంతరం యోగి ఆదిత్యనాథ్ మంత్రివర్గంలో మార్పులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి కొన్ని స్థానాల్లో పరాజయం పాలైంది. దీనికి యోగి పనితీరు కూడా ఒక కారణమని పార్టీ నేతలు విమర్శించారు. బిజెపి అతి విశ్వాసమే ఓట్లు కోల్పోయేలా చేసిందని యోగి ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. యుపి బిజెపి చీఫ్ భూపేంద్రచౌదరి కూడా నడ్డాతో విడిగా సమావేశమైనట్లు సమాచారం. పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలను తొలగించేందుకు కృషి చేయాలని నడ్డా సూచించినట్లు వర్గాల పేర్కొన్నాయి. యుపి బిజెపి యూనిట్‌లోని అంతర్గత విభేదాలు బయటకురావడంతో ప్రతిపక్ష సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ విమర్శలు గుప్పించారు. కాషాయ పార్టీ అంతర్గత విభేదాల ఊబిలో చిక్కుకుపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల గురించి ఆలోచించడం మానేసింది అని విమర్శించారు.

# పూజా ఖేడ్కర్ ఇంటిపైకి బుల్డోజర్

## అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు

**ముంబయి, జులై 17:** అధికార దుర్వినియోగం, యూపిఎస్సీకి తప్పుడు అఫిడవిట్ సమర్పించారన్న ఆరోపణలతో మహారాష్ట్రకు చెందిన ట్రెయినీ ఐఎఎస్ పూజా ఖేడ్కర్ వివాదంలో చిక్కుకున్నారు. తాజాగా పుణెలోని ఆమె కుటుంబం నివాసం బయట ఉన్న అక్రమ నిర్మాణాలపై పుణె మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు చేపట్టింది. ఆ ఇంటికి ఆనుకుని ఉన్న నిర్మాణాలను బుల్డోజర్‌తో కూల్చివేసింది. ఇందుకు సంబంధించిన పిఎంసి ఇప్పటికే నోటీసులు ఇచ్చినా ఆ కుటుంబంనుంచి ఎలాంటి స్పందనా రాలేదని అధికారులు వెల్లడించారు. పుణెలో బ్యూరోక్రాట్‌గా పదవిని దుర్వినియోగం చేయడం, ఇతర డిమాండ్లతో కొద్దిరోజుల క్రితం ఖేడ్కర్ పేరు వార్తల్లోకి ఎక్కింది. ఆమె తన ప్రైవేట్ ఆడి కారుకు సైరన్, మహారాష్ట్ర ప్రభుత్వ స్టిక్కర్, విఐపి నంబర్ ప్లేట్లను అనుమతి లేకుండా వాడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీంతో ఆమెను మహారాష్ట్ర ప్రభుత్వం వాసిమ్‌కు బదలి చేసింది.

వాస్తవానికి ప్రొబెషన్‌లో ఉండే జూనియర్ అధికారులకు ఈ సౌకర్యాలు లభించవు. ఇక ఆ వివాదం తర్వాత నుంచి ఆమెకు సంబంధించి రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. తన దివ్యాంగ ధృవీకరణకు చూపిన పత్రాల్లో కూడా అవకతవకలు ఉన్నట్లు సమాచారం. ఆమె చూపిన ఓ పత్రాల్లో ఇంటి చిరునామా కాకుండా ఓ ఫ్యాక్టరీ అడ్రెస్ ఉన్నట్లు తాజాగా బయటకు వచ్చింది.

సదరు ఇంజనీరింగ్ కంపెనీ స్థానిక పురపాలక సంఘానికి రూ.2.7 లక్షల పన్నులు బకాయి ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే పుణె కలెక్టర్ సుహాస్ దివాసె తనను వేధిస్తున్నారని ఖేడ్కర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాసిమ్‌లోని పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఆమె తండ్రి దిలీప్ ఖేడ్కర్‌పై కూడా ఆరోపణలు వస్తున్నాయి.

ఆయన మహారాష్ట్ర ప్రభుత్వం పనిచేసిన సమయంలో ఆదాయానికి మించిన ఆస్తుల్ని కూడబెట్టారని వాటి సారాంశం. ప్రస్తుతం ఈ వ్యవహారంలో అవినీతి నిరోధక సంస్థ ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించింది.

# యేడాదికి రెండుసార్లు సిబిఎస్‌ఇ పరీక్షలు!

**న్యూఢిల్లీ,జులై 17:** సిబిఎస్‌ఇ పది, 12వ తరగతి బోర్డుపరీక్షలను ఏడాదికి రెండుసార్లు నిర్వహించేలా కేంద్ర విద్యాశాఖ కొంతకాలంగా ముమ్మర కసరత్తుచేస్తోంది. 2025-26విద్యాసంవత్సరం నుంచే ఈ సరికొత్త విధానాన్ని అమలుచేసేలా వ్యూహరచన చేయాలని ఇప్పటికే సిబిఎస్‌ఇని కోరింది. ఈ క్రమంలోనే 12వ తరగతి పరీక్షలపై త్వరలోనే ఒక నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం మార్చిలోఒకసారి, జూన్‌లో రెండోసారి నిర్వహించే అంశాన్ని కేంద్రం పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం. ఏడాదిలో రెండుసార్లు బోర్డుపరీక్షలనునిర్వహించే అంశంపై పాఠశాలల ప్రిన్సిపాళ్లతో సిబిఎస్‌ఇ విస్తృత చర్చలు జరిపింది. ఇందులో సెమిస్టర్ విధానంపై చర్చించగా దానిపైఏకాభిప్రాయం కుదరలేదు. ఎప్పటిలాగే ఫిబ్రవరి మార్చిలో 12వ తరగతి విద్యార్థులకు బోర్డుపరీక్ష నిర్వహించి ఆ తర్వాత జూన్‌లో మరోసారి అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. ఈ సిఫారసులను కేంద్ర విద్యాశాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 12వ తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి మార్చిలో బోర్డు పరీక్షలు నిర్వహిస్తూ మేనెలలో ఫలితాలు విడుదలచేస్తున్నారు. ఆ తర్వాత విద్యార్థులు ఏదైన ఒక సబ్జెక్టులో మాత్రమే మార్కులను పెంచుకునేందుకు సప్లిమెంటరీ పరీక్షలు రాయవచ్చు.

పాస్‌కాని కంపార్ట్‌మెంట్ విద్యార్థులకు సప్లిమెంటరీ రాసే విధానం ఉంది. ఇపుడు కొత్త విధానం అమలుకువస్తే మార్చిలో పరీక్షలురాసిన విద్యార్థులు జూన్‌లోమరోసారి అన్ని పరీక్షలు రాసేందుకు వీలుంటుంది. అయితే అదిపూర్తిగా విద్యార్థుల ఐచ్ఛికమే కానీ తప్పనిసరేంకాదట. ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశపరీక్ష జెఇఇ మాదిరిగానే విద్యార్థులు తమ ఉత్తమ స్కోరును ఎంచుకునే అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తోంది. రెండోసారి అన్నిపరీక్షలు కాకుండాతమకు మార్కులు తక్కువ వచ్చిన ఒకటో, రెండోపరీక్షలు కూడా రాసుకునే వెసులు బాటు ఇస్తారని అంచనా.సిబిఎస్‌ఇ బోర్డు పరీక్ష లను సంస్కరించడం ఇదితొలిసారేమీ కాదు. 2009లో పదో తరగతికి సిసిఇవిధానంప్రవేశపెట్టారు. 2017లో దీన్నిఎత్తివేసి మళ్లీ పాతవిధా నమే అమలుచేసారు. కొవిడ్‌సమయంలోనూ 10,12 తరగతుల వార్షిక పరీక్షలను రెండుసార్లు నిర్వహించి తిరిగి పాతపద్ధతినే కొనసాగిస్తున్నారు.



భారీ వర్షాలతో గోరక్‌పూర్‌లోని పలు ప్రాంతాలు వరదనీటిలో మునిగిన దృశ్యం

# పూరీలో నేడు తెరుచుకోనున్న రహస్య గది

## తాత్కాలిక స్ట్రాంగ్ రూంకు సంపద తరలింపు

**భువనేశ్వర్, జులై 17:** ఒడిశాలోని పూరీ శ్రీక్షేత్ర రత్న భాండాగారం రహస్య గది తలుపులు గురువారం తెరుచుకోనున్నాయి. ఇందుకు ఉదయం 9.15 నుంచి 12.15 గంటల వరకు శుభముహూర్తంగా నిర్ణయించారు. దీంతో దేశమంతా ఇప్పుడు ఆసక్తిగా చూస్తోంది. శ్రీక్షేత్ర కార్యాలయంలో భాండాగారం అధ్యయన సంఘం అధ్యక్షుడు జస్టిస్ బిశ్వనాథ్ రథ్ నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. సమావేశం అనంతరం జస్టిస్ రథ్, ఆలయ పాలనాధికారి అరవింద పాడి విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 14న భాండాగారంలోని తొలి రెండు గదుల్లో ఉన్న పురుషోత్తముని సంపద బయటకు తీసి తాత్కాలిక స్ట్రాంగ్‌రూంకు తరలించాం. ఇదంతా వీడియోగ్రఫీ చేయించాం. ఈ నెల 18న రహస్య గదిని తెరిచి, అందులోని సంపదను మరో తాత్కాలిక స్ట్రాంగ్‌రూంలో భద్రపరుస్తాం. అనంతరం ఈ భాండాగారాన్ని పురావస్తు శాఖకు మరమ్మతుల నిమిత్తం అప్పగిస్తాం. పనులు పూర్తయ్యాక సంపదనంతా మళ్లీ రహస్య గదికి తెచ్చి, ఆభరణాల లెక్కింపు చేపడతామని వెల్లడించారు. రహస్య గది తెరుస్తున్న కారణంగా శ్రీక్షేత్రంలోకి గురువారం ఉదయం నుంచి భక్తుల ప్రవేశాన్ని నిలిపివేసినట్లు ఆలయ పాలక మండలి ప్రకటించింది.

# హర్యానాలో అగ్నివీర్‌లకు 10% రిజర్వేషన్



## సిఎం నాయబ్‌సింగ్ సైనీ

**చండీఘడ్, జులై 17:** హర్యానాలోని పోలీస్, మైనింగ్ గార్డు ఉద్యోగాల్లో అగ్నివీర్‌లకోసం పది శాతం ఉద్యోగాలు రిజర్వుచేస్తున్నట్లు ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ ప్రకటించారు. అగ్నిపథ్ స్కీంపై కేంద్రం, విపక్షాలమధ్య నడుస్తున్న వివాదం నేపథ్యంలో బిజెపి పాలిత రాష్ట్రాలు అగ్నివీర్‌కు రిజర్వేషన్లప్రకటిస్తున్నాయి. వచ్చే అక్టోబరులోనే రాష్ట్రం ఎన్నికలకు వెళుతున్నందున ప్రభుత్వం ఇప్పటినుంచే ఓటర్లను ఆకర్షించే కార్యక్రమాలు ప్రారంభించింది. 2022లో ప్రారంభించిన అగ్నిపథ్ స్కీంతో స్వల్పకాలింగా సాయుధ బలగాల్లోకి అభ్యర్థులుప్రవేశించే వీలుంటుంది. 17.5 నుంచి 21 ఏళ్ల వయసువారు నాలుగేళ్ల కాలానికి మిలిటరీలో పనిచేసే వీలు కలుగుతుంది. అయితే సైనికాధికారుల విచక్షణమేరకు వీరిలో 25శాతం మందిని 15ఏళ్లపాటు కూడా కొనసాగించుకోవచ్చు. మిగిలినవారికి ఆర్థిక ప్యాకేజిని ప్రకటించి పంపిస్తారు. ఈ పథకం కింద రిక్రూట్ అయినవారిని అగ్నివీర్‌లని పిలుస్తారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఈ పథకంపై అనవసర రాద్ధాంతం చేస్తోందని నిపుణులైన యువతకోసం ప్రధానిమోడీ అన్ని వర్గాలతో చర్చలు జరిపి ఈ పథకం ప్రారంభించారని అన్నారు.

గ్రూప్‌సి, గ్రూప్‌డి పోస్టుల్లో మరో మూడేళ్ల వీరికి వయోపరిమితి సడలింపులు కూడా ఇస్తున్నట్లు తెలిపారు. అయితే మొదటి బ్యాచ్ అగ్నివీర్‌లకు ఐదేళ్లపాటు వయోపరిమితి సడలింపు ఉంటుందనికూడా సైనీచెప్పారు. ఒక అగ్నివీర్‌కు ప్రైవేటు కంపెనీ 30 వేల వరకూ జీతం చెల్లిస్తుంటే ప్రభుత్వం ఆ కంపెనికి 60వేల వరకూ వార్షిక సబ్సిడీ అందిస్తుందని సీఎం తెలిపారు. వివిధ కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు, విభాగాలుకూడా మాజీ అగ్నివీర్‌లను ఎంపికచేసుకునేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు.

# అమెరికాలో భారత రాయబారిగా వినయ్‌క్వాత్రా




**న్యూఢిల్లీ,జులై 17:** రిటైర్డ్ దౌత్యవేత్త వినయ్ క్వాత్రాను కేంద్ర ప్రభుత్వం అమెరికా తదుపరి రాయబారిగా నియమించింది. అతిత్వరలోనే అమెరికా అధ్యక్ష ఎన్నికలకు వెళుతున్న తరుణంలో కొత్తరాయబారి నియామకం రెండుదేశాలమధ్య దౌత్యబంధాన్ని మరింత పెంచుతుందని భారత్ విశ్వసిస్తోంది. ఈనెలలోనే వినయ్‌క్వాత్రా భారత విదేశాంగశాఖ కార్యదర్శిగా పదవీ విరమణచేసారు. ఆయన్ను ఇపుడు కొత్త అమెరికా రాయబారిగా నియమించడంవల్ల అమెరికాలో నవంబరు ఎన్నికల తర్వాత నాయకత్వ మార్పు వస్తే రెండుదేశాలమధ్య సంబంధాలను పటిష్టంచేయడంలో క్వాత్రా కీలకంగా వ్యవహరించగలరని కేంద్రం అంచనా వేస్తోంది.

గడచిన రెండు దశాబ్దాలుగా భారత్, అమెరికాలు ఎంతో సన్నిహిత సంబంధాలతో కొనసాగుతున్నాయి. గత ట్రంప్, ప్రస్తుత బైడెన్ హయాంలో కూడా మంచి సంబంధాలే నడిచాయి. అంతేకాకుండా అమెరికాలో 2019లో నిర్వహించిన ర్యాలీలో ఆనాటి అధ్యక్షుడు ట్రంప్‌తోపాటు మోడీ కూడా పాల్గొన్నారు. గతంలో చైనా రాయబారిగా కూడా పనిచేసారు. విదేశాంగశాఖ కార్యదర్శిగా పదవీ విరమణచేసిన తర్వాత ఫ్రాన్స్ రాయబారిగా కూడా పనిచేసారు. ప్రస్తుత అమెరికా రాయబారి తరన్‌జిత్ సింగ్ సంధు తన పదవీకాలం జనవరిలోనే పూర్తిచేసుకోవడంతో ప్రస్తుతం ఖాళీగా ఉంది. అందుకే కేంద్రంతక్షణమే ఈ ఖాళీని భర్తీచేసింది.

# ధోవతి, తలపాగాతో వచ్చిన రైతును అడ్డగించిన మెట్రోమాల్ సెక్యూరిటీ


## సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దిగివచ్చిన మేనేజ్‌మెంట్



**బెంగళూరు,జులై 17:** మెట్రోపాలిటన్ నగరంలో పంచెచొక్కా కండువాతో వచ్చిన ఒక వృద్ధరైతును మాల్ నిర్వాహకులు సిబ్బంది లోపలికి ప్రవేశించకుండా నిలిపివేసారు. కేవలం పంచకట్టుకుని వచ్చినందుకే ఈ రైతును నిలిపివేసారని నెటిజన్లు తీవ్ర విమర్శలతో ధ్వజమెత్తారు. జిటి మాల్‌కు వచ్చిన ఆ రైతు తన కుమారుడితో కలిసి సినిమా చూడాలని వచ్చాడు. అయితే సెక్యూరిటీ గార్డులు ఆతడి ధోతీ చొక్కాలను చూసి లోనికి అనుమతించలేదు. పంచెలుకట్టుకున్నవారిని అనుమతించవద్దని మేనేజ్‌మెంట్ నిబంధనలు ఉన్నాయని, లోనికి వెళ్లాలంటే ప్యాంట్లు వేసుకుని రావాల్సిందేననిసెక్యూరిటీ గార్డులు స్పష్టంచేయడం మరింత విడ్డూరంగా ఉంది. అయితే ఈ విడియోలు వైరల్ కావడంతో సెక్యూరిటీ సిబ్బంది రైతు ఆతని కుమారుడికి క్షమాపణలు చెప్పారు. సోషల్ మీడియాలోకూడా అనేకమంది మేనేజ్‌మెంట్‌పై ధ్వజమెత్తారు.

ఒక వయోవృద్ధుడిపట్ల ఇదేనా మేనేజ్‌మెంట్ అనుసరించే వైఖరి అంటూ నిప్పులు చెరిగారు. రైతు సంఘాలుకూడా జిటిమాల్ ఎదుట బుధవారం ఉదయం భారీ ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. మాల్ నిర్వాహకులపై పోలీపులు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో వేలాదిగా రైతులు ఉద్యమిస్తారని రైతునేత కురుబురు శాంతకుమార్ స్పష్టం చేసారు. అలాగే బెంగళూరులోని రాజాజినగర్ స్టేషన్‌లో తలపాగా చుట్టుకుని వచ్చిన ఒక రైతును మెట్రో రైలు సిబ్బంది అడ్డగించారు. అప్పుడు కూడా విడియోలు వైరల్ కావడంతో తర్వాత ఆ రైతును ప్లాట్‌ఫామ్‌పైకి అనుమతించారు.

# కేశవ స్వామి ఆలయములో తులసి దళ అర్చన



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం నిడమర్రు గ్రామంలో నడి వీధిలో ఏం చేసి ఉన్న మూలవిరాట్ శ్రీదేవి భూదేవి సమేత కేశవ స్వామి ఆలయములో ఆశాడ శుద్ధ తొలి ఏకాశి పర్వదినం పురస్కరించుకుని నిడమర్రు గ్రామం లో గ్రామాభివృద్ధి నిమిత్తం విశేష తులసి దళ అర్చన నిర్వహించడం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ అర్చకత్వములో విశేష తులసి అర్చన గ్రామ లో ఉన్న భక్తులుమహిళలు భక్తి శ్రద్ధలతో తులసీదల అర్చనలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో స్వామి వారికి విశేష పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు తొలి ఏకాదశి తో పండగలు ప్రారంభమవుతాయని ఏకాదశి పండుగలను తీసుకు వస్తుందని ప్రజలు పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆ కేశవ స్వామి కరుణాకటాక్షం ఎల్లవేళలా ప్రజలకు ఉంటుందని శ్రీనివాస్ శర్మ అన్నారు



పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త



# మండలాధికారిని రేవు మింగేసిందా...?

- నరసాపురం పంటు కథ
- ఎంపీడీవో ప్రాణం మీదకు తెచ్చింది
- ఏలూరు కాలువలో తీవ్రంగా గాలింపు
- ఒత్తిడి కారణమని కుటుంబ సభ్యుల ఆరోపణ
- బాధ్యులను వదిలేది లేదని ఎమ్మెల్యే నాయకర్ హెచ్చరిక

నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం ఎంపీడీవో మండవ వెంకటరమణ మూడు రోజుల నుండి కనబడడం లేదు. ఒక రకంగా ఆయన సూసైడ్ లెటర్ కూడా ఉండటంతో అనుమానం మరింత బలమైంది. తన పుట్టినరోజు నాడే తన చావు రోజు కూడా అని పెట్టిన మెసేజ్ ఎంపీడీవో ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని భావిస్తున్నారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ రికార్డులు తీసుకుని హుటాహుటిని రమ్మని మండల అధికారులకు ఆదేశించారు. ఇంకో వైపు ఏలూరు కాలువలో ముమ్మరంగా ఆయన బాడీ కోసం వెతుకుతున్నారు. కుటుంబ సభ్యులు మాత్రం ఆయన కనబడకుండా పోవడానికి రేవు బకాయిలు దానిపై ఆయన మీద జరిగిన ఒత్తిడి కారణమని ఆరోపిస్తున్నారు. వైసిపి మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు రేవు పాట దారు చక్రావధాన్ల చిన్న రెడ్డప్ప దవేజీలపై వారు తీవ్ర ఆరోపణలు కూడా చేశారు. ఏప్రిల్ ఒకటి నుండి రోజువారి పాట మీద తీసుకున్న సొమ్మును దవేజీ దాదాపు 55 లక్షలు కట్టకపోవడంతో ఈ సమస్యకు ప్రధాన కారణంగా కనబడుతోంది. 2024 మార్చి 31 వరకు ఉన్న రేవు పాట సొమ్మును దవేజీ చెల్లించారు. అయితే ఆ తరువాత పాట ఖరారు కాకపోవడంతో రేవు కమిటీ వారు తిరిగి ఆయనకే రోజుకి ఒక లక్ష 2908రూపాయలకు రోజువారి పద్ధతిపై ఇచ్చారు. ఏప్రిల్ తర్వాత ఎన్నికలు రావడం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పదవులు మారడం ఈ నేపథ్యంలో దవేజీ బకాయి చెల్లించలేదు. బకాయిలు మొత్తం చెల్లిస్తానని ఎండిఓ కు హామీ ఇస్తూ వచ్చారు. రేవు ఈ రెండు పరిషత్తులుకు సంబంధించిన ఆర్థిక వ్యవహారం కావడంతో ఆయనపై ఒత్తిడి పెరిగింది. 55 లక్ష వరకు బాకీ ఎలా పెట్టావని జిల్లా పరిషత్ అధికారుల నుండి కూడా ఆయనకు తీవ్రమైన ఒత్తిడి రావడంతో మనస్థాపానికి గురయ్యారు. ఎండిఓ వచ్చే సంవత్సరం మార్చి నెలలో రిటైర్ అవుతారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఓ కుమారుడు సింగపూర్లో పనిచేస్తున్నారు. నిజాయితీకి మారుపేరుగా ఉన్న వెంకటరమణారావు ఈ బకాయి ఒత్తిడిని తట్టుకోలేకపోయారు. పది రోజులు సెలవు పెట్టి పదో తేదీన ఇంటికి వెళ్లారు. 16వ తేదీన పని మీద బయటకు వెళుతున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లారు. ఈరోజు వరకు మళ్ళీ ఇంటి ముఖం చూడలేదు. మచిలీపట్నం రైల్వే స్టేషన్ వద్ద ఆయన స్కూటర్ ఆచూకీ దొరికింది. భార్యకు మెసేజ్ పెట్టడం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు లేఖ రాయడం ఆయన ఆత్మహత్య చేసుకునే ఉంటారని బలంగా నమ్ముతున్నారు. ఆయన ఫోన్ ఏలూరు కాలువ వద్దకు వచ్చాక డిస్కనెక్ట్ అయింది. అంటే ఆ కాలువలో ఉరికి ఆత్మహత్య చేసుకున్నారా...? అనే కోణంలో పోలీసులు వాటర్ పొక్లిండర్ తో చెక్ చేయిస్తున్నారు. బుధవారం సాయంత్రం వరకు ఎటువంటి బాడీ కనబడలేదు. కాలువ పోటుగా ఉండటం గుర్రపు డెక్కతో నిండి ఉండటంతో వెతుకులాట కూడా కష్టంగానే ఉంది. ఇది ఇలా ఉండగా ఎంపీడీవో మరణం పై ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ స్పందించారు. కుటుంబానికి అండగా ఉంటాం అన్నారు. బాధ్యులను వదిలేది లేదని కేసు పెడతామని స్పష్టం చేశారు. నరసాపురం రేవు పాట తాలూకు నగదు వ్యవహారం గతంలో కూడా ఒక ఎంపీడీవోను మింగేసింది. ఇప్పుడు ఈయన రెండోవారా...?. ఆయన ప్రాణంతో కానీ నిర్జీవంగా గాని దొరికితే తప్ప ఈ ప్రశ్నకు బదులు దొరకదు.





### ఎంపీడీవో కు అండగా ఉంటాం


**రేపు పాట దారుడుపై కేసు పెడతాం**
**ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్**

నర్సాపురం జనసేన పార్టీ కార్యాలయం లో స్థానిక శాసనసభ్యులు జనసేన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మీడియా సమావేశంబుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ రేవు పాట దారుడు ప్రభుత్వానికి కట్టవలసిన 55 లక్షల రూపాయలు కట్టవలసి ఉన్నది ఎంపీడీవో 20వ తారీకు దాకా సెలవు మీద వెళ్లారు ఈ 55 లక్షల ఒత్తిడి మేరకే ఆయన మిస్సింగ్ అయ్యారని పలువురు భావిస్తున్నారని ఆయన అన్నారు ఎంపీడీవో వెంకటరమణ కు మేము అండగా ఉంటాం. మీరు ఎటువంటి ఇబ్బందులు పడకుండా మేము చూసుకుంటాం అవసరమైతే ముఖ్యమంత్రి తో మాట్లాడి మీ సమస్యను పరిష్కరిస్తామని ఆయన మీడియా సమావేశంలో వెల్లడించారు. పాట అయిపోయినా రోజువారి పాట గా మాజీ శాసనసభ్యులు ముదునూరి ప్రసాద్ రాజు అనుచరుడు రెడ్డప్ప చిన్నదవేజి కి ఇచ్చారు.ఎవరైతే సమన్వయ కమిటీ అని పెట్టి వారికి ఇచ్చారు 55 లక్షలు ప్రభుత్వానికి రావలసిన సొమ్మును ఆ సమన్వయ కమిటీ గాని లేదా పాట దారుడు గాని చెల్లించాలి లేని పక్షంలో వీరందరిపై కేసు వేస్తామని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ హెచ్చరించారు.ఎంపీడీవో వెంకటరమణ ఎక్కడ ఉన్న మేమంతా మీకు అండగా ఉంటాం అని ఎమ్మెల్యే బొమ్మిడి అన్నారు ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జి ఆకన చంద్రశేఖర్ వలవల నాని కొల్లాటి గోపికృష్ణ నిప్పులేటి తారకరామారావు పోలిశెట్టి సాంబ గ్రంధి నాని మరియు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు .

### విచారణకు పవన్ ఆదేశం

రేవు వ్యవహారం ఎంపీడీవో మిస్సింగ్ వ్యవహారాలపై ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. ఎంపీడీవో వ్యవహారంలో రేవు బకాయిలు ఆ తర్వాత జరిగిన సంఘటనలపై పూర్తి సమాచారం కోరారు.





## నియోజకవర్గ ప్రజలే నా కుటుంబం–మంత్రి రామానాయుడు.

### - రాష్ట్రంలోనే ఓట్ల శాతం లో రెండో స్థానం లో నిలిచినందుకు అభినందన.



ప్రభాతవార్త పాలకొల్లు పాలకొల్లు నియోజకవర్గ ప్రజలందరూ నా కుటుంబం గా భావించి రాత్రింబవళ్లు సేవకునిగా పనిచేస్తున్నందువల్లనే ప్రజల ప్రేమానురాగాలు పొందగలిగానని ఇది నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధికంగా 69.30 శాతం ఓట్లతో విజయం సాధించి రెండో స్థానంలో నిలిచినందుకు బుధవారం పాలకొల్లులో ఎన్డీఏ నాయకులు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మంత్రి రామానాయుడును మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, నాయకులు జీవి, పెచ్చెట్టి బాబు, ఉన్నమట్ల కబర్ధి, మహమ్మద్ జానీ,కడలి గోపి, పీతల శ్రీనివాస్, పొట్నూరి శ్రీనివాస్, దీప్తి అప్పారావు తదితరులు పూలమాల వేసి సత్కరించారు. మంత్రి రామానాయుడు కేకు కోసి అందరికి పంచారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు

## పారిజాతగిరిలో తొలి ఏకాదశి పూజలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవస్థానం బుధవారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేశారు. జంగారెడ్డిగూడెం తరంగిణి వారు ఆలయంలో విష్ణు సహస్రనామ పారాయణ చేశారు. ఆలయ అర్చకులు నల్లూరి రవికుమారాచార్యులు స్వామివారిని ప్రత్యేక పూలతో అలంకరించారు. భక్తులు జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని కానుకలు, మొక్కుబడులు తీర్చుకున్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు తెలిపారు.



## ఏలూరు రేంజ్ డి ఐ జి అశోక్ కుమార్ ను కలిసిన కృష్ణజిల్లా ఎస్పీ గంగాధరరావు



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త : ఏలూరు రేంజ్ డి ఐ జి వి జి అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, కృష్ణా జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రెడ్డి గంగాధరరావు బుధవారం ఏలూరు రేంజ్ డిఐజి జి వి జి అశోక్ కుమార్ ను,హృదయపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు

## మంత్రి సారధి నీ కలిసిన చింతమనేని

నూజివీడు,జూలై17 ప్రభాతవార్త: నూజివీడులోని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పార్ధసారథి కార్యాలయమునందు , దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకరరావు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గంలో ని రోడ్లు , తమ నియోజకవర్గంలోని గృహ నిర్మాణ అంశాలకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ అంశాలపై మంత్రి పార్థసారథి సానుకూలంగా స్పందించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దెందులూరు నియోజకవర్గానికి అన్ని విధాలుగా తోడ్పాటు చేసి, అభివృద్ధి పథంలో కలిసి పని చేద్దామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతమనేని ప్రభాకరరావు తో పాటు దెందులూరు, నూజివీడు నియోజకవర్గం కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భూసరాజుపల్లి గురుకుల పాఠశాలను

### ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే బాలరాజు

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త : బుట్టాయిగూడెం మండలంలోని భూసరాజుపల్లి ఏ పి టి డబ్ల్యు ఆర్ బాలికల పాఠశాల,కళాశాల ను బుధవారం మధ్యాహ్నం భోజన సమయంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆకస్మిక తనిఖీ చేశారు.ఎమ్మెల్యే తరగతి గదులు, వంటశాలను పరిశీలించి,భోజనం మెనూ ప్రకారం పెట్టాలని, ఏవైనా అవకతవకలు వచ్చిన జాగ్రత్తగా గా పని చేయాలనీ సూచించారు. పాఠశాల,కళాశాల లో ఉన్న పలుసమస్యలపై ఐ టి డి ఏ పి ఓ తో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. కాపలా సిబ్బంది కి కావలిసిన షెల్టర్ ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సొంత నిధులతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు.



## విద్యుత్ వినియోగదారులు కు విజ్ఞప్తి,

### తూర్పు తాళ్లు ప్రాంతంలో పవర్ కట్

ప్రభాతవార్త నరసాపురం :గురువారం నాడు నరసాపురం 132 కె వి సబ్స్టేషన్ నుండి తూరుపుతాళ్ళు 33/11 కె వి సబ్స్టేషన్ వరకు ట్రీ కటింగ్ వర్క్ చేయబడును. నరసాపురం మండలం లో గల ప్రాంతాలు తూరుపుతాళ్ళు , పెదమైనవానిలంక ,వేములదీవి ,బియ్యపుతిప్ప , చినమైనవానిలంక ,పసలదీవి ,లింగబోయినచర్ల చామకూరివారిపాలెం మోడీ మరియు కె పి పాలెం సబ్ స్టేషన్ పరిలోని కె పి పాలెం గ్రామాలలో ఉదయం 07:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు విద్యుత్ నకు అంతరాయము ఏర్పడును .కావున విద్యుత్ వినియోగదారులు సహకరించ వలసిందిగా నరసాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. సురేష్ కుమార్ తెలియజేసియున్నారు.

**ప్రభాతవార్తకు విలేకరులు కావలెను**

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు తాడేపల్లిగూడెం ఆచంట పెనుగొండ పెదవేగి భీమడోలు గణపవరం ఆకివీడు పోలవరం చింతలపూడి లింగపాలెం మొగల్తూరు బుట్టాయిగూడెం దెందులూరు పెంటపాడు మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

## సిసి రోడ్డు కు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆరిమిల్లి



అత్తిలి – జులై 17 ( ప్రభాత వార్త ):తణుకు మండలం వేల్పూరు గ్రామంలో శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ విష్ణు ప్రియా నగర్ నందు సిసి రోడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వేల్పూరు గ్రామంలో 15 వ ఆర్థిక సంఘం నిధుల నుండి 60 లక్షల రూపాయల సిసి రోడ్డులు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. రాబోవు రోజుల్లో నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో రోడ్డ లు, డ్రైనేజి నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. వేల్పూరు గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో మంజూరు అయిన పనులను మాజీ మంత్రి కారుమూరి దుర్మార్గంగా వ్యవహరించి నిలిపివేసారని అన్నారు. పంచాయితీ ల నిధులను మళ్లించి పూర్తిగా నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీ కి దక్కుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి చొరవతో దాదాపు 200 కోట్లు విడుదల చేయడం జరిగిందని చెప్పారు. పవన్ కళ్యాణ్ సారథ్యంలో గ్రామాలలో రోడ్డ లు, డ్రైనేజి లు నిర్మించి ఇంటింటికి మంచి నీటి సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. తణుకు నియోజకవర్గం లో అన్ని గ్రామాలను అభివృద్ధి చేసుకొనే విధంగా ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విశ్వనాథం కృష్ణవేణి , వైస్ ప్రెసిడెంట్ గుణ్ణం రాజారావు, మాజీ ఏ ఎం సి చైర్మన్ చిట్టూరి సునంద,మాజీ వైస్ ప్రెసిడెంట్ రెడ్డి నరేంద్ర ప్రసాద్, బిజెపి తణుకు కన్వీనర్ అయినంపూడి శ్రీదేవి, తణుకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పితాని మోహన్, తణుకు మండలం జనసేన అధ్యక్షుడు చిక్కాల వేణు, వేల్పూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రెడ్డి కేశవరావు, తణుకు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వల్లూరి మోహన్, మాజీ వైస్ ప్రెసిడెంట్ సప్పరపు నాగేశ్వరరావు, గుత్తుల రంగారావు, వేల్పూరు టిడిపి, జనసేన ,బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## ఎరుకుల కులస్తుల హక్కుల సాధన కోసం కృషి చేయాలి.

### సంఘ రాష్ట్ర కమిటీ కార్యదర్శి నరసింహమూర్తి వెల్లడి.

ఉండి .జులై 17. ప్రభాత వార్త.: ఎరుకల కులస్తుల హక్కుల సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏపీ ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర కమిటీ కార్యదర్శి కుతాడి నరసింహమూర్తి అన్నారు. మండల కేంద్రమైన కాళ్ల లో ఏపీ ఎరుకుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏపీ ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర కమిటీ కార్యదర్శి కుతాడి నరసింహమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర నాయకులు పాలపర్తి శ్రీనివాసరావు, పి.వి గాయత్రి,పాలపర్తి శ్రీనివాస చక్రవర్తి పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఏకలవ్య జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొర్ల రామకృష్ణ మాట్లాడుతూ ఎరుకల కులస్తులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలన్నారు. ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ సంఘాల సమైక్య వ్యవస్థాపకులు సోడదాసి గంగయ్య మాట్లాడుతూ ఐక్యంగా హక్కుల కోసం పోరాడాలన్నారు.దళిత నాయకులు బందా పండు, పిట్టా కృపా వరం,మర్రి కృపాదానం,ఎరుకల కులస్తులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఈ సమావేశంలో పలువురు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర మహిళా కమిటీ జాయింట్ కార్యదర్శి కుతాడి లావణ్య, జిల్లా జాయింట్ సెక్రెటరీ సాలా శీను బాబు, కాళ్ళ మండల అధ్యక్షులు నలబ శ్రీను, మండల కార్యదర్శి కుతాడి సత్యనారాయణ, మండల జాయింట్ సెక్రెటరీ బండి వెంకటేశ్వర్లు,మండల నాయకులు కుతాడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## రమ్యశ్రీ కి 'సుభాష్' స్కాలర్ షిప్ అందించిన కేంద్ర మంత్రి వర్మ



భీమవరం జులై 17 ప్రభాతవార్త :గణపవరం మండలంకు చెందిన అల్లూరి జయా రమ్యశ్రీ కి ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం సంబంధించి ఫీజును పార్లమెంట్ కన్వీనర్ పేరిచర్ల సుభాష్ కేంద్ర మంత్రివర్యులు భూపతి రాజు శ్రీనివాస వర్మ చేతుల మీదగా ఇవ్వడం జరిగింది. గతంలో 600 మార్కులు గాని 577 మార్కులు సాధించిన మండలంలో ప్రథమ స్థానం సాధించిన రమ్యశ్రీ ని భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అభినందించారు. అదేవిధంగా రానున్న రోజుల్లో రమ్యశ్రీ విద్యకు దాతలు తోడ్పాటు అందిస్తారని అన్నారు.

## ఆరిమిల్లి కి సమస్యల వెల్లువ.



అత్తిలి – జులై 17 ( ప్రభాత వార్త ):తణుకు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం నుంచి పలువురు తమ సమస్యలను శాసన సభ్యులు ఆరి మిల్లి రాధాకృష్ణ దృష్టికి తీసుకువచ్చి వినతులు అందచేశారు. ఆయా విభాగాల అధికారులతో మాట్లాడి వెంటనే వారి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని శాసన సభ్యులు ఆదేశించారు. తణుకు మండలం వేల్పూరు గ్రామంలో డంపింగ్ యార్డ్, గోస్తనీ నది ని శాసన సభ్యులు రాధాకృష్ణ పరిశీలించారు. తణుకు పట్టణం పాతవూరులో నెలకొన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని తొలి ఏకాదశి సందర్భంగా దర్శించి అక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజలలో రాధాకృష్ణ పాల్గొన్నారు.

## మదన గోపాలస్వామి కి గోదానం



అత్తిలి – జులై 17 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం బల్లిపాడు మదన గోపాల్ స్వామి వారి ఆలయంలో తోలి ఏకాదశి పర్వదినం సందర్భంగా విత్తంశెట్టి వెంకట సత్యనారాయణ , శ్రీదేవి , నాగ వెంకట సత్య ప్రకాష్ గీతాశ్రీ దంపతులు ఆర్థికసాయంతో స్వామి వారికీ గోవును విరాళంగా అందచేశారు. గో పూజ కార్యక్రమంలో గారపాటి ధర్మయ్య , బాబ్జి ఆకుల రామచంద్రరావు , కసిరెడ్డి అప్పారావు , అత్తిలి టీడీపీ నాయకులు పాల్గొన్నారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి హరి గోపినాధ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

## ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి



పెనుమంట్ర, జూలై–17, ప్రభాతవార్త: పెనుమంట్ర, పెనుగొండ మండలాల నుండి ఆశా వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణను పోడూరు మండలం కొమ్ముచిక్కాల ఆయన స్వగృహంలో కలసి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆచంట, ఉండి, పాలకొల్లు కు చెందిన నాయకులు, ఆశా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దిగుపాటి జ్యోతి, సిఐటియు.మండల. నాయకులు వెంకటేశ్వరావు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పి రత్న కుమారి, పార్వతి, గంగ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలను దర్శించిన ఎమ్మెల్యే బాలరాజు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు బుధవారం బుట్టాయగూడెంలోని గంగానమ్మ తల్లి ఆలయాన్ని, కుమ్మరిగట్టు గ్రామంలోని శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, మండల అధ్యక్షుడు మెట్ట బుచ్చిరాజు, పలువురు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

ప్రభాతవార్త ఏలూరు :రానున్న రెండు రోజుల్లో ఏలూరు జిల్లాలో పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకుని, క్షేత్రస్థాయి సిబ్బంది ముఖ్యంగా కుకునూరు, వేలేరుపాడు తహశీల్దార్లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడేప్పుడు చెట్లు,టవర్స్,పోల్స్, పొలాలు,బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదు. సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందండి.

## యువతకు ఉచిత శిక్షణ....

ఏలూరు,. ప్రభాతవార్త . జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్థానిక డి. యల్.టి. సి సహాయ సంచాలకులు ఎస్. ఉగాది రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి కౌశల్ వికాశ్ యోజన క్రింద "ఫీల్డ్ టెక్నీషియన్–ఎయిర్ కండిషనర్" కోర్సు లో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. పదో తరగతి ఆ పైన ఉత్తీర్ణులైన వారు 18 నుంచి 35 ఏళ్ల లోపు వారు అర్హులని తెలిపారు. చివరి తేదీ 20-07-2024. వివరాలకు:9493482414. నెంబర్లను సంప్రదించవచ్చున్నారు.

## వరాల వెంకన్నకు విశేషం పూజలు





అత్తిల. – జులై 17 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఈడూరు గ్రామం లోగల వరాల వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక అభిషేకాన్ని నిర్వహించారు. 7 వందల లీటర్లు ఆవుపాలు , 10 లీటర్లు పెరుగు , 7 కేజీల ఆవునెయ్యి , 7 కేజీల పసుపు , 7 కేజీల తేనే , 7 కేజీల పసుపు , 7 కేజీల కుంకుమ , 7 కేజీల తెల్ల ఆవాలు , 7 కేజీల వట్టి వేళ్ళ తో ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో అభిషేకం చేసారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. అత్తిలి రైల్వే స్టేషన్ రోడ్ లోగల బాలాజీ వేంకటేశ్వరస్వామి వారికీ తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా విశేష అభిషేకాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ , సూర్య ఆధ్వర్యంలో పూజలు జరిపారు. అత్తిలి వేణుగోపాల్ స్వామి వారి ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక అభిషేకాన్ని నిర్వహించారు.. ఆలయ అర్చకులు వాడపల్లి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందచేశారు. బల్లిపాడు గ్రామం లో గల మదన గోపాల స్వామి వారి ఆలయం లో పెద్దింటి పురుషోత్తమాచార్యులు , సత్యనారాయణాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక అర్చనలు జరిపారు. ఆలయ కమిటీ వారు ప్రసాద వితరణ జరిపారు.

## నరసింహ స్వామి కి ప్రత్యేక అర్చనలు.



అత్తిలి – జులై 17 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం గుమ్మంపాడు శ్రీ హరి ప్రహ్లాదపురం లో గల సుబ్రహ్మణ్యేశ్వర గో మహాలక్ష్మి సమేత నారికేళ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయం లో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామి వారికీ ప్రత్యేక అభిషేకం , తులసీదళ అర్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన నిర్వాహకుడు పూలవర్తి రవీంద్ర ఫణి గోపాల్ అద్వర్యం లో అర్చకులు శ్రీహరి గోపాల్ పూజాదికాలు జరిపారు. ఆలయ చైర్మన్ గిరిజ , మలకపాటి విశ్వభారతి పూర్ణిమ అద్వర్యం లో భక్తులకు అన్నదానం జరిపారు.

## ఆనందంగా కొయ్యే సుందరరాజు జన్మదిన వేడుక



భీమవరం జులై 17 ప్రభాతవార్త : శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు కుమారుడు కొయ్యే సుందర్ రాజు జన్మదినం బుధవారం స్నేహితులు, అభిమానులు మధ్య ఆనందంగా జరిగింది. ఈ సందర్భంగా దళిత బహుజన జేఏసీ స్టేట్ ప్రెసిడెంట్ కోనా జోషఫ్ జిల్లా ప్రెసిడెంట్ ఈది రవి కుమార్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందెల జార్జ్ గారు జేఏసీ లీకల సెల్ కందికట్ల నాగరాజు, వల్లూరి రత్నరాజు సందీప్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## అనుమతి ఉన్న పాయింట్ల నుంచి ఇసుక రవాణా చేసుకోవాలి

### డిఎస్పి సురేష్ కుమార్ రెడ్డి



జీలుగుమిల్లి–ప్రభాతవార్త : అనుమతి ఉన్న స్టాక్ పాయింట్ల నుంచి ఇసుక రవాణా చేసుకోవాలని పోలవరం డి.ఎస్.పి సురేష్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన స్థానిక సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుకను సమీప వాగుల నుంచి రవాణా చేస్తే కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేస్తామని తెలిపారు. రానున్న వరదలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. గంజాయి, మద్యం, ఇసుక అక్రమ రవాణాపై చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డి.ఎస్.పి వెంట జీలుగుమిల్లి సిఐ క్రాంతి కుమార్, జీలుగుమిల్లి ఎస్సై చంద్రశేఖర్, టీ నర్సాపురం ఎస్ ఐ మహేష్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఈనెల 28 వరకు జనసేన సభ్యత్వ నమోదు

## జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ బర్మా

నూజివీడు, జూలై17 ప్రభాతవార్త: జనసేన పార్టీ అధినేత , రాష్ట్ర డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నూజివీడు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బర్మా ఫణి బాబు ఆధ్వర్యంలో జూలై 18వ తేదీ గురువారం నుండి ఈనెల 28వ తేదీ వరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం పై సమావేశం నిర్వహించబడుతుంది అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు చేసే వాలంటీర్లతో ప్రత్యేక సమావేశం జూలై 18వ తేదీ అనగా గురువారం ఉదయం 10 గంటలకు జరుగుతుందన్నారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బర్మా ఫణి బాబు ప్రారంభిస్తారని నూజివీడు పట్టణంలోని బంగినపల్లి తోటలో ఉన్న తమ కార్యాలయానికి జనసేన నాయకులు కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## మంత్రి నిమ్మలను కలిసిన ఎస్పీ

### అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టండి - మంత్రి రామానాయుడు



ప్రభాతవార్త పాలకొల్లు :పాలకొల్లులో బుధవారం రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను ఆయన కార్యాలయంలో పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీగా ఈరోజు బాధ్యతలు స్వీకరించిన అద్నాన్ నయీం అస్మీ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతల గురించి చర్చించారు.

## అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టండి - మంత్రి రామానాయుడు

ప్రభాతవార్త పాలకొల్లు : పాలకొల్లు నియోజకవర్గం లో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో జరిగే అభివృద్ధి పనులపై సంబంధిత అధికార యంత్రం ప్రత్యేక దృష్టి పెట్టాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన పాలకొల్లులో బుధవారం అసంపూర్తి దశలో నిలిచిన గౌడ శెట్టిబలిజ కళ్యాణ మండపం భవనం, ముస్లిం షాది ఖానా తో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనమును కూటమి నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయా భవనం ల వద్ద చేపట్టే పనుల ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఆయన కార్యాలయంలో ఆర్ అండ్ బి శాఖ ఇంజనీరింగ్ అధికారులతోనూ సమీక్ష చేశారు. నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణాలు జరిగేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరారు. ఉదయం నుంచి రాత్రి వరకు పలు కార్యక్రమాలతో బిజీగా ఉన్న మంత్రి రామానాయుడును పెద్ద సంఖ్యలో ప్రజలు కలుసుకుని సమస్యలను విన్నవించారు. పలువురు ఆయనను కలిసి పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## గిరిజన సంక్షేమానికి కృషి చేస్తాం

### - రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల ...



ప్రభాతవార్త పాలకొల్లు : జగన్ ఐదేళ్ల పాలనలో ఎస్టీల సంక్షేమం, అభివృద్ధిని పట్టించుకోకుండా ఎస్టి కార్పొరేషన్ నిధులను పక్కదో పట్టించారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన నెలరోజుల్లో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నుంచి బయటపడేలా కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు వెళ్తున్నారన్నారు. పాలకొల్లు గాంధీ బొమ్మల సెంటర్లో గిరిజన హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఏకలవ్యుని జయంతి సందర్భంగా జరిగిన వేడుకల్లో మంత్రి రామానాయుడు పాల్గొని ఏకలవ్యుని విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఎస్టి నాయకులు సభ్యులతో కలసి మంత్రి కేకున కట్ చేసి అందరికీ తినిపించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఏకలవ్య అంటే నాకు వ్యక్తి గతంగా అభిమానం,స్ఫూర్తి దాయకం, అందరికీ ఆరాధ్య దైవమని అన్నారు. గురువు లేకపోయినా అర్జునుడుకి మించి విలువిద్య నేర్చుకున్నారని, ఆయన ఏకసంధాగ్రాహి అని, యువత గ్రహించాలన్నారు. గురువర్యులు ద్రోణాచార్యులు బ్రొటనవ్రేలు అడిగితే తనకు భవిషత్ ఉండదు అని తెలిసికూడ బ్రొటనవ్రేలు కోసి ఇచ్చి గురు భక్తి చాటిన త్యాగధనుడు, ఆదర్శనీయులు ఏకలవ్య అని అన్నారు.ఏకలవ్య విగ్రహానికి యస్టీ నాయకులు, సభ్యులు సహకారంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆనాడు పాలకొల్లు నడిబొడ్డున ఏకలవ్య విగ్రహం ఏర్పాటు చేసుకున్నామని, అందరికీ స్ఫూర్తి దాయకమని అన్నారు.జగన్ హయాంలో యస్టీ సంక్షేమానికి ఏమి చేయలేదని, యస్టీ కార్పొరేషన్ కు కేటాయించిన నిధులు కూడా పక్కదారి పట్టించారన్నారు.యస్టీ కార్పోరేషన్ ద్వారా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించి యస్టీ కుటుంబాలు అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఏటా ఏకలవ్యుని జయంతి ఉత్సవాలు పాలకొల్లులో ఘనంగా జరుపు కుంటున్నామన్నారు. గిరిజన తండాలు, పట్టణ, గ్రామాలలో గిరిజన కుటుంబాల అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రత్యేక దృష్టి పెట్టనున్నామన్నారు.యస్టీ యువతకు విద్య, ఉపాధి, ఉద్యోగ కల్పనకు యన్డి ఏ ప్రభుత్వం అన్ని సంక్షేమ అభివృద్ధికి కార్యక్రమాలు కల్పిస్థామని యస్టీ సోదర, సోదరీమణులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కుల వృత్తులు చేసుకునేవారికి ప్రభుత్వపరంగా సాయం అందించి, వారి కుటుంబాలు సమాజంలో గౌరవంగా జీవించేలా చర్యలు తీసుకుంటా మని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, జీవి, పేచ్చెట్టి బాబు, ఉన్నమట్ల కబర్ధి, రాష్ట్ర ఎస్టీ సెల్ సెక్రెటరీ జె.వెంగలయ్య, జిల్లా ఎస్టీ సెల్ నాయకులు కూతాడ శ్రీనివాస రావు, సాల మల్లేశ్వర రావు, జి. తంభి, సాల నరసయ్య, బండి పెద్దిరాజు, గిరిజన సభ్యులు, తెలుగు దేశం,బిజెపి, జనసేన పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నిడమర్రు లో శిథిలమైన ఆయుష్ ఆస్పటల్



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండల కేంద్రంలో ఆయుష్హాస్పిటల్ లో డాక్టరు లేకపోవడంతో శిధిలావస్థకు చేరుకున్నది.గత 80 సంవత్సరాల నుండి ఆయుర్వేదం హాస్పటల్ ఉండేది రాను రాను ఆయుష్ హాస్పటల్ గా మార్చారు గతంలో ఆయుష్ హాస్పటల్ శిధిలం అవ్వడంతో ఆ స్థలంలో పంచాయతీ అధికారులు గ్రామ మంచినీటి ట్యాంకును నిర్మించారు ప్రభుత్వఆయుష్ శాఖ హాస్పటల్ కు విధులు ఏడు లక్షల రూపాయలు మంజూరు చేయడంతో హాయ్ సుభవను నిర్మించడం జరిగినది అప్పటి ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు ప్రారంభించారు. తరువాత కొంతకాలం గడిచిన తర్వాత లేకపోవడంతో హాస్పటల్ మూసివేయడం జరిగినది ప్రస్తుతానికి శిథిలావస్థలో ఎక్కడ ఉన్నది గ్రామంలో చుట్టుపక్కల గ్రామాల వారు ఆయుష్ ఆస్పట ల్ వినియోగించుకునేవారు హాస్పిటల్లో మూసివేయడంతో హాస్పిటల్ కి వచ్చే రోజులు నిరుత్సాహం పందుతున్నారు ఎప్పటికైనా ఆయుష్ శాఖ వారు డాక్టర్ను పెట్టి హాస్పటలను పునర్ ప్రారంభం జరిపించాలని గ్రామస్తులు కోరుతున్నారు

## త్యాగానికి, శౌర్యానికి ప్రతీక కాషాయ జండా



జీలుగుమిల్లి, జూలై–17, ప్రభాతవార్త: జాతీయ జీవనానికి, భారతీయ సంస్కృతికి, త్యాగానికి, శౌర్యానికి ప్రతీకగా నిలిచిన భగవద్వీజాని (ఆర్ఎస్ఎస్–కాషాయ జండా) అని, దేశ ప్రజలలో దేశభక్తి ,జాతీయతను పెంపొందిస్తూ నిరంతరం శ్రమిస్తున్నదని విశ్వహిందూ పరిషత్తు ప్రాంత కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్ అన్నారు. బుధవారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జీలుగుమిల్లి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం నందు గురు పూజోత్సవం జిల్లా ఆర్ఎస్ఎస్ సంఘ్ చాలక్ గద్దమునుగు సత్యనారాయణ (దత్తుడు) అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా తనికెళ్ల సత్య రవికుమార్ పాల్గొని మాట్లాడారు. తొలుత భరతమాతకు భగవధ్వజానికి పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కోలా ధర్మరాజు, చాత్రాతి ప్రసాద్, పసుపులేటి కృష్ణమోహన్, కోరుకొండ రామకృష్ణ, కంచర్ల పాండు, కక్కిరాల అప్పారావు, రేపాక గోపాలం, దార మధు, తనికెళ్ల సర్వేశ్వరరావు, కస్తూరి చిరంజీవి, వేధుల జనార్ధన రావు తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామివారి ఆలయంలో అభిషేక క్రతువు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణం బుట్టాయగూడెం రోడ్డులో వేంచేసియున్న రుక్మిణి సత్యభామ సహిత వేణుగోపాలస్వామివారి ఆలయంలో బుధవారం తోలి ఏకాదశి పర్వదినం సందర్భంగా అర్చక స్వాములు అష్టోత్తర శత కలశ అభిషేక క్రతువు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూలతో అలంకరించారు. ఆలయం వద్ద 108 వైష్ణవ దివ్యక్షేత్రాల చిత్రపటం ఏర్పాటు చేసి, 108 హారతులు, 108 రకాల ప్రసాదాలు నివేదిన చేశారు. భక్తులు విష్ణు సహస్రనామ పారాయణ చేశారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## జంగారెడ్డిగూడెం డివిజన్ ఫొటోగ్రాఫర్స్ నూతన కార్యవర్గం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం డివిజన్ ఫొటో, వీడియో మిక్సింగ్ యూనియన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి, యూనియన్ అభివృద్ధికి తాను ఎల్లప్పు&ఉపడూ సహాయ, సహకారాలు అందిస్తానని నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు వెంకటరెడ్డి తెలిపారు. యూనియన్ సర్వసభ్య సమావేశం బుధవారం స్థానిక ధర్మన్న భవనంలో జరిగింది. సమావేశంలో డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం ఎన్నిక జిల్లా అధ్యక్షుడు అమీర్ బాషా, జిల్లా కోశాధికారి మూర్తి రాజు, ఎస్.ప్రదీప్‌కుమార్‌లు పర్యవేక్షణలో జరిగింది. సమావేశానికి డివిజన్‌లోని వివిధ ప్రాంతాల నుంచి ఫొటో, వీడియో మిక్సింగ్ టెక్నిషియన్లు హాజరయ్యారు. నూతన అధ్యక్షులుగా మండిరెడ్డి వెంకటరెడ్డి, సెక్రటరీగా సీహెచ్.జగన్, కోశాధికారిగా చీపు ప్రసాద్,మరో 15మందితో నూతన కార్యవర్గం ఎన్నికైంది. సంఘానికి గౌరవాధ్యక్షుడిగా వై.సూరిబాబు, సలహాదారులుగా కే.సోమరాజు, కే.బాలకృష్ణ, బండేశ్వరరావు, ఎం.బాలసుబ్రహ్మణ్యం హాజరయ్యారు. వారిచేత జిల్లాఅధ్యక్షుడు అమీర్ బాష ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎం.వెంకటరెడ్డి ప్రసంగిస్తూ జంగారెడ్డిగూడెం డివిజన్ ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు గతంలో చేపట్టిందన్నారు. తనను ఎన్నుకున్నందుకు నీతి నిజాయితీగా సంఘం అభివృద్ధి కోసం పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఉద్దండం ఏసుబాబు, ఇఫ్టూ రాష్ట్ర కోశాధికారి కేవీ.రమణ, మంచిలి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాలినడకన తిరుమల వెళ్లిన యువకుడు

## - తెదేపా విజయం కోసం మొక్కు



చాట్రాయి, జులై17, ప్రభాతవార్త : చాట్రాయి మండలం నరసింహారావు పాలెం శివారు గుడిపాడు గ్రామానికి చెందిన తెలుగు పార్టీ అభిమాన యువకుడు కాలినడకన తిరుపతి నుండి తిరుమలకు వెళ్ళాడు. తిరుమల కాలినడకన బుధవారం అలిపిరి నుండి తిరుమలకు చేరుకున్నాడు. కూటమి ఘనవిజయం సాధించాలని తిరుమల వెంకటేశ్వర స్వామికి మొక్కుకున్నామని యువకుడుతల్లాడ పవన్ కుమార్ తెలియజేశాడు. కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి దయవల్లే కూటమి ఘనవిజయం సాధించిందని పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. స్వామి దయ అందరికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పవన్ తెలిపారు.

# ఆయుర్వేదం ఆసుపత్రి పై దృష్టి పెట్టండి మంత్రివర్యా

## - మూతపడి ఐదేళ్లు

చాట్రాయి,జులై 17, ప్రభాతవార్త : మండల కేంద్రమైన చాట్రాయి లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆయుర్వేదం ఆసుపత్రి మూతబడి ఐదేళ్లయింది. కేంద్ర ప్రభుత్వం నిధులతో ఈ ఆసుపత్రిని ఎంతో ఆర్భాటంగా ప్రారంభం చేయగా కొంతకాలం పాటు ఆయుర్వేద వైద్యుడుని నియమించారు. ఈ ప్రాంతంలో చాలామంది ఆయుర్వేద ఆసుపత్రి వైపు మొగ్గుచూపుతుండగా అంతలోనే మూతబడింది. నిత్యం తాళవేసి ఉండటం తప్ప మందులు ఇచ్చే నాధుడే కరువు కావడంతో ఆయుర్వేద మందులకు అలవాటు పడిన ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం నిధులు పుష్కలంగా కేటాయించి ఆసుపత్రులు ప్రారంభిస్తే ఎందుకు మూతపడ్డాయో సమాధానం చెప్పే నాధుడే కరువయ్యారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయుర్వేద వైద్యాన్ని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఆసుపత్రులను వెంటనే వైద్యుడుని నియమించి తెరిపించాలని పలువురు కోరుతున్నారు.



# జనసేన సభ్యత్వం ఆపదలో భరోసాగా నిలుస్తుంది




పెనుమంట్ర, జూలై-17, ప్రభాతవార్త: జనసేన క్రియాశీలక సభ్యత్వం ఆపదలో భరోసాగా ఉపయోగ పడుతుందని జనసేన పెనుగొండ మండలం అధ్యక్షుడు కొండవీటి శ్రీనివాస్ అన్నారు. జనసేన పార్టీ నాలుగో విడత క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం నియోజవర్గ స్థాయిలో పెనుగొండలో ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 18 వ తారీకు నుండి 28వ తారీకు వరకు పది రోజుల పాటు ఈ నమోదు ప్రక్రియ జరుగునని జనసేన పార్టీ పెనుమంట్ర మండల అధ్యక్షులు కోయ వెంకట్ కార్తీక్ తెలియజేశారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు రూ. 500 లతో క్రియాశీలక సభ్యత్వం తీసుకుంటే ఏదైనా ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ. 5.00 లక్షల చెక్కును అందజేసి వారి కుటుంబానికి భరోసా కల్పించడం జరుగుతుందని చెప్పారు. అలాగే ప్రమాదవశాత్తు గాయపడిన వారికి రూ. 50.00 వేల నుండి లక్ష రూపాయలు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. అంతకుముందు సభ్యత్వం తీసుకున్నవారు రెన్యువల్ చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో క్రియాశీలక వాలంటీర్స్ ,సభ్యులు పెనుగొండ టౌన్ అధ్యక్షులు గుర్రాల సూరిబాబు, ఆచంట మండల అధ్యక్షులు జవ్వాది బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులు వెంగళదాస్ దానయ్య,జిల్లా సెక్రెటరీ చిట్టూరి శ్రీనివాస్, ఆచంట మండలం వైస్ ఎంపీపీ ఎర్రగొప్పుల నాగరాజు ,పెనుమంట్ర మండల ఉపాధ్యక్షులు షేక్ మొహమ్మద్ ఆలీ, మండల కమిటీ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# అంతఃకరణ శుద్ధితో ప్రజలకు సేవచేద్దాం: ఎమ్మెల్యేలు పితాని, నాయకర్

## - ఘనంగా పోడూరులో జనసేన పార్టీ కార్యాలయం, పతాక ఆవిష్కరణ కార్యక్రమం



పోడూరు,జులై-17, ప్రభాత వార్త : పార్టీలకు అతీతంగా ప్రజలకు అంతఃకరణ శుద్ధితో సేవచేద్దామని ఆచంట, నరసాపురం ఎమ్మెల్యేలు పితాని సత్యనారాయణ, బొమ్మిడి నాయకర్లు అన్నారు. జనసేన గ్రామ, మండల అధ్యక్షులు బొక్కా గణపతి, రావి హరీష్ బాబు, గ్రామ నాయకులు, కార్యకర్తల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం పోడూరులో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం, పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత పితాని మాట్లాడుతూ కూటమి అధికారం ఏ ఒక్కపార్టీ కృషి కాదని, తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల సమిష్టి కృషి అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వం, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక పార్టీ కార్యాలయం అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. పథకాలపై ముఖ్యమంత్రి ముఖచిత్రాలు, ప్రభుత్వ కార్యాలయాలకు పార్టీ రంగులు వేసి ప్రజాధనాన్ని వృథా చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛను పెంపు, ఉచిత ఇసుక, యువతకు ఉద్యోగ అవకాశాలకు మేగా డీఎస్సీ, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పడానికి సంతోషిస్తున్నామన్నారు. అనంతరం ముఖ్య అతిధిగా హాజరైన నాయకర్ మాట్లాడుతూ పార్టీ కార్యాలయం ఏర్పాటు సంతోషదాయమన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆశయాలు, ఆలోచనలు, పార్టీ బలోపేతాని కార్యాలయం వేదిక కావాలన్నారు. ప్రజల్లోకి పార్టీ ప్రతిష్ట పెంచేలా ప్రజాసమస్యలు పరిష్కరించేలా క్రమశిక్షణతో ఉండాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అనుభవం ఉన్న ప్రజానాయకుడన్నారు. ఆయనకు సహకారిగా, ప్రజలకు అందుబాటులో ఉండేలా అధినేత పవన్కల్యాణ్ ఆశయసాధనకు కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు తోలేటి వేణు, గ్రామ ఉపాధ్యక్షుడు పట్నాల నాగేశ్వరరావు, తెదేపా నాయకులు రుద్రరాజు వరహాలరాజు, రుద్రరాజు రవిరాజు, రుద్రరాజు రమేష్రజు, ఉపసర్పంచి శీలం జయరామకృష్ణ, పార్టీ ఆచంట మండల అధ్యక్షుడు జవ్వాది బాలజీశ్రీనివాస్, పెనుగొండ మండల అధ్యక్షుడు కొండవీటి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు కంబాల బాబులు, జిల్లా సంయుక్త కార్యదర్శి యు. ప్రేమ్కుమార్, జిల్లా కార్యదర్శి చిట్టూరి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు వి.దానయ్య, వీరమహిళలు బూరాబత్తుల దేవన్న, బూరాబత్తుల మోహిని,. కె.లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# వాయు కాలుష్యం నియంత్రణకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించాలి




ఏలూరు కలెక్టరేట్ ప్రభాతవార్త : ఏలూరు నగరంలో వాయు కాలుష్యం నియంత్రణకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. నేషనల్ క్లియర్ ఎయిర్ ప్రోగ్రాం కింద కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వాయుకాలుష్య నియంత్రణ అమలుపై ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ సమావేశం స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి దేశంలోని వాయుకాలుష్యం కలిగిన నగరాలలో కాలుష్య నియంత్రణకు ప్రణాళికబద్ధముగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినదన్నారు. వాటిలో ఏలూరు నగరం ఒకటని, ఏలూరు వంటి చిన్న స్థాయి నగరంలో వాయు కాలుష్యం వ్యాపించడంపై మూలకారణాలు తెలుసుకుని, వాటిని నియంత్రించేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి వెంటనే సమర్పించాలని కలెక్టర్ కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా కాలుష్య నియంత్రణకు ఏలూరు నగరంలో పెద్దఎత్తున మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని, వాహనాల ద్వారా కాలుష్యం వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో తడి, పొడి చెత్తల నిర్మూలన విధానాన్ని నిబంధనల ప్రకారం చేయాలన్నారు. వాహనాలకు వినియోగించే ఇంధనం కల్తీ లేకుండా చూడాలని, ప్రతీ పెట్రోల్ బంక్ లలో సరఫరా అయ్యే ఇంధనం నిబంధనల మేరకు ఉన్నదా లేదా అన్నది అధికారులు తనిఖీ చేయాలన్నారు. వాహనాలు కూడా నిర్దేశించిన కాలుష్యాన్ని విడుదల చేస్తున్నది అనేది పరిశీలించాలన్నారు. ఏలూరు నగరంలో వాయు కాలుష్యం వ్యాప్తి చెందే ముఖ్యమైన ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో వాయు కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు నగర ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వాయు కాలుష్య నియంత్రపై తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు కూడా అవగాహన కలిగించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

**సమావేశానికి హాజరు కానీ అధికారులకు**

షోకాజ్ నోటీసులు: కలెక్టర్‌లి జిల్లాలో పలు సమీక్షా సమావేశాలకు జిల్లా స్థాయి అధికారులు హాజరుకావడం లేదని ఇది సరైన పద్ధతి కాదని కలెక్టర్ చెప్పారు. కొంతమంది జిల్లా అధికారులు తాము సమావేశానికి హాజరు కాకుండా తమ కింద స్థాయి అధికారులను సమావేశాలకు పంపిస్తున్నారన్నారు. అత్యవసర పరిస్థితిలో ఉన్నవారు సమావేశానికి హాజరు నుండి మినహయింపునకు అనుమతి తీసుకోవలసి ఉందన్నారు. సమావేశానికి హాజరు కానీ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. వెంకటేశ్వరరావు, కన్సల్టెంట్ ఏ . కోమలి, సామజిక వన విభాగం జిల్లా అటవీ శాఖాధికారి ఎం. హిమశైలజ, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్. వెంకటకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్.ఎస్.సత్యనారాయణ రాజు, జిల్లా పరిశ్రమల అధికారి వి. ఆదిశేషు, ఆర్టీవో శ్రీహరి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి. శైలజ, రహదారులు భవనాల శాఖ ఈ ఈ కిషోర్ బాబూజీ, ప్రభృతులు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశినాడు..

## శ్రీ వెంకన్నబాబు నిజరూప దర్శనం



పెనుమంట్ర, జూలై-17, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శ్రీ వెంకటేశ్వర స్వామి ని తొలి ఏకాదశి సందర్భంగా తెల్లవారు జాము నుండి వేలాది మంది భక్తులు దర్శనం చేసుకొన్నారు. భక్తులకు స్వామి వారు నిజ రూప దర్శనం లో దర్శనం ఇచ్చారు. చాలామంది భక్తులు తొలిఏకాదశి సందర్భంగా ఏ పని మొదలు పెట్టిన ఈరోజు నుండి ప్రారంభిస్తారని దేవస్థానం చైర్మన్ చినబాబు తెలిపారు. దేవస్థాన ఆలయ కమిటీ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లు చూసుకున్నారు.

# జంగారెడ్డిగూడెంలో సీపీఎం జిల్లా శిక్షణా తరగతులు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో రోటరీ హాలులో ఈన ఎల 18, 19, 20వ తేదిల్లో మూడ్రోజుల పాటు సీపీఎంజిల్లా శిక్షణా తరగతులు నిర్వహించనున్నామని, వీటిని జయప్రదం చేయాలని సీపీఎంజిల్లా కార్యదర్శి ఎ.రవి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో కమిటి సమావేశం టౌన్ కన్వీనర్ పసల సూర్యారావు అధ్యక్షతన జరిగింది. జిల్లా కార్యదర్శి రవి మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులకు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, వై.వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడతారన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో ఆశీలు పన్న దందా పెరిగిందని, గతంలో ఈ అధిక వసూళ్ల సమస్యను పరిష్కరించాలని అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు అందజేసినా దందా ఇంకా కొనసాగుతూనే ఉందన్నారు. పలు సమస్యలను ఆయన ప్రస్తావించారు. సమావేశంలో మండల కార్యదర్శి ఎం.జీవరత్నం, అందుగుల ప్రభాకరరావు, పిల్లి చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అంజిబాబును కలిసిన నూతన కార్యవర్గం



భీమవరం జులై 17 ప్రభాతవార్త :భీమవరం ఆర్. ఎం. పి, పీ.ఎం.పీ. అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఇటీవలే జరిగినది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు లను మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మల్లువలస మణికుమార్. కార్యదర్శి ఉండపల్లి రాంబాబు ఉపాధ్యక్షులు తోట శంకరరావు. పసుపులేటి రాజేష్ కుమార. పంచదార సూర్యనారాయణ .ట్రెజరర్ మొగంటి వెంకట సూర్య ప్రసాద్. సహాయ కార్యదర్శులు పులకండం శివరామకృష్ణ, దొంగ బాలరాజు ,బొక్క బాల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో అంతర్గత రహదారులు అధ్వాన్నం

## నివాస గృహాల్లో చేరుతున్న మురుగునీరు- రోగాల బారిన పడుతున్న ప్రజలు



నూజివీడు, జూలై17 ప్రభాతవార్త: ఇటీవల భారీ వర్షాలు కురుస్తుండటం వలన గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులు ధ్వంసమైనాయి. పల్లపు ప్రాంతాలలో నివాస గృహాల్లో మురుగునీరు చేరుతుంది. ఈ కారణంగా దోమలు, ఈగలు వ్యాప్తి చెంది ప్రజలు టైఫాయిడ్, మలేరియా విష జ్వరాల బారిన పడుతున్నారు. నివాస గృహాల మధ్య చెత్త కుప్పలు ఉండటంతో పలు సమస్యలు నెలకొన్నాయి. కొన్నిచోట్ల, గ్రామ పంచాయతీల రక్షిత మంచినీటి పథకాలు సరఫరా చేస్తున్న పైపులైన్లు కొన్ని ప్రాంతాలలో పగిలిపోవటం వలన మంచినీటిలో మురుగునీరు కలుషితమౌతుంది. ఈ నీరు తాగిన ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఇటీవల నూజివీడు, ముసునూరు పరిసర మండలాలలో డయేరియా కూడా ప్రబలి ఎంతోమంది ఆస్పత్రిపాలైనారు. నివాస గృహాల నుంచి వచ్చే మురుగునీరు , వర్షపు నీటితో కలిసి డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేనందున పల్లపు ప్రాంతాలలో ఉన్న గృహాల్లోనికి నీరు చేరుతుంది. గత 5 సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలకు నిధులు లేకపోవడంతో ఎక్కడా కూడా డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కాలేదు. గతంలో ఉన్న పాత డ్రైనేజీలకు మరమ్మతులు కూడా చేయలేదు, ఈ కారణంగా గ్రామాల్లో వర్షం వస్తే ప్రజలు భయాందోళన చెందుతున్నారు. నూజివీడు నియోజకవర్గం లోని చాట్రాయి, ఆగిరిపల్లి, ముసునూరు, రూరల్ మండలాల్లో డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేసి, నివాస గృహాల్లోనికి మురుగునీరు రాకుండా పంచాయతీరాజ్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. చాలా గ్రామాలలో కల్తీ మంచినీరు తాగి ప్రజలు రోగాల బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రులలో వేలాది రూపాయలు ఖర్చు పెడుతున్నారు. కొన్ని గ్రామాలలో మంచినీటిని క్లోరినేషన్ చేయకపోవడం వల్ల ఓవర్ హెడ్ ట్యాంకులు సరఫరా చేసే మంచినీరు పచ్చ రంగులో ఉంటున్నాయని ప్రజలు చెబుతున్నారు. కనీసం బ్లీచింగ్ కూడా కలపటం లేదని వారు వాపోతున్నారు. ప్రజల ఆవాస ప్రాంతాలలో దోమల వ్యాప్తి ఎక్కువగా ఉండటంతో విద్యుత్ కోత సమయంలో ప్రజలు దోమల బారినపడి అనేక ఇబ్బందులు పడుతున్నామని వారు ఆపోతున్నారు. జిల్లా ఉన్నతాధికారుల స్పందించి మురుగునీరు నిల్వ కాకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# బాలికల వసతి గృహం తనిఖీ

## - సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే

## - మరమ్మత్తులుకు ఆదేశం



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం పట్టణం 21 వార్డు ఎన్టీఆర్ కాలనీలోని ఎస్సీ, బీసి బాలికల హాస్టల్స్ ను నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. హాస్టల్స్ లోని ఉన్న వసతి, భోజనాలు, మౌలిక నదుపాయాలు విద్యార్థిని లను నాయకర్ అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు భోజనాలు వడ్డించి వారితో కలిసి భోజనాలు చేశారు. హాస్టల్స్ లో అవసరమైన మరమ్మతు పనులు చేపడతామని అన్నారు. ఏ సమస్య వచ్చిన తనను సంప్రదించాలని విద్యార్దులకు నాయకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జి వలవల నాని నిప్పులేటి తారక రామారావు భారతి సురేష్ పోలిశెట్టి సాంబ బొమ్మిడీ కృష్ణమూర్తి





బొమ్మిడి సూర్యకుమారి కొల్లా బత్తుల వెంకటేశ్వరరావు గణేషణ శ్రీరామ్ చెన్నూరి పెద్దరాజు భీమల శ్రీనివాస్ గ్రంధి నాని ఓలేటి దేవి జడ్డు మల్లికార్జునరావు మరియు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు

# అడవుల సంరక్షణ అందరి బాధ్యత, భూక్య నాగరాజు



టి నర్సాపురం, జూలై-17, ప్రభాతవార్త: మండలంలోని కృష్ణాపురం గ్రామ అడవుల్లో బంజారా బజరంగీ భేరి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వేప, నేరేడు, జీడి, మామిడి, పనస, కుంకుడు, సీతాఫలం మొదలగు విత్తనాలు చల్లడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నాయకులు భూక్యా నాగరాజు నాయక్ మాట్లాడుతూ సీతలా భవాని అడవులను రక్షించి పశువులను, మానవులను కాపాడే బంజారాల వన దేవత అని అన్నారు. అడవులు జీవ వైవిధ్య నిలయాలు మాత్రమే కాకుండా మానవ అవసరాలను తీరుస్తూ, పర్యావరణాన్ని కాపాడే రక్షకులు అని అన్నారు. గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణు గోపాల్ మాట్లాడుతూ ఒకప్పుడు దట్టమైన అటవీప్రాంతంగా విరాజిల్లిన టి.నర్సాపురం మండలంలో ప్రస్తుతం అడవులు వేగంగా అంతరించి పోతున్నాయని వీటిని కాపాడుకోడానికి లక్ష విత్తనాలు చల్లే కార్యక్రమం పెట్టుకుని వేప, జీడి, మావిడి, పనస, కుంకుడు,నేరేడు, సీతాఫలం లాంటి విత్తనాలు కృష్ణాపురం అడవుల్లో చల్లామని అన్నారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు జరభల కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అడవులు అంతరించిపోతే మానవాళి మనుగడకే ప్రమాదమని అన్నారు. అందుకని అడవులను కాపాడుకోవాల్సిన అసవరం ప్రతి ఒక్కరి పైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా బిగనాథం, ధరావత్ రవి, బంగారయ్య, హసావత్ రవీంద్ర, భూక్యా రాములు, శ్రీనివాస్, భూక్యా చంటి , సురేష్, బద్దుబాబు, జరభల బాలకృష్ణ మొదలగువారు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం పట్టణాన్ని మోడల్ టౌన్‌గా అభివృద్ధి చేయాలి

## - డీసీసీబీ మాజీ ఛైర్మన్ కరాటం రాంబాబు




జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : దినదినాభివృద్ధి చెందుతున్న జంగారెడ్డిగూడెం పట్టణాన్ని మోడల్ టౌన్‌గా అభివృద్ధి చేయడానికి అందరూ సహకరించాలని డీసీసీబీ మాజీ చైర్మన్ కరాటం రాంబాబు అన్నారు. జంగారెడ్డిగూడెంలో బుధవారం సుమన్ టీవీ వారు తమ ద్వారకాతిరుమల బ్రాంచిని ప్రారంభించారు. ఈ బ్రాంచ్‌ని కరాటం రాంబాబు ప్రారంభించారు. అనంతరం విద్యావేత్త డాక్టర్ అలుగు ఆనంద్ శేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా రాంబాబు పాల్గొని ప్రసంగించారు. జంగారెడ్డిగూడెంలో డ్రెయినేజీలో మార్పు కోసం, పట్టణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో కృషి చేయాలన్నారు. పోలవరం, చింతలపూడి ప్రాజెక్టు వల్ల లక్షకు పైగా నిర్వాసితులు బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి మండలాలకు పునరావాసానికి వస్తున్నారని,వారికి అన్ని సౌకర్యాలు కల్పించాల్సి ఉందన్నారు. పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులను, సిబ్బందిని గౌరవించాలన్నారు. ఈ రెండు లేకపోతే మానవుడికి మనుగడ లేదన్నారు. సుమన్ టీవీ దేశంలోనే మంచి టాప్ పొజిషన్‌లో ఉండాలని ఆకాంక్షించారు. విమర్శించడం చాలా తేదిక, ఆ విమర్శలు సద్విమర్శలుగా ఉండాలని హితవు పలికారు. డీఎస్పీ యు.రవిచంద్ర మాట్లాడుతూ వార్తలన్నీ వార్తలు లాగానే ఇవ్వాలన్నారు. సెన్సియేషన్ కోసం ప్రయత్నించకూడదన్నారు. సుమన్ టీవీ మంచిగా అభివృద్ధి చెంది ప్రజాసమస్యల పరిష్కారానికి సహకరించాలన్నారు. సుమన్ టీవీ ఏపీ కోస్టల్ ఇన్‌ఛార్జ్ డి.విజయ మాట్లాడుతూ సుమన్ టీవీ ఏ విధంగా అభివృద్ధి చెందిందో ఏయే సమస్యలు పరిష్కరించావో వివరించారు. సామాన్యుడితోనే సుమన్ టీవీ అన్నారు. అన్నమయ్య జిల&ఆల మదన్ పల్లికి చెందిన యువకుడిని ఎడారి నుంచి ఏ విధంగా రక్షించడానికి కృషి చేసిందో వివరిసూత& ఈ వార్తాంశంతో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ స్పందించి గంటల వ్యవధిలోనే అతనికి సహకరించారన్నారు. ఆయన మంత్రి లోకేష్‌కు, సుమన్ టీవీకి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారన్నారు. సుమన్ టీవీ అధినేత సుమన్ విశిష్టతను వివరించారు. సీఐ పి.రాజేష్, చెలికాని సోంబాబు, శింగంశెట్టి సత్తిరాజు, జర్నలిస్ట్ కేవీ.శంకరరావు, ద్వారకాతిరుమల ఇన్‌ఛార్జ్ బి.వేణుబాబు తదితరులు మాట్లాడారు. జంగారెడ్డిగూడెంలో ఏర్పాటు చేసిన సుమన్ టీవీ బ్రాంచి పోలవరం, చింతలపూడి, గోపాలపురం నియోజకవర్గాలకు అందుబాటులో ఉంటుందని ఇన్‌ఛార్జ్ వేణుబాబు తెలిపారు. తొలుత సుమన్ టీవీ కార్యాలయంలోని విభాగాలను కరాటం రాంబాబు, డీఎస్పీ రవిచంద్ర సందర్శించారు.

# మనం న్యాయాన్ని కాపాడితే న్యాయమే మనల్ని కాపాడుతుంది .. న్యాయవాదులు



భీమవరం జులై 17 ప్రభాతవార్త : ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగకూడదన్న సూత్రము న్యాయవ్యవస్థకు పునాది అని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోండాడ రామ్మోహన్ రావు (రాంపండు), భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి న్యూటన్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ అంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ ఏర్పాటుకు గుర్తింపు చర్యగా ప్రతిఏటా అంతర్జాతీయ న్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని, ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్ట్ సృష్టికి కారణమైన ఒడంబడిక రోమ్ స్టాట్యు వార్షికోత్సవము కారణంగా ఇంటర్నేషనల్ జస్టిస్ డే కోసం ఎంచుకున్నారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మనం న్యాయాన్ని కాపాడితే న్యాయమే మనల్ని కాపాడుతుందని అన్నారు. నూతనంగా ఎన్నికైన ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాంపండు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు న్యూటన్ లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి అడపా ప్రసన్న కుమార్, ఉపాధ్యక్షులు కే వెంకట్రావు, ఆర్ హరి, జనసేన లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు ఉండపల్లి రమేష్ నాయుడు, సిహెచ్ రంగారావు, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడంలో గోరింటాకు...! రహస్యం తెలుసా?





పెనుమంట్ర, జూలై-17, ప్రభాతవార్త: ఆషాడంలో గోరింటాకు...! రహస్యం తెలుసా? అయితే దీని ప్రాధాన్యత తెలుసు కోవాల్సిందే, ముఖ్యంగా ఆడపిల్లలు కాళ్లకు చేతులకు ఎంతో చక్కగా గోరింటాకు అలంకరించుకుంటారు. ఈ గోరింటాకు వెనక ఎంతో రహస్యం కూడా దాగి ఉన్నది ఇప్పటివరకు ఎండలో ఉన్న వాతావరణం ఈ ఆషాడ మాసం వచ్చేసరికి చల్లబడుతుంది. గోరింటాకు పెట్టడం వల్ల ప్రస్తుతం ఉన్న వాతావరణం ఉష్ణోగ్రతను మన శరీరం తట్టుకుంటుంది. రోగ నిరోధక శక్తిని అరికడుతుంది. ఇలా ఈ గోరింటాకు వల్లన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. ఈ ఆషాడ మాసంలో గోరింటాకు బాగా పండటం వల్లన ఆడపిల్లలకు మంచి మొగుడు వస్తాడని నానుడి. కాబట్టి ప్రతి ఒక్కరూ హిందువులు ఆషాడ మాసం వచ్చిందంటే గోరింటాకు పెట్టు కోవడం పూర్వకాలం నుండి సంప్రదాయంగా మారింది.

# పర్యావరణానికి మేలు చేస్తూనే..



**తక్కువ ధరకే వస్తున్నాయని కొనడం.. ఆపై బోర్ కట్టేసింది, ఇదిప్పుడు ఫ్యాషన్ కాదు అని పక్కన పెట్టేయడం. చాలామంది చినగకపోయినా దుస్తులు పక్కన పడేయడానికి ప్రధాన కారనాలు ఇవేనట! ఇలాగైతే భూమిపై బోలెడు వృథా పేరుకుంటుందిగా? ఇక డిజైనర్లు, వస్త్ర పరిశ్రమల నుంచి వచ్చే వృథి సంగతి సరే సరి! దీన్ని అరికట్టాలనుకుంది అషితా సింఘాల్. పర్యా వరణానికి మేలు చేస్తూనే రూ.కోట్లనూ సంపాదిస్తోంది.**

ఉమ్మడి కుటుంబం. దీంతో అషితాకి ప్రతి వస్తువునీ జాగ్రత్తగా వాడుకోవడం చిన్నప్పటి నుంచే అలవాటైంది. ఇంట్లో చిన్నది. మురిపెంగా అన్నీ నేర్పేవారు. అలా గార్డెనింగ్ మెలకువలు నేర్చుకున్న తనకు పర్యావరణంపైనా ప్రేమ ఏర్పడింది. ఈమెది ఢిల్లీ. బీకాం ఆనర్స్ పూర్తయ్యాక పెరల్ యూనిర్సిటీ నుంచి ఫ్యాషన్ డిజైనింగ్‌లో పిజిలో చేరింది. అప్పుడే నేర్చుకునే క్రమంలో ఎంత వస్త్రం వృథా పేరిటచెత్తబుట్ట పాలవుతోందో అర్థమైంది. ఇక ఫాస్ట్ ఫ్యాషన్‌ఎంత చెత్తకు కారణమవుతోందో చూడా గ్రహించింది. దీనికి ఏదైనా పరిష్కారం కనుక్కోవాలి అనుకుంది. అషిత. సరిగా అప్పుడే ఆమెకు అమెరికాలోని 'లారెట్ ఇంటర్నేషనల్ యూని వర్సిటీ నెట్‌వర్క్' నిర్వహించే ఫ్యాషన్ పోటీలో పాల్గొనే అవకాశం వచ్చింది. దీనిలో ప్రపంచవ్యాప్తంగా ఫ్యాషన్ విద్యార్థులు పాల్గొంటారు. గెలిచినవారికి పెద్ద మొత్తంలో స్పాన్సర్‌షిప్‌తోపాటు వ్యాపారం నిర్వహించుకోవడానికి అవసరమైన మెంటార్‌షిప్ కూడా దొరుకుతుంది.



**ఆ తికమకలో ...** సమస్యల్లా.. ఏం చేయాలనే! ఓ వైపు పెరుగుతున్న వృథా ఆమె బుర్రను తొలిచేస్తోంది. మరోవైపు వచ్చిన అవకాశాన్ని అందుకుని నిరూపించుకోవాల్సిన పరిస్థితి. ఆ తికమకలో ఉండగా.. పడేసే ఆ వస్త్రాల ముక్కలతోనే ఏదైనా చేస్తే అన్న ఆలోచన వచ్చింది. ఆలోచన రావడం తడవు డిజైనర్లు, నేతకారులు, వస్త్ర తయారీ సంస్థలను కలిసింది. ఏదో హాబీ కోసం చేస్తున్నావు. కొద్దిరోజుల్లో నువ్వే ఆలోచన మానుకుంటావనేవారు. కానీ తను పట్టు వదల్లేదు. నోయిడాలో చిన్న గది అద్దెకు తీసుకొని అయిదు గురు సహాయకులు, ఇద్దరు నేతకారులను నియమించుకుంది. వస్త్ర వృథాని తీసుకొచ్చి నేతకారులతో నేయించడం, ప్యాచ్‌ల్లా కుట్టించడం లాంటివి చేసిది. వాటితో దుస్తులు డిజైన్ చేసి, అంతర్జాతీయ పోటీలో రెండో స్థానంలో నిలవడమే కాదు, రూ.20 లక్షలు నగదు బహుమతినీ అందుకుంది. ఆ మొత్తంతో 2018లో 'ఫైవాండ్ స్టూడియో' ప్రారంభించింది. సేకరించిన వస్త్రాన్ని రంగు, మెటీరియల్ ఆధారంగా వేరు చేస్తాం. వాటిని నేతకారులతో తిరిగి నేయిస్తాం. దాంతో వస్త్రాలు, బ్యాగులు, జాకెట్లు వగైరా రూపొందించి అమ్ముతున్నాం. విదేశీ ఫ్యాషన్ షోల్లోనూ పాల్గొన్నా. ఫ్యాషన్, ఇంటీరియల్ డిజైనర్లకు వస్త్రాలనూ అమ్ముతున్నాం. ఇప్పుడు నా దగ్గర 35 మంది పనిచేస్తున్నారు. గత ఏడాది టర్నోవర్ రూ.కోటికిపైనే! దానికంటే పర్యావరణానికి మేలు చేస్తున్నా అన్నది ఎక్కువ ఆనందాన్ని స్తోంది. 30వేల కేజీల వృథాని వస్త్రంగా మార్చాం. కొన్ని వేల లీటర్ల నీటిని ఆదా చేయగలిగా'మంటోన్న అషిత 2021లో ఫోర్బ్స్ 30 అండర్ 30, ఈ ఏడాది ఫోర్బ్స్ ఆసియా 30 అండర్ 30 జాబితాల్లో చోటునీ సంపాదించింది.

# వృత్తి నైపుణ్యాలు నేర్పుతూ..



**అన్నం పెడితే ఆ రోజుకు వాళ్ల పొట్ట నిండుతుంది. అదే వాళ్లకు వృత్తి నైపుణ్యాలు నేర్పిస్తే.. జీవితాంతం ఆ ఆసరాతో బతుకుతారు అంటారు ఒర్నా సంస్థ వ్యవస్థాపకురాలు జుంకీ అయ్యంగార్. మహారాష్ట్రలోని నిరక్షరాస్యులైన గ్రామీణ మహిళలకు జూట్, కాంతా ఎంబ్రాయిడరీతో గృహోపకరణాలూ, యాక్సెసరీల తయారీలో శిక్షణ ఇచ్చి, అనేకమంది మహిళలను ఉపాధి బాట పట్టిస్తోందీమె.**

ఒర్నీ.. నా భావోద్వేగంలోంచి వచ్చిన ఆలోచన. రోజూ మా ఇంటి ముందు నుంచి సుందర్‌బాయి అనే మహిళ కట్టెల మోపు తలపై పెట్టుకుని వెళ్తుండేది. వెళ్తూ వెళ్తూ చిరువ్వుతో పలకరించేది. నేను మధ్య తరగతి కుటుంబంలో పుట్టినా అదృష్టం కొద్దీ బాగా చదువుకునే అవకాశం వచ్చింది. ఆమెకు ఆ అవకాశం రాక అలా ఉండిపోయింది. అందుకే అలాంటి వారికి ఏదైనా చేయాలనుకున్నా. 57 ఏళ్ల వయసులో 2018లో 'ఒర్నా' ఎంటర్‌ప్రైజ్‌ను ప్రారంభించా. ఇది నా జీవితానికి సరికొత్త అర్థాన్ని ఇస్తుందని భావించా' అంటారు 63 ఏళ్ల జుంకీ. రాజీలేకుండా... కొత్తగా నేర్చుకున్న వాళ్లయినా సరే.. నాణ్యత, డిజానుల్లో రాజీ పడకుండా, గంటల కొద్దీ సమయం వెచ్చించి ఓపిగ్గా నేర్పిస్తున్నారు మరి.. పర్యావరణానికీ హానికలగకూడదు కదా! అందుకే స్క్రాప్‌తోనూ ఉత్పత్తులు తయారుచేస్తున్నారు. ప్యాకేజింగ్ కోసం కూడా అప్‌సైకిల్ చేసిన చీరలనే ఉంచితే మంచి ఆదరణ లభించింది. సోషల్ ఇంపాక్ట్ వర్క్, మార్కెట్ ఇంక్యుబేటర్‌గానూ ఎంపికైంది. అందులోని రెండు ఉత్పత్తులు 'ది బెస్ట్ న్యూ ప్రొడక్ట్'గానూ ఎంపికయ్యాయి. అంతేకాదు, గ్రామీణ వ్యాపారుల సాధికారత కోసం పుణెలో జరిగే భీమతడీ యాత్రకూ 'ఒర్నా' డిజైన్లు ఎంపికయ్యాయి. గతేడాది ఈ ఉత్పత్తులను హైదరాబాద్, ఢిల్లీలో ఎగ్జిబిషన్లలోనూ ప్రదర్శనకు ఉంచారు. బొటిక్‌లకూ, విదేశాకు ఎగుమతి చేస్తూ, ఏటా రూ.10-12 లక్షల టర్నోవర్ సాధిస్తున్నారు. ఎంబ్రాయిడరీ మాత్రమే కాకుండా, ఆర్డర్లను మేనేజ్‌చేయడం, ఫొటోగ్రఫీ, అకౌంట్లు చూసుకోవడం, కస్టమర్లతో మాట్లాడడం, వంటి నైపుణ్యాలను మహిళలకు నేర్పిస్తూ ఆర్థిక స్వేచ్ఛ ఉండేలా చూస్తున్నారు జుంకీ.



# ఆరు రకాలు ఒకే చెట్టుకు !

జామచెట్టుకు జామ, సపోటా చెట్టుకు సపోటాలే కాస్తాయి. ఈ చిట్టి చెట్టుకు అయితే పండు ఇంకొకటి రాదు కానీ.. ఒక చెట్టుకు ఆరు రకాల పండ్లు వస్తే ఇదేం ఫాంటసీ సినిమానా అనుకుంటున్నారా? అలాంటివి నిజం చేసి చూపిస్తున్నారు శాస్త్రవేత్తలు. ఆస్ట్రేలియాలో ఎక్కువ



అంట్లు కట్టడం (మల్టీ గ్రాఫెడ్) అనే పద్ధతిలో ఒక చెట్టుకు ఆరు రకాల పండ్లు వచ్చేలా అభివృద్ధి చేశారు. వీటిని ఫ్రూట్ సలాడ్ ట్రీస్' అంటారు. గమ్మత్తేమిటంటే ఒకే చెట్టుకు కాసినప్పటికీ ఆయా పండ్లు.. రంగు,రూపం, రుచి, వాసన.. ఎందులోనూ సహజత్వాన్ని కోల్పోవు. వీటని నేల మీదే కాదు కుండీల్లోనూ పెంచవచ్చు.

# ఆకట్టుకునే ప్యాంట్ ఫ్యాషన్









నెక్ ఏది పెట్టించుకోవాలి? వెనక మెడకి డోరీ బాగుంటుందా.. పాట్‌నెక్‌తో సరిపెడదామా? చేతులకేమో బెల్ స్లీవ్స్.. ఒక టాప్ కుట్టించడానికి ఎంత ఆలోచిస్తాం! ప్యాంట్ విషయానికి వచ్చేసరికి నిర్ణయం మాత్రం టైలర్‌కే వదిలేస్తా. వాళ్లు ఏది బాగుందనుకుంటే మనమై దానికే ఓటేస్తాం. సరిగా ఫిట్ అవదు, కుట్టించడం దండగ అనిపిస్తే లెగ్గింగ్‌ని జోడించేస్తాం. కానీ ప్యాంట్‌నీ ఓసారి పట్టించుకొని చూడండి. దుస్తులతోపాటు మీ అందం ఎంతగా పెరుగుతుందో మీకే అర్థమవుతుంది! అందుకు ఉదాహరణలే ఇవన్నీ. లేస్ ప్యాటర్న్, లిలాక్ నెట్, ఎంబ్రాయిడరీ, స్కాలోప్డ్, కశ్మీరీ క్రాస్డ్ స్టిచ్, లేయర్డ్ స్టిచ్. ప్రయత్నించాలే కానీ ఆకట్టుకునే సొగసులెన్నో! చేయాల్సిందల్లా కుర్తీ భారీతనాన్ని కొద్దిగా ప్యాంటుకీ అద్దడమే. సీక్వెన్స్, ముత్యాలు, రూబీలు, చమ్కీ అందాలను అక్కడక్కడా అద్దినా లుక్ ఇట్టే మారిపోతుంది. సాదా టాప్‌నీ స్టైలిష్‌గా మార్చేస్తుంది. కాబట్టి, పాత తరహా బాటమ్‌వేర్‌కి టాటా చెప్పేసి..

ఈ ఆధునిక అందాలకు హలో చెప్పండి! ఈ ప్యాంట్ ఫ్యాషన్ ప్రయాణాన్ని ప్రారంభించడానికి మీరూ సిద్ధమేనా మరి?















## చెలి చిట్కా

ఉత్తరేణి సమూల భస్మమును నూనెతో కలిపి చెవిలో పోసిన చెవినొప్పి తగ్గును.


# ఉద్వేగ లోపాలు సరిదిద్దాలి!



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న:** మన సమాజంలో ఆడ బిడ్డలపై అఘాయిత్యాలు పెరిగి పోతున్నాయి. ఇటీవల గుంటూరు జిల్లాలో ఒకే రోజు రెండు దురదృష్ట సంఘటనలు చోటు చేసుకు న్నాయి. అలాగే ఏలూరు జిల్లాలో ఒక లైంగిక దాడి జరిగింది. గుంటూరు జిల్లా పత్తిపాడు మండలానికి చెందిన 13 ఏళ్ళ దళిత బాలికను అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పంట పొలాల్లోకి తీసుకెళ్ళి అత్యాచారం చేశాడు. ఫిరంగిపురం మండలంలో 17 ఏళ్ళ బాలిక యువకుడి వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నది. కొన్నాళ్ళ క్రితం ఆమెకు బంధువుల అబ్బాయితో పరిచయం అయ్యింది. అప్పటి నుంచి అతను ఆమెను ప్రేమపేరుతో వేధిస్తు న్నాడు. ఇటీవల ఆమె తన బంధువు లతో కలిసి ఫిరంగిపురం తిరునాళ్ళకు వెళ్లింది. ఆ సమయంలో ఆ యువకుడు తన మిత్రులతో కలిసి వెళ్ళి ఆమెనుగూర్చి అసభ్యంగా మాట్లాడాడు. దీనితో ఆమె తండ్రి ఆ యువకుడిని మందలించాడు. ఆ యువకుడు మిత్రులను వెంట బెట్టుకుని ఆ గ్రామానికి వెళ్ళి బాలిక తండ్రిపై దాడి చేశాడు. దీనితో మనస్తాపానికి గురైన ఆమె పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడింది. దీనిపై పోలీసులు కేసుపెట్టడంతో ఆ యువకుడు అర్థరాత్రి ఎలుకల మందుతాగి ఆత్మహత్యా ప్రయత్నం చేశాడు. అయితే తల్లిదండ్రులు సకాలంలో గురించి చేర్పించడంతో చావు తప్పి చికిత్స పొందాడు. ఏలూరు జిల్లా బొర్రంపాలేనికి చెందిన 16 ఏళ్ళ బాలిక ఇంటర్ చదువుతోంది. ఈ నెల ఆరున ఆమెను ప్రేమిస్తున్న యువకుడు మరో ముగ్గురితో కలిసి కిడ్నాప్ చేసి ఓ హోటల్ గదిలో బంధించి లైంగికదాడి చేశారు. ఆమె హైస్కూల్లో చదువుతున్న సమయంలోనే 20 ఏళ్ళ యువకుడు ప్రేమపేరుతో వెంటపడి వేధించేవాడు. దీంతో తల్లిదండ్రులు ఆమెను హాస్టల్లో పెట్టి చదివిస్తున్నారు. అయితే ఇంటికి వచ్చిన యువతిని ఏమార్చి కిడ్నాప్‌చేసి దారుణానికి పాల్పడ్డారు. ఇలాంటి సంఘటను తెలిసినప్పుడు ఆడపిల్లల తల్లిదండ్రులకు భయం వేస్తుంది. మానసిక ఆందోళనకు గురికాక తప్పదు. ఈ తరహా నేరాలకు కారణాలు, పరిష్కారమార్గాలపై అవగాహన కల్పించండి. సామాజిక బాధ్యతగా ఈ ప్రశ్న అడిగాను.

**- ఒక సోదరి, తిరుపతి.**



**జవాబు :** అమ్మా మీ ఆవేదన అర్థమయ్యింది. సమాజంలో పెరిగి పోతున్న అత్యాచారాలను పలుకోణాలలో పరిశీలించ వలసి వుంది. మొదటిది ఉద్వేగ లోపాలు లేదా లైంగిక ప్రకోపాలు. సహజంగా బాల బాలికలు, యువకులలో ఒకరిపట్ల ఒకరికి ఆకర్షణ కలుగుతుంటుంది. దీనికి హార్మోన్లు మూలం అయితే సామాజిక విలువలు, సంస్కారాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు ఇతర అంశాలు ఆకర్షణలను కట్టడి చేస్తుంటాయి. అయితే కొందరిలో ఆకర్షణ తీవ్ర రూపం దాల్చి వ్యామోహంగా పరిణమిస్తుంది. కోర్కె, తపన పగ, ప్రతీకారానికి దారితీస్తాయి. వివేకం కోల్పోయి అత్యాచారాలకు పాల్పడుతుంటారు. దీనికి కూడ శరీరంలో ఉత్పత్తి అయ్యే కొన్ని హార్మోన్స కారణం. వాటి ఉతనపత్తి ఎక్కువ అయిన ప్పుడు, వివేకం కోల్పోయి వికృతంగా ప్రవర్తిస్తారు. కొన్ని సందర్భాలలో శృంగార పరమైన లేదా లైంగిక రుగ్మతలు ప్రేరకాలుగా పనిచేస్తాయి. కొన్ని సందర్భాలలో అబ్బాయిల తోపాటు అమ్మాయిలది కూడ తప్పు ఉంటుంది. కుటుంబ నేపథ్యం, పరిసరాల ప్రభావం, ఆధునిక సాంకేతికత కూడ ఇందుకు కారణంగా పరిణిమించే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి బాల్యం, యవ్వనంలో ఉన్న పిల్లల ప్రవర్తనను తల్లితండ్రులు గమనించాలి. ఉద్వేగ లోపాలను సరిదిద్దాలి. అవసరం అయితే సైకాలజిస్టుల ద్వారా కౌన్సెలింగ్ చేయించాలి. సమాజం విద్యాసంస్థలలోని కొన్ని పరిస్థితులు నేరాలకు దారితసేలా చేస్తాయి. కాబట్టి బాల బాలికలు, యువతీయువకులకు జీవిత లక్ష్యాలపట్ల అవగాహన కల్పించాలి. తాత్కాలిక వ్యామోహాలకు గురి కాకుండా, సంస్కారాలు పెంచాలి. పోలీసు వ్యవస్థ కూడ కొంత కఠినంగా వ్యవహరించాలి. న్యాయస్థానాలలో సత్వర విచారణ జరిగి శిక్షలు పడాలి. అప్పుడు భయం కలిగి తప్పు చేయడం మానేస్తారు. అన్నింటికంటే వ్యక్తిత్వ నిర్మాణం, ఉద్వేగ లోపాలు సరిదిద్దడం ముఖ్యం.

వ్యధ

# నల్ల కారం



కావలసినవి : ధనియాలు: కప్పు, మినపప్పు:3 టేబుల్ స్పూన్లు, సెనగపప్పు:3 టేబుల్ స్పూన్లు, ఎండుమిర్చి: 20, కరివేపాకు: 2 రెబ్బలు, చింతపండు: నిమ్మకాయంత, వెల్లుల్లి రెబ్బలు: ఆరు, నూనె:2 టీస్పూన్లు, ఉప్పు : రుచికి సరిపడా .

**తయారు చేసే విధానం :** 1.బాణలిలో నూనె వేసి కాగాక ధనియాలు వేసి వేయించి తీసి చల్లారనివ్వాలి. 2. బాణలిలో సెనగపప్పు, మినపప్పు వేసి వేగనివ్వాలి. తరవాత ఎండుమిర్చి, కరివేపాకు వేసి వేయించి తీయాలి. తరవాత చింతపండు, వెల్లుల్లి కూడా వేసి ఓ నిమిషం వేయించి తీయాలి. చల్లారిన తరవాత ఇప్పుడు అన్నీ కలిపి మిక్సీలో వేసి పొడి చేసి తీయాలి.

# పుదీనా కారం పొడి ..



**కావసినవి:** పుదీనా : రెండు కట్టలు (పెద్దవి), నూనె: టీస్పూను, మినపప్పు:3 టేబుల్ స్పూన్లు, సెనగపప్పు:పావుకప్పు, ఎండుమిర్చి: నాలుగు, ఇంగువ: చిటికెడు, చింతపండు: కొద్దిగా, మిరియాలు: అరటీస్పూను, జీలకర్ర: టీస్పూను, ఉప్పు: రుచికి సరిపడా.

**తయారు చేసే విధానం :** 1. బాణలిలో నూనె వేసి కాగాక మినపప్పు, సెనగపప్పు, ఎండుమిర్చి ఇంగువ, చింతపండు వేసి వేయించాలి. తరవాత జీలకర్ర కూడా వేఇస వేగనివ్వాలి. ఇప్పుడు చల్లారిన తరవాత అన్నీ కలిపి మిక్సీలో వేసి పొడి చేయాలి.

# కాలదర్పదమనాయ నమః



ఆధ్యాత్మికం

**అత్యంత అపూర్వమైన,** అద్భుతమైన, అసంభావ్యంగా కనిపించే కొన్ని విఘమాలరె మహనీయులు చేసిచూపుతారు. అలా చేసి చూపటం తమ మహత్తును ఆకాశమంత ఎత్తుకు ఎదిగించాలని కాదు. మహనీయులందరూ భగవానుని ప్రతినిధులవలె ప్రవర్తిస్తుంటారు. ఈ రోజు ఎండ మల మల మార్చివేస్తున్నది పూరీలో. యుక్తేశ్వర్‌గారు ఒక ఊరేగింపు జరపాలని నిశ్చయించుకున్నారు. పథకం కూడా తయారు చేశారు. శిష్యులను, సందర్శకులను పూరీ సముద్రం ఒడ్డు వెంట నిర్ణీత ప్రదేశానికి నడిపించాలి. దీనిని ఆయన శిష్యుడైన యోగానంద వింటున్నాడు. ఇందులో ఒక విషయం ఏమిటంటే చెప్పులు లేకుండా అంత దూరము నడవాలి. యోగానందుడు 'గురూజీ, కాళ్లకు చెప్పులు లేకుండా నిప్పులా కాలుతున్న ఈ ఇసుకలో ఎలా నడిపించ మంటారు? అని చనువుగా అడిగాడు. యోగానంద అంటే యుక్తేశ్వరులకు అభిమాన శిష్యుడు. మీరంతా సుఖంగా నడుస్తారు అన్నారు గురువుగారు. ఇక అందరూ బయలుదేరారు, నిప్పులు చెరిగే ఎండలో, మండిపోతున్న ఇసుకలో. అలా అందరూ ఆశ్రమం నుండి బయటకు వచ్చారో లేదో, ఆకాశమంతా మేఘములతో నిండిపోతూ వచ్చింది. నగర వీధుల్ని చల్లబరుస్తూ సన్నని వానజల్లు కురిసింది. సేద తీర్చినట్లు అతి సన్నని జల్లులు పడుతున్నాయి. ఊరేగింపు ముగిసింది. అందరూ ఆశ్రమానికి వచ్చారు. అదే క్షణం నుండి తీవ్రమైన ఎండ మబ్బులు ఎక్కడికి పోయాయో?



**ఇక షిరిడీలో..** ఒక వేసవి కాలంలో ఒక మధ్యాహ్నం పూట జరిగిన సంఘటన. అది ద్వారకామాయి. సాయి బాబాతోపాటు మరి కొందరు భక్తులు ఉన్నారు. ఎండ మండిపోతోంది. ధుని నుండి వేడి గాలి వీస్తోంది. బయట ఎండకు, లోపల ధుని సెగకు తట్టుకోక కొందరు ఇళ్లకు వెళ్లిపోయారు. ఇంకా కొందరు మాత్రమే ఉన్నారక్కడ. వారితో సాయి 'మీరు వెళ్లి ధుని దగ్గర కూర్చోండి అన్నారు. ధునికి దూరంగా కూడా కూర్చోలేక కొందరు వెళ్లిపోతే మిగిలిన వారితో సాయి అలా పలకటం ఆశ్చర్య మనిపించింది. సాయి మాటను శిరసావహించి ధుని దగ్గర కూర్చున్నారు. మసీదులోని వాతావరణము. చల్లని వాయువులు వీచసాగాయి వారికి. తనకేమీ పట్టనట్టు, కేవలం సాక్షీభూతుడనన్నట్లు కూర్చున్నారు. అందరూ అప్పుడు ఆ కాలదర్పదమనునికి నమస్కరించారు.

**- యం.పి.సాయినాథ్**

# అలాంటి వారే నాకు కావాలి



## మంచి టీమ్ నిర్మాణమే లక్ష్యం: గంభీర్

ఢిల్లీ: క్రికెట్‌లో మారుతున్న కొత్త విధానాలకు అనుగుణంగా ఆటగాళ్లలో మార్పు రావాలని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పష్టం చేశాడు. గౌతమ్ త్వరలో జరగబోయే భారత్, శ్రీలంక వన్డే, టీ 20 సిరీస్‌లకు ప్రధాన కోచ్‌గా కనిపించనున్నాడు. భారత్ క్రికెట్ భవిష్యత్ ఎలా ఉండబోతుందో ఈ సిరీస్ స్పష్టం చేయనుంది. దీనికి సంబంధించి హెడ్ కోచ్‌గా నియామకం అయిన తదుపరి తొలిసారి గౌతమ్ గంభీర్ ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించాడు. ఇందులో అతను పరిమిత ఓవర్ల క్రికెట్ కోసం సమతుల్య జట్టును తయారు చేయడం గురించి ప్రధానంగా ఇందులో తన అభిప్రాయాలను సూటిగా చెప్పాడు. మంచి టీమ్‌ను ఎలా నిర్మించాలో వివరించాడు. అతడి మాటల్లోనే..' ఈ ఏడాది భారత్ మరిన్ని టెస్టులు ఆడాల్సి ఉంది. కాబట్టి వన్డే, టీ 20 ఫార్మాట్‌ల పరంగా శ్రీలంక పర్యటన కీలకం కానుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రిత్ బుమ్రా వంటి అన్ని ఫార్మాట్ ఆటగాళ్లు ఈ పర్యటనలో ఆడరు. ఇక ఆధునిక క్రికెట్‌కు అనుగుణంగా ఆడాలండే సహజ పద్ధతిలో ఆడగల ఆటగాళ్లు అవసరం. ఇందు కోసం ఆటగాళ్లపై ఒత్తిడి తేవడం సరికాదు. కొత్త విధానం చోటు చేసుకుంటున్న నేపథ్యంలో దాని ప్రకారం ఆటగాళ్లను కనుగొనడం ముఖ్యం. అందుకు తగినట్లుగా హాయిగా ఆడగల ఇలాంటి ఆటగాళ్లు కావాలి. కొందరు ఆటగాళ్లు ఏ ఒక్క విధంగా ఆడలేకపోతున్నారు. అలా ఎందుకు ఆడాలని పట్టుబట్టారు. ఆ పద్దతి వారికి సహజంగా రాదు. కాబట్టి నాకు ఒకే రకమైన 15 మంది ఆటగాళ్లను ఎంపిక చేసి నిర్థిష్ట పద్దతిలో ఆడడం కంటే ఆటగాళ్లను గుర్తించడం, సరైన మిశ్రమాన్ని సృష్టించడం చాలా ముఖ్యం'. అని అభిప్రాయం వ్యక్తం చేశాడు.

## స్క్వాష్ ఛాంపియన్స్‌లో శౌర్యకు పతకం

**ఢిల్లీ:** ప్రపంచ జూనియర్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ కుర్రాడు శౌర్య బావా సంచలనం సృష్టించాడు. అమెరికాలోని హ్యూస్టన్ వేదికగా జరిగిన ఈ మెగా టోర్నీలో బాలుర సింగిల్స్ సెమీ ఫైనల్లోకి దూసుకెళ్లి కాంస్య పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. 2014లో కుష్ కుమార్ తర్వాత ఈ టోర్నీలో భారత్‌కు పతకం రావడం ఇదే ప్రథమం. ఢిల్లీకి చెందిన 18 ఏళ్ల శౌర్య క్వార్టర్ ఫైనల్లో 2-11, 11-4, 10-12, 11-8, 12-10తో మలేసియాకు చెందిన లో వా సెర్న్‌పై గెలపొందాడు. 80 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శౌర్య మూడు మ్యాచ్‌లో 5 పాయింట్లను కాపాడుకోవడం విశేషం. నిర్ణాయక ఐదో గేమ్‌లో శౌర్య 7-10తో ఓటమి అంచుల్లో నిలిచాడు. అయితే శౌర్య ఎక్కడా ఎటువంటి ఆందోళనలకు గురి కాకుండా నిబ్బరంగా సంయమనంతో ఆడి వరుసగా ఐదు పాయింట్లు గెలిచి గేమ్‌తో పాటు, మ్యాచ్‌ను కూడా సొంతం చేసుకున్నాడు. ఇక బాలికల సింగిల్స్ విభాగంలో జాతీయ ఛాంపియన్ అనాహత్ షింగ్ పోరాటం ముగిసింది. క్వార్టర్ ఫైనల్లో 16 ఏళ్ల అనాహత్ 8-11, 9-11, 11-5, 12-10, 11-13తో ఈజిప్ట్‌కు చెందిన నదీన్ ఎల్‌హామీ చేతిలో పోరాడి ఓడిపోయింది.

## విశ్వ క్రీడలకు భారత్ నుండి 117 మంది



**ఢిల్లీ:** పారిస్‌ఒలింపిక్స్-2024లో పాల్గొననున్న భారత క్రీడాకారుల సంఖ్య ఖరారైంది. దేశం నుండి 117 మంది అథ్లెట్లు ఈ విశ్వ క్రీడల్లో భాగం కానున్నారని భారత్ క్రీడాశాఖాధికారికంగా వెల్లడించింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో క్రీడాకారులతో పాటు 140 మంది సహాయక సిబ్బంది కూడా ప్యారిస్‌కు వెళ్లనున్నట్లు తెలిపింది. పారిస్ క్రీడల్లో పాల్గొననున్న భారత్ అథ్లెటిక్స్ బృందంలో 29 మంది ఉండగా, ఇందులో 11మంది మహిళలు, 18మంది పురుష క్రీడాకారులు ఉన్నారు. షూటింగ్‌టీమ్‌లో 21 మంది ఉండగా, హాకీ జట్టులో 19 మంది పేర్లు ఉన్నాయి. ఇక టేబుల్ టెన్నిస్ విభాగంలో 8 మంది, బాడ్మింటన్‌లో 7 గురు, రెజ్లింగ్, అర్చరీ, బాక్సింగ్ విభాగాల్లో ఒక్కో విభాగంలో 6 గురు చొప్పున, గోల్ఫ్ క్రీడాకారులు 4గురు, టెన్నిస్‌ప్లేయర్లు 3 గురు, సెయిలింగ్, స్విమ్మింగ్ నుండి ఒక్కో విభాగం నుండి 2 చొప్పున పారిస్ ఒలింపిక్స్ పోటీలో పాల్గొనే వారు ఉన్నారు. అదే విధంగా ఈక్వెస్ట్రియన్, జూడో, రోయింగ్, వెయిట్‌లిఫ్టింగ్ విభాగం నుండి ఒక్కొక్కరు భారత్ తరపున విశ్వ క్రీడల్లో పాల్గొనున్నారు. కాగా టోక్యోలో జరిగిన ఒలింపిక్స్-2020లో భారత్ నుండి వివిధ విభాగాల్లో 119 మంది క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించారు. అత్యధికంగా 7 పతకాలతో తిరిగి వచ్చారు. ఇందులో జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రా పసిడి పతకం అత్యంత గొప్ప జ్ఞాపకం కావడం విశేషం.

# శ్రీలంక టూర్‌కు ఖరారు కాని భారత్ టీమ్

## హార్ధిక్ ప్లేస్‌లో ఛాన్స్ ఎవరికి?

## జాబితాలో ముగ్గురు మొనగాళ్లు



**ఢిల్లీ:** ఐసీసీ టీ20 వరల్డ్ కప్-2024 తర్వాత భారత్ జట్టు జింబాబ్వేలో టీ 20 అంతర్జాతీయ సిరీస్ ఆడింది. యువ ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శన కారణంగా 41తో సిరీస్ కైవసం చేసుకున్నారు. అయితే ఇప్పుడు తదుపరి సవాల్ ఈ నెల 27 నుండి ప్రారంభం కానున్న శ్రీలంక పర్యటన నుండి రానుంది. ఈ పర్యటనలో 3టీ 20లు, 3 వన్డేలు ఆడాల్సి ఉంది. దీని కోసం భారత్ జట్టును ఇంకాప్రకటించలేదు. శ్రీలంకతో ఆడే టీమిండియాలో ఎవరిని ఎంపిక చేయాలనేదానిపై ఇంకా సందిగ్ధత నెలకొంది. ఇక ఆల్ రౌండర్ హార్ధిక్ పాండ్యా టీ 20 సిరీస్‌కు అందుబాటులోకి వచ్చాడు. కానీ అతడు వన్డే మ్యాచ్‌లలో కనిపించడు. తాను వన్డే సిరీస్‌కు అందుబాటులో లేనని హార్ధిక్ ఇప్పటికే ప్రకటించాడు. వ్యక్తిగత కారణాలతో తప్పుకుంటుననట్లు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు సైతం తెలపడం, అందుకు అంగీకరించడం జరిగిపోయింది. అయితే ఇప్పుడు హార్ధిక్ స్థానంలో ఎవరిని ఎంపిక చేయాలనే దానిపై సెలక్టర్లకు పెద్ద సవాలు అయింది. ఈ నేపథ్యంలో సెలక్టర్లు ప్రధానంగా ముగ్గురిపై దృష్టి సారించినట్లు సమాచారం. వీరిలో శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, వెంకటేశ్ అయ్యర్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. 32 టీ 20 మ్యాచ్‌లు ఆడిన శివమ్ దూబే ఇప్పటి వరకూ కేవలం 1 వన్డే మ్యాచ్ మాత్రమే ఆడాడు. అదే అతని అరంగేట్రం. అతడు 2019 సంవత్సరంలో వెస్టిండీస్‌తో తన వన్డ కెరీర్‌ను ప్రారంభించాడు. కానీ ఆ తర్వాత జట్టు నుండి తొగించబడ్డాడు. అయితే శివమ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో వరుసగా రెండు సీజన్లలో అద్భుత ప్రదర్శన చేసిన తర్వాత భారత్ టీ 20 జట్టులోకి తిరిగి తీసుకున్నారు. టీ 20 ప్రపంచ కప్, జింబాబ్వే సిరీస్‌లను కూడా ఆడడంతో బౌలింగ్‌తో పాటు, లోయర్ ఆర్డర్‌లో భారీ హిట్‌లు కొట్టే సత్తా దూబేకి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అవకాశం వస్తే వన్డేలోనూ ప్రతిభ చూపగలడని భావిస్తున్నారు. ఇక వాషింగ్టన్ సుందర్ ఇటీవల జింబాబ్వే పర్యటనలో అద్భుత ప్రదర్శన చేశాడు. సుందర్ వన్డే సిరీస్‌లో హార్ధిక్ పాండ్యా స్థానంలో కూడా మంచి ఎంపిక కావచ్చనే దిశగా సెలక్టర్లు ఆలోచన చేస్తున్నారు. స్పిన్ బౌలింగ్‌తో పాటు, లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసే సత్తా కూడా తనకు ఉందని సుందర్ చాలాసార్లు నిరూపించుకున్నాడు. సుందర్ టీమ్ ఇండియా తరపున మూడు ఫార్మాట్లలో ఆడాడే. కాబట్టి అతనికి పెద్ద జట్లపై కూడా ఆడిన అనుభవం ఉంది. ఈ ఆటగాడికి వన్డేలెకల 19 మ్యాచ్‌ల అనుభవం ఉంది. అందులో అతడు 18 వికెట్లు, 265 పరుగులు చేశాడు. ఇక వెంకటేశ్ అయ్యర్ విషయానికి వస్తే గత కొంత కాలంగా టీమిండియా తరపున ఆడిన అతడి ఆటతీరు సంతృప్తికరంగానే ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీలోనూ తన సత్తా చాటాడు. అదే సమయంలో దేశవాళీ క్రికెట్‌లోనూ రాణిస్తున్నాడు. హార్ధిక్‌లా మీడియం పేస్ బౌలింగ్ చేయగలిగిన సత్తా వెంకటేశ్‌కు ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో వెంకటేశ్ శ్రీలంకలో వన్డే సిరీస్‌కు ఆదర్శవంతమైన ఎంపికగా మారే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటి వరకూ టీమిండియా తరపున 2 వన్డేలు, 9 టీ 20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు. మరి ఈ ముగ్గురిలో ఎవరితో హార్ధిక్ పాండ్యా ప్లేస్‌ను భర్తీ చేస్తారనేది ఆసక్తికరంగా మారింది.

# రేపు మహిళల హై ఓల్టేజ్ మ్యాచ్



### భారత్, పాక్ మధ్య తొలి సమరం
### 19 నుండి 28 వరకూ టోర్నీ
### ఇందులో 8 దేశాలు, 15 మ్యాచ్‌లు
### శ్రీలంక వేదికగా టి 20 ఆసియా కప్

**ఢిల్లీ:** క్రికెట్ అభిమానులను అలరించేందుకు మరో టోర్నీ సిద్ధమైంది. మహిళల టీ 20 ఆసియా కప్-2024 ఈ నెల 19వ తేదీ నుండి ప్రారంభమై 28వ తేదీతో ముగియనుంది. క్రికెట్ అభిమానులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న టీమిండియా- పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్‌తో ఈ టోర్నీ మొదలవుతోంది. ఇందు కోసం హర్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో టీమిండియా ఇప్పటికే శ్రీలంక బయలుదేరి వెళ్లింది. టీ 20 ఆసియా కప్‌కు శ్రీలంక ఆతిథ్యం ఇస్తోంది. కాగా గ్రూప్ దశ ఈ నెల 19 నుండి 24 వరకూ జరగనుంది. ఈ నెల 26న సెమీ ఫైనల్స్, 28న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నీలో 8 దేశాలకు చెందిన మహిళా జట్లు పాల్గొంటుండగా, మొత్తం 15 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇందులో రెండు సెమీ ఫైనల్, ఓ ఫైనల్ కూడా ఉంది. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఎలో టీమిండియా, పాకిస్థాన్, యునైట్ అరబిక్ ఎమిరేట్స్, నేపాల్ ఉండగా, గ్రూప్ బిలో శ్రీలంక, బంగ్లాదేశ్, మలేషియా, థాయ్‌లాండ్‌లు ఉన్నాయి. గ్రూపులోని ఒక్కో జట్టు మిగిలిన జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడనుంది. ఈ గ్రూప్ స్టేజ్‌లో టీమిండియా ఈ నెల 19న పాకిస్థాన్‌తోను, 21న యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌తోను, 23న నేపాల్‌తోను ఆడనుంది. అనంతరం గ్రూప్‌లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్‌లో తలపడనున్నాయి. టీమిండియా ఈ టోర్నీలోని అన్ని మ్యాచ్‌లు కూడా దంబుల్లా వేదికగానే జరుగనున్నాయి. మ్యాచ్‌లు అన్నీ భారత కాలమానం ప్రకారం రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతాయి. అయితే మహిళల క్రికెట్‌కు ఆదరణ పెంచే ఉద్దేశ్యంతో ప్రేక్షకులకు స్టేడియాల్లోకి ఫ్రీ ఎంట్రీ ఇస్తున్నట్లు శ్రీలంక క్రికెట్ బోర్డు ప్రకటించింది. దీంతో ఎలాంటి నగదు చెల్లించకుండానే అభిమానులు స్టేడియంలో కూర్చుని మ్యాచ్‌లను ప్రత్యక్షంగా చూసే అవశం ఉంటుంది. ఆసియా కప్‌కు భారత్ మహిళల జట్టులో హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), ఉమా చైత్రీ (వికెట్ కీపర్), పూజా వస్త్రాకర్, అరుంధతి రెడ్డి, రేనుకా సింగ్ ఠాకూర్, దయాళన్ హేమలత, ఆశా శోభన, రాధ యాదవ్, శ్రేయాంక పాటిల్, సజన సజీవన్ ఉన్నారు.

# వాణిజ్యం


# వృద్ధిరేటుపై ఎడిబి అంచనా..

**న్యూఢిల్లీ, జులై 17:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారత జిడిపి వృద్ధిరేటు అంచనాలను ఏసియన్ డెవలప్ మెంట్ బ్యాంకు ఏడు శాతం వద్ద స్థిరంగా ఉంచింది. సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదువుతుందన్న అంచనాల మధ్య వ్యవసాయ రంగం పుంజుకుంటుందని తెలిపింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ వృద్ధి రేటు అంచనాలను 6.8శాతం నుంచి 7 శాతానికి పెంచిన విషయం విదితమే. గత నెల రిజర్వ్ బ్యాంకు సైతం 7 నుంచి 7.2శాతానికి సవరించింది. 2024 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థలో 8.2శాతం వృద్ధి రేటు నమోద్యైంది. అంతకుముందు యేడాది ఇది 7శాతంగా ఉంది. 2023-24 నాలుగో త్రైమాసికంలో సేవారంగం గణనీయంగా వృద్ధి చెందినట్లు ఎడిబి తెలిపింది. ఈ యేడాది కూడా అది కొనసాగుతుందని అంచనా వేసింది. తయారీ, నిర్మాణ రంగాల కార్యకలాపాలు చురుగ్గా సాగుతున్నట్లు పేర్కొంది. 2023లో నెమ్మదించిన సాగు రంగం ఈ యేడాది సాధారణం కంటే అధిక వర్షపాతం నేపథ్యంలో పుంజుకుంటుందని తెలిపింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఇది దన్నుగా నిలుస్తుందని పేర్కొంది. ప్రభుత్వ రంగ సాయంతో పెట్టుబడులకు డిమాండ్ ఊపందుకుందని ఎడిబి తెలిపింది. బ్యాంకురుణాల మంజూరు వల్ల హౌసింగ్ రంగం పుంజుకొని ప్రైవేట్ పెట్టుబడులు కూడా మెరుగ్గా ఉన్నాయని వివరించింది. ఎగుమతుల్లో వృద్ధికి మాత్రం సేవల రంగమే దన్నుగా నిలు స్తోందని తెలిపింది. సరకుల ఎగుమతుల్లో తక్కువ వృద్ధి కనిపిస్తోందని తెలిపింది. కేంద్ర ప్రభుత్వ ఆర్థికస్థితి బలంగా ఉందని, ఇది వృద్ధికి మరింత ఊతమిస్తుందని వివరించింది. అయితే వాతావరణం, భూగోళికరాజకీయాల అంశాలనుంచి ముప్పుపొంచి ఉందని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిద్రవ్యోల్బణం 4.6శాతం వద్ద ఉంటుందని, వచ్చే యేడాది 4.5 శాతానికి తగ్గుతుందని తెలిపింది.



## ఐటిఆర్ ఫైలింగ్‌లో సమస్యలు..

**న్యూఢిల్లీ, జులై 17:** ఆదాయపు పన్ను రిటర్నులు సమర్పించడానికి జులై 31తో గడువు ముగియనుంది. ఇంకా మరికొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఐటి వెబ్‌సైట్ ప్రకారం జులై 14 నాటికి 2.7 కోట్ల రిటర్నులు దాఖలయ్యాయి. క్రితం యేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 13శాతం అధికం. ఐటిఆర్ ఫైలింగ్‌లో ఇప్పటికీ అనేక మంది సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇ-ఫైలింగ్ సైట్‌లోకి లాగిన ఇబ్బందులు, పాస్‌వర్డ్ రీసెట్ నుంచి ఐటిఆర్ ఫారాల్లో ముందే నింపి ఉన్న సమాచారంలో తప్పుల వరకు అనేక సమస్యలు ఉంటున్నాయి. ఇ-వెరిఫికేషన్‌లోనూ సమస్యలు ఎదురవుతున్నాయి. చార్టర్డ్ అకౌంటెంట్లు సహా ఆర్థిక రంగంలోని నిపుణులు ఈ విషయాన్ని ఆదాయపు పన్ను విభాగం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో కర్ణాటక చార్టెర్డ్ అకౌంటెంట్ల సమాఖ్య ఐటి ఫైలింగ్‌లో తలెత్తుతున్న కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. ఇన్‌కమ్ టాక్స్ పోర్టల్‌లోకి లాగిన్ అవ్వడంలో సమస్య, కీలక ఫారాలను డౌన్‌లోడ్ చేసుకోలేకపోవడం, పోర్టల్‌లోని సమాచారం, ఫారం 26ఎఎస్/ఎఐఎస్‌లోని వివరాల మధ్య వ్యత్యాసం, ఎఐఎస్, టిఐఎస్




రెస్పాన్స్‌లను సమర్పించేటప్పుడు ఆలస్యం లేదా ఫెయిల్యూర్, పాస్‌వర్డ్ రీసెట్టింగ్‌లో ఇబ్బందులు, పన్ను చెల్లింపు చలాన్ జనరేషన్‌లో సమస్య, ఫైలింగ్ సమర్పించే సమయంలో ఎర్రర్ మెసేజ్‌లు, దాఖలు చేసిన పన్ను రిటర్నులను ఇ-వెరిఫై చేయడంలో ఇబ్బందులు బహుళ ఒటిపిల జనరేషన్, ఐటిఆర్ రిసీట్ డౌన్‌లోడ్‌లో సమస్యలు వంటి ఇబ్బందులు ఉన్నాయి.

## టారిఫ్‌ల పెంపుతో పెరిగిన సగటు ఆదాయం

**ముంబై, జులై 17:** టారిఫ్‌ల పెంపు టెలికం కంపెనీలకు మరింత ఆదాయాన్ని తెచ్చిపెట్టనుంది. ప్రతి యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయం (ఎఆర్‌పియు) 2025-26లో దశాబ్ద గరిష్ట స్థాయి రూ.225-230కి చేరుకుంటుందని రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ అంచనా వేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎఆర్‌పియు రూ.182తో పోలిస్తే 25శాతం వృద్ధి చెందుతుందని తెలిపింది. అధిక లాభాలు, తక్కువ మూలధన వ్యయాలతో టెలికం కంపెనీల పరపతి కూడా మెరుగుపడుతుందని పేర్కొంది. రిలయన్స్ జియో, భారతీఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా టెలికం ఛార్జీలను 20 శాతం మేర పెంచడం తెలిసిందే. ఈ రేట్లు ఈ నెల 3 నుంచి అమల్లోకి వచ్చిన విషయం విదితమే. అయితే తదుపరి రీఛార్జ్‌ల నుంచే పెంచిన ఛార్జీలు చెల్లించాల్సి వస్తుంది కనుక, దీని అసలు ప్రతిఫలం వచ్చే ఆర్థిక సంవత్సరంలోనే కనిపిస్తుందని వివరించింది. 5జి సేవలతో డేటా వినియోగం పెరుగుతుందని, ఇది కూడా ఎఆర్‌పియు పెరిగేందుకు మద్దతుగా నిలుస్తుందని క్రిసిల్ రేటింగ్స్ చీఫ్ రేటింగ్ ఆఫీసర్ మనీష్ గుప్తా తెలిపారు. విడియో స్ట్రీమింగ్ సేవల కోసం కస్టమర్లు అధిక డేటా ప్లాన్లకు మారుతున్నట్లు క్రిసిల్ తన నివేదికలో తెలిపింది. తాజా ఛార్జీల పెంపుతో టెలికం పరిశ్రమ రిటర్న్ ఆన్ కేపిటల్ ఎంప్లాయిడ్ 2023-24లో ఉన్న 7.5 శాతం నుంచి 2025-26లో 11 శాతానికి పెరుగుతుందని క్రిసిల్ అంచనా వేసింది. ఆదాయంలో మూలధన వ్యయాల శాతం 2023-24లో 28శాతంగా ఉంటే, 2025-26లో 19శాతానికి దిగొస్తుందని తెలిపింది. చాలా వరకు టెలికం సంస్థలు 5జి సేవలను అమల్లోకి తెచ్చాయని, అలాగే స్పెక్ట్రమ్‌పై అధిక వ్యయాలు 2022-23లోనే చేసినట్లు గుర్తుచేసింది. దీంతో కంపెనీల రుణ భాగం 6.4లక్షల కోట్ల నుంచి రూ.5.6 లక్షల కోట్లకు దిగొస్తుందని వివరించింది. కంపెనీలు మరో విడత రేట్లను పెంచితే, తమ తాజా అంచనాలకు ఇంకా మెరుగుపడతాయని తెలిపింది.



## బంగారం, వెండి ధరల పరుగు



**ముంబై, జులై 17:** దేశంలో పసిడి, వెండి ధరలు ఆకాశమే హద్దుగా పెరిగిపోతున్నాయి. దేశవ్యాప్తంగా బంగారం ధరలు బుధవారం భారీగా పెరిగాయి. మేలిమి బంగారం 10 గ్రాముల ధర రూ.75వేల మార్కుకు చేరింది. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ సహా తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో 24 క్యారెట్ల మేలిమి బంగారం తులం ధర ఏకంగా రూ.900 పెరిగింది. దీంతో రూ.75వేలకు చేరింది. అలాగే 22 క్యారెట్ల ఆర్నమెంట్ బంగారం ధర రూ.980 పెరిగి రూ.68,750 వద్దకు చేరింది. బెంగళూరు, ముంబైలలోనూ ఇలాగే బంగారం ధరలు పెరిగాయి. దేశ రాధాని ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం 10గ్రాముల ధర రూ.900 పెరిగి రూ.68,900 వద్దకు చేరగా, 24క్యారెట్ల బంగారంధర రూ.980 పెరిగి రూ.75,150 వద్దకు చేరింది. ఇక చెన్నైలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.900 పెరిగి రూ.69,200 లకు, 24 క్యారెట్ల బంగారం ధర రూ.980 పెరిగి రూ.75,490 లకు చేరింది. దేశవ్యాప్తంగా వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. హైదరాబాద్‌లో వెండి కేజీకి రూ.1000చొప్పున పెరిగింది. దీంతో ప్రస్తుతం ఇక్కడ కేజీ వెండి ధర రూ.1,00,500 వద్దకు చేరింది.

## బడ్జెట్లో కస్టమ్స్ డ్యూటీని హేతుబద్ధం చేయాలి: ఐసిసి

**ముంబై, జులై 17:** మరికొద్ది రోజుల్లో కేంద్ర బడ్జెట్ 2024ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో పరిశ్రమ వర్గాల నుంచి పలు ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసిసి) కొన్ని కీలక అంశాల గురించి ప్రభుత్వానికి సూచనలు అందించింది. దేశీయ తయారీని పెంచే ప్రయత్నంలో భాగంగా స్టీల్,సోలార్ బ్యాటరీ, అల్యూమినియం, లిథియం సెల్‌లతో సహా వివిధ రంగాలలో కస్టమ్స్ డ్యూటీలను హేతుబద్ధం చేయాలని కోరింది. భారత్‌ను గ్లోబల్ హబ్‌గా మార్చడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. వీటిని ప్రభుత్వం ఉపయోగించుకోవాలి. ముడి పదార్థాలపై విధించే సుంకాలు దేశీయ తయారీదారులపై ప్రత్యేకించి దిగువ సంస్థలపై ప్రభావం చూపుతున్నాయని, పరిశ్రమల వృద్ధికి రక్షణ చర్యలు అవసరమని ఐసిసి ప్రెసిడెంట్ అమేయ ప్రభు అన్నారు. మిక్స్‌డ్ పెట్రోలియం గ్యాస్‌పై సుంకాన్ని 5శాతం నుంచి 2.5 శాతానికి తగ్గించడం ద్వారా ఇన్‌వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్‌ను సరిదిద్దాలని ఆయన కోరారు. పాలీ వినైల్ క్లోరైడ్, పాలిథిలిన్ టెరెఫ్తాలేట్, పాలీ ప్రొఫైలిన్, పాలిస్టర్లపై సుంకాన్ని 10 శాతానికి పెంచాల్సిన అవసరం ఉంది. ఇది దిగుమతిపై ఆధారపడడాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. దీంతో దేశీయంగా ఉత్పత్తి పెరిగి, పెట్రోకెమికల్ తయారీ విభాగంలో భారత దేశాన్ని స్వయం సమృద్ధి వైపు నడిపిస్తుందని అమేయ ప్రభు చెప్పారు. పన్నుల విషయంలో ఆదాయపు పన్ను చట్టం 1961ని పూర్తిగా సమీక్షించడానికి,



నిబంధనలను సరళీకృతం చేయడానికి ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఐసిసి ఛాంబర్ సూచించింది. అలాగే డివిడెండ్లపై పన్ను విధించవద్దని ప్రభుత్వానికి ఐసిసి సిఫార్సు చేసింది.

## ఫిన్‌టెక్ కంపెనీలకు ఆర్‌బిఐ ఆదేశాలు

**న్యూఢిల్లీ, జులై 17:** ఫిన్‌టెక్ స్టార్టప్‌లు కస్టమర్ వెరిఫికేషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆదేశించింది. ఇటీవల కెవైసి నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ అధికారులు ఫిన్‌టెక్ కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. చర్చల అనంతరం ఆర్‌బిఐ గతంలో వెల్లడించిన నిబంధనల్లో ఎలాంటి మార్పులు లేవని స్పష్టం చేశారు. ఆఫ్‌లైన్ ఆధార్ ధ్రువీకరణ, సెంట్రైజ్డ్ కెవైసి, డిజిలాకర్ వంటి అన్ని డాక్యుమెంట్ సేకరణ ప్రక్రియలతో పాటు ఫిన్‌టెక్ కంపెనీలు డిజిటల్ కస్టమర్ ఆన్‌బోర్డింగ్‌లో భాగంగా విడియో కెవైసిని పాటించాలని ఆర్‌బిఐ తెలిపింది. గతంలో విడియో కెవైసి తప్పనిసరనే నిబంధనేదీ లేదు. కానీ ఇటీవల ఆర్‌బిఐ ఫిన్‌టెక్ కంపెనీల కస్టమర్ కెవైసి విధానంలో మార్పులు తీసుకొచ్చింది. అందులో భాగంగా కస్టమర్ ఆన్‌బోర్డింగ్‌లో తప్పకుండా విడియో కెవైసి నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే దీన్ని సడలించాలని కంపెనీ ప్రతినిధులు ఆర్‌బిఐతో చర్చలు జరిపారు. కానీ నిబంధనల్లో ఎలాంటి మార్పులు లేవని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. కచ్చితంగా అన్ని ఫిన్‌టెక్ కంపెనీలు, స్టార్టప్‌లు నిబంధనలు పాటించాల్సిందేనని ఆదేశాలు జారీ చేసింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.